RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 07.07.2024 | సంపుటి : 10 సంచిక : 358 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

చర్చలే పరిష్కారం

అపరిష్కృత సమస్యల్ని చర్చించి పరిష్కరించుకుందాం

సుహృద్భావ వాతావరణంలో ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశం

విభజన చట్టంలో ఆస్తులు, అప్పులపై చర్చ

సమస్యల పరిష్కారానికి మూడు కమిటీల ఏర్పాటు

మొదట అధికారుల కమిటీలో చర్చించి నిర్ణయాలు

అక్కడ పరిష్కారం కాకపోతే మంత్రుల కమిటీలో చర్చ

ఆ తరవాత ముఖ్యమంత్రుల కమిటీలో నిర్ణయాలు

పరస్పర అవగాహనతో పరిష్కారానికి కృషి

భేటీ వివరాలు మీడియాకు వెల్లడించిన డిప్యూటీ సీఎం భట్టి

చర్చించిన అంశాలివే..

- రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం షెడ్యూలు 9, 10లో పేర్కొన్న సంస్థల ఆస్తుల పంపకాలు
- విభజన చట్టంలో పేర్కొనని సంస్థల ఆస్తుల పంపకాలు
- ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశాలు
- పెండింగ్ విద్యుత్తు బిల్లులు
- విదేశీ రుణ సాయంతో ఉమ్మడి రాష్ట్రంలో 15 ప్రాజెక్టులు నిర్మించారు. వాటి అప్పుల పంపకాలు
- ఉమ్మడి సంస్థలకు చేసిన ఖర్చుకు చెల్లింపులు
- హైదరాబాద్‌లో ఉన్న మూడు భవనాలు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించే అంశం
- లేబర్ సెస్ పంపకాలు
- ఉద్యోగుల విభజన అంశాలు

విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రుల భేటీ వివరాలను మీడియాకు వివరిస్తున్న భట్టి, శ్రీధర్‌బాబు

హైదరాబాద్(జనంసాక్షి): విభజన సమస్యల పరిష్కారమే అజెండాగా హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన ఆంధ్రా,తెలంగాణ రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశమై కీలక అంశాలపై చర్చించారు. దాదాపు రెండు గంటలపాటు సాగిన భేటీలో పది కీలక అంశాలపై ముఖ్యమంత్రులు చర్చించారు.సమస్యల పరిష్కారానికి మంత్రులతో ఒక కమిటీ, అధికారులతో మరో కమిటీ వేయాలని నిర్ణయించినట్టు సమాచారం. ముఖ్యంగా ఇరు రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగకుండా పరిష్కారాలు ఉండాలని సమావేశంలో నిర్ణయించారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అధికారుల సూచనలు తీసుకున్నారు. న్యాయపరమైన చిక్కులపై కూడా చర్చించారు. షెడ్యూల్ 10లోని అంశాలపైనే ప్రధానంగా చర్చ జరిగింది. నిర్ణీత వ్యవధిలో సమస్యలు పరిష్కరించుకోవాలనే ఏకాభిప్రాయానికి

మిగతా 2లో..

'మెదడును తినే అమీబా'..

కేరళలో మరో కేసు నమోదు

మొత్తం నలుగురికి సోకిన వైరస్



కోజికోడ్(జనంసాక్షి): 'మెదడును తినే అమీబా అనే అరుదైన వ్యాధి కేరళలో కలకలం సృష్టిస్తోంది. ఈ వ్యాధి బారిన పడి బుధవారం 14 ఏళ్ల మృదుల్ అనే ఓ బాలుడు మృతి చెందగా తాజాగా మరో కేసు నమోదైనట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.దీంతో మొత్తం కేసుల సంఖ్య

మిగతా 2లో..

ఉత్తరాఖండ్‌లో వరద బీభత్సం

విరిగిపడ్డ కొండ చరియలు

ఇద్దరు హైదరాబాదీలమృతి

నైనిటాల్(జనంసాక్షి): దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీంతో పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. చమోలీలో చోటుచేసుకున్న ఘటనలో హైదరాబాద్‌కు

మిగతా 2లో..

ప్రభుత్వ సలహాదారుగా కే.కేశవరావు

కేబినెట్ ర్యాంక్ కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్(జనంసాక్షి): మాజీ ఎంపీ, సీనియర్ నేత కే.కేశవరావు ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. ఆయనకు కేబినెట్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. బీఆర్ ఎస్ పార్టీలో సీనియర్ లీడర్ గా, కేసీఆర్ కు సన్నిహితుడిగా కొనసాగిన కేకే .. ఈ మధ్యే ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. తర్వాత

మిగతా 10లో..

కాంగ్రెస్ గూటికి క్రిష్ణమోహన్

బీఆర్ఎస్‌ను వీడిన గద్వాల ఎమ్మెల్యే

బండ్లను కండువా కప్పి ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జూలై6(జనంసాక్షి): ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఖాతా కూడా తెరవని బీఆర్ఎస్ కు వరుస షాకులు తగులుతున్నాయి. మొన్న ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ చేరగా... తాజాగా మరో ఎమ్మెల్యే కాంగ్రెస్ గూటికి చేరారు. గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి శనివారం ఉదయం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, సీఎం రేవంత్ రెడ్డిల సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. కాంగ్రెస్ లోకి బండ్ల చేరికతో ఉమ్మడి

మిగతా 2లో..

గుజరాత్‌లోనూ అయోధ్య ఫలితమే

అక్కడా కాంగ్రెస్ ఘనవిజయం సాధిస్తుంది:రాహుల్

అహ్మదాబాద్(జనంసాక్షి): అయోధ్యలో భాజపాను ఓడించినట్లే.. గుజరాత్‌లోనూ ఆ పార్టీపై ఇండియా కూటమి విజయం సాధిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత, రాయ్‌బరేలి ఎంపీ రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో పార్టీ నేతలతో నిర్వహించిన సమావేశంలో రాహుల్ మాట్లాడారు. '' కలిసికట్టుగా పోరాడి అయోధ్యలో భాజపాను ఓడించినట్లే.. గుజరాత్‌లోనూ నరేంద్రమోదీని, ఆ పార్టీని ఓడిస్తాం. విమానాశ్రయ నిర్మాణం పేరుతో అయోధ్యలోని సామాన్యుల భూములను కొల్లగొట్టారు. ఎంతో మంది తమ విలువైన స్థలాలు కోల్పోయారు. రామమందిర ప్రారంభోత్సవానికి

మిగతా 2లో..

నీట్ యూజి కౌన్సిలింగ్

వాయిదా

తదుపరి ఉత్వర్వులు ఇచ్చేవరకు నిలిపివేత

న్యూఢిల్లీ(జనంసాక్షి): వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ 2024 పరీక్షలో అక్రమాల వ్యవహారం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ నీట్ యూజీ కౌన్సెలింగ్‌ను జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ వాయిదా వేసింది. వాస్తవానికి ఈ కౌన్సెలింగ్ ప్రక్రియ

మిగతా 2లో..

ఇక ఏటా రెండుసార్లు టెట్

ఆదేశాలు జారీచేసిన విద్యాశాఖ

వార్త 2లో

పాదధూళి కోసం..

గాల్లో కలిసిన వందలాది నిండుప్రాణాలు

అజ్ఞానపు చీకటి నుంచే మతం వేళ్లూనుకుందని మార్క్స్ విశ్లేషిస్తాడు. పేదరికం, నిరక్షరాస్యత నుంచి మూఢ నమ్మకాలు విజృంభించినట్టు హేతువాదులు వాదిస్తుంటారు. వీటిలో ఏది ఆవహించినా సామాన్య ప్రజలే సమిధలుగా మారిన ఉదంతాలు చరిత్రలో కోకొల్లలు. మతం ముసుగులో మూఢత్వాలను ప్రేరేపించి అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైనం 'హత్రాస్' ఘటనకు ప్రత్యక్ష సాక్షిభూతం. పాదధూళిని నమ్మిన పాపానికి వందమందికిపైగా విగతజీవులు కాగా, మహిళలు, చిన్నారులే ఈ ఘోరకలిలో భారీసంఖ్యలో బలయ్యారు. తొక్కిసలాటలో వారుచేసిన హాహాకారాలు, ఆర్తనాదాలు పాలకుల వైఫల్యాలను, సమాజంలో పేరుకుపోయిన అనేక రుగ్మతలను ప్రశ్నిస్తోంది.

రాజ్యాంగం చెప్పిన సైంటిఫిక్ టెంపర్‌ను బోధించకపోవడమే దుర్ఘటనకు కారణం

- కాషాయం ముసుగులో బడా వ్యాపారం
- బాబాల పేరుతో విస్తరిస్తున్న నేర సామ్రాజ్యం
- తాజాగా భోలే బాబా ఉదంతం
- డ్రగ్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ యాక్ట్-1954 అమలయ్యేనా..?

జనంసాక్షి స్పెషల్ డెస్క్ (హైదరాబాద్): భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ ప్రకారం సమాజంలో ప్రతి పౌరునికీ శాస్త్రీయ దృక్పథం అలవర్చాలి. రోగాలను వైద్యంతో కాకుండా మంత్రతంత్రాలు, ఇతర పద్ధతుల్లో నయం చేస్తామని ఎవరు ప్రచారం చేసినా 1954 చట్టం మ్యాజిక్ రెమెడీస్ డ్రగ్స్ యాక్ట్ కింద శిక్షార్హులు. కానీ చట్టాలు, నిబంధనలకు పాలకులే తూట్లు పొడుస్తున్న ఫలితంగా యూపీలోని హత్రాస్ జిల్లాలో జరిగిన తొక్కిసలాటలో 120మందికిపైగా ప్రాణాలు

మిగతా 2లో..

యువతకు నైపుణ్య శిక్షణ

నియోజకవర్గానికో నాలెడ్జ్ సెంటర్ ● బడ్జెట్ సన్నాహక సమావేశంలో డిప్యూటి సిఎం

మిషన్ భగీరథ నిధుల దుర్వినియోగంపై ఆరా ● ప్రతి ఆవాసానికి మంచినీరు అందించాలని ఆదేశాలు

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి మల్లు విక్రమార్క అన్నారు. ఇసచివాలయంలో మంత్రి సీతక్కతో కలిసి బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల కోచింగ్‌కు నిపుణులైన వారితో ఉచితంగా గ్రామీణ యువతకు శిక్షణ ఇప్పిస్తామన్నారు. నాలుగు నెలల్లో ఈ నాలెడ్జ్ సెంటర్ల నిర్మాణాలు పూర్తవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. యువత ఉపాధి లేక ఇబ్బందులుపడుతున్నారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అందుబాటులోకి వచ్చాకి వేలాది మంది బీటెక్ పూర్తి చేసి స్కిల్స్ లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మిషన్ మిషన్ భగీరథ పథకం పనితీరుపై ఈ నెల 15 వరకు నివేదిక ఇవ్వాలని కోరారు. మిషన్ భగీరథ నీటిని వినియోగించుకునే

మిగతా 2లో..

కేజ్రీవాల్ బెయిల్ నిలిపివేయడం

ఆందోళనకరం

సీజేఐకు 150 మంది న్యాయవాదుల లేఖ

న్యూఢిల్లీ(జనంసాక్షి): లిక్కర్ పాలసీ కుంభకోణం కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ట్రయల్ కోర్టు మంజూరు చేసిన బెయిల్ ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు నిలిపివేయడంపై 150 మంది న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు.కోర్టులు

మిగతా 10లో..

ఇరాన్ కొత్త అధ్యక్షుడిగా

మసౌద్ పెజెష్కియాన్

(జనంసాక్షి): ఇబ్రహీం రైసీ (63) హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం చెందడంతో ఇరాన్‌లో కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేసేందుకు ఎన్నికలు నిర్వహించారు.వాటిలో మసౌద్ పెజెష్కియాన్ విజయం సాధించారు. పిడివాదిగా పేరుపొందిన సయీద్ జలిలితో పోటీపడి గెలుపొందారని ఆ

మిగతా 2లో..

మంత్రి శ్రీధర్ బాబుతో ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ

నియోజవర్గ అభివృద్ధికి సహకరించాలని వినతి

భేటీపై సర్వత్రా చర్చ

హైదరాబాద్(జనంసాక్షి): రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీధర్‌బాబును శనివారం భారాస ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, వివేకానందగౌడ, అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి కలిశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల సంబంధించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యేలు మంత్రికి అందజేశారు. జీహెచ్ఎంసీకి నిధులు విడుదల చేయాలని కోరారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి జీహెచ్ఎంసీకి నిధులు ఇవ్వలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. సచివాలయంలో

మిగతా 2లో..

జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

ఆర్మీ జవాన్ మృతి

శ్రీనగర్(జనంసాక్షి): జమ్మూకశ్మీర్‌లో శనివారం భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. కల్గామ్ జిల్లాలో భద్రతా దళాలకు, ఉగ్రవాదులు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఓ జవాన్ అమరవీరు డైనట్లు కశ్మీర్ జోన్ పోలీసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలోని మెడెర్గామ్ గ్రామంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నట్లు

మిగతా 10లో..

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
07.07.2024

బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనకు కృషి చేయాలి

– ఉప్పల శ్రీనివాస్ గుప్త

హైదరాబాద్(జనంసాక్షి): భారత దేశ మాజి ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సరూర్‌నగర్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గంగం కీషోర్ కుమార్ అధ్వర్యంలో అంబేద్కర్ నగర్ లో నిర్వహించిన బాబు జగ్ జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమానికి టీపీసీస ప్రచార కమిటీ కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్వాతంత్ర సమరయోధుడుగా సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేషా సేవలందించిన మహాను భావుడు భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు. ఇలాంటి మహానుభావులను స్మరించుకుంటూ వారి ఆశయసాధన కోసం మనఅందరం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిలివేరు వెంకట్ కుమార్ నర్సింగ్ రావు ,మహిళ నాయకులు అరుణ తదితరులు పాల్గొన్నారు.

కోయగూడెం ఓసి 3 బ్లాక్‌ని రద్దుచేసి

సింగరేణికి కేటాయించాలి

హైదరాబాద్ (జనంసాక్షి) : రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు పేరాగ్రాఫ్ 5 (2)(బి) ప్రకారం ఏజెన్సీ ఏరియాలోని భూమిని ప్రైవేటు వ్యక్తులకుగానీ ప్రైవేటు సంస్థలకు గాని బదిలీ చేయరాదు. అలాగే సుప్రీంకోర్టు సమత జడ్జిమెంట్ పేరాగ్రాఫ్ 87, 115, 117 ప్రకారం ఏజెన్సీ ఏరియాలలో ప్రైవేటు సంస్థలు మైనింగ్ చేయడానికి వీలులేదని 1997లోనే చాలా స్పష్టంగా చెప్పబడింది. దీన్ని అనుసరించే కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు 2013లోనే తాడిచెర్ల బ్లాక్–2ను కేటాయిస్తూ ఇచ్చిన అనుమతిలో గిరిజన ప్రాంతాల్లో గవర్నమెంట్ కంపెనీ మాత్రమే మైనింగ్ చేయడానికి అర్హులైనందున ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయిస్తున్నామని తేదీ 16.9.2013న స్పష్టంగా పేర్కొంది (కాపీ జతపరుస్తున్నాము). కానీ 2015 లో వచ్చిన ఎంఎండిఆర్ చట్టం వల్ల సింగరేణికిచ్చిన తాడిచెర్ల కోల్ బ్లాక్ 2 అనుమతి రద్దయిపోయింది. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు నిబంధనలను ఉల్లంఘించి కేంద్ర ప్రభుత్వం కోయగూడెం ఓసి 3 బ్లాక్ ను ఆరో ప్రైవేట్ లిమిటెడ్ అనే ఒక ప్రైవేట్ సంస్థకు కేటాయించడం రాజ్యాంగ విరుద్ధం మరియు సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకమని తెలియజేస్తున్నామని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం, జాతీయ ఉపాధ్యక్షుడు, అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు గోళ్ళ రమేష్, సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు, అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం తెలంగాణ శాఖ అధ్యక్షుడు బానోత్ కర్ణ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఏజెన్సీ ఏరియాలలో ప్రైవేటు సంస్థలకు బొగ్గు గనులను కేటాయించకూడదనే విషయాన్ని గుర్తెరగాలని, సింగరేణి సంస్థకే కేటాయింపచేసి సింగరేణి తల్లిని రక్షించాలని కోరారు. లేనిపక్షంలో సంఘం తరపున హైకోర్టులో కేసు వేసి తద్వారా పైన పేర్కొన్న కోయగూడెం ఓసి 3 తాడిచెర్ల బ్లాక్ 2 గనులను సింగరేణికి కేటాయించేటట్లుగా పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

చర్చలే పరిష్కారం

ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చినట్టు తెలిసింది. తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతి కుమారి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు అనగాని సత్యప్రసాద్, బి.సి.జనార్దన్‌రెడ్డి, కందుల దుర్గేష్, సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, ఇతర అధికారులు హాజరయ్యారువిభజన చట్టంలో ఉన్న ఆస్తులు, అప్పులపై చర్చిస్తూ.. హైదరాబాద్‌లో కొన్ని భవనాలు ఏపీకి ఇవ్వాలని చంద్రబాబు కోరగా.. హైదరాబాద్‌లో ఉన్న స్థిరాస్తులు మొత్తం తెలంగాణకే చెందుతాయని రేవంత్‌రెడ్డి తేల్చిచెప్పారు. కావాలంటే ఢిల్లీలో ఏపీ భవన్ తరహాలో భవనం కట్టుకునేందుకు పర్మిషన్ ఇస్తామని తెలంగాణ సర్కార్ చెప్పింది. భద్రాచలంలో నుంచి ఏపీలో కలిపిన 7 మండలాల్లోని ఐదు గ్రామాలను తెలంగాణ ప్రభుత్వం అడిగింది. కేంద్ర హోంశాఖకు లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. మరోసారి సీఎస్‌ల స్థాయిలో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. విభజన సమస్యలపై రెండు కమిటీలు ఏర్పాటుకు నిర్ణయించగా, మంత్రులతో ఒక కమిటీ, అధికారులతో మరో కమిటీ వేయనున్నారు. షెడ్యూల్ 9,10లోని ఆస్తుల పంపకం, ఏపీ రావాల్సిన 7,200 కోట్ల విద్యుత్ బకాయిలు, ఉమ్మడి సంస్థలపై షీలా భిడే కమిషన్ సిఫార్సుల అమలు, ఫైనాన్స్ కార్పొరేషన్, ఉద్యోగుల విభజన అంశాలు, లేబర్ సెస్ పంపకాలపై చర్చ జరిగింది..అంతకు ముందు ప్రజాభవన్‌కు చేరుకున్న చంద్రబాబుకు.. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. కాళోజీ రచించిన 'నా గొడవ' పుస్తకాన్ని చంద్రబాబుకు బహూకరించారు. అనంతరం భేటీ అయి.. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న విభజన అంశాలపై ప్రధానంగా చర్చిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలు కలిసి ముందుకు సాగేందుకు, ఉమ్మడిగా అభివృద్ధి సాధించేందుకు ఈ ఇద్దరు ముఖ్యనేతల సమావేశం వేదికైంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత తెలంగాణతో ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు.

వివరాలు వెల్లడించిన భట్టి

సీఎంల భేటీలో అనేక అంశాలపై లోతుగా చర్చలు జరిగాయని.. పదేళ్లుగా పరిష్కారం కాని అంశాలపై చర్చించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఉన్నత స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీలో సీఎస్, ముగ్గురు సభ్యులు ఉంటారని చెప్పారు. సమస్యలు త్వరగా పరిష్కరించుకోవాలని నిర్ణయించామని అన్నారు. కమిటీ పరిష్కరించలేని సమస్యలపై మంత్రులతో కమిటీ వేస్తామని వెల్లడించారు. కమిటీల ద్వారా విభజన సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజాభవన్‌లో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ముగిసిన తర్వాత భేటీ వివరాలను భట్టి విక్రమార్క, ఏపీ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మీడియాకు వెల్లడించారు. గత పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని అంశాలపై సమావేశంలో మాట్లాడుకున్నాం. రెండురాష్ట్రాల ముఖ్యమంత్రులు కూలంకషంగా చర్చించిన తర్వాత ఒక నిర్ణయానికి వచ్చాం. ఇరు రాష్ట్రాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీ వేయాలని నిర్ణయించాం. సీఎస్‌లు, ముగ్గురు అధికారులతో రెండు వారాల్లోగా కమిటీ ఏర్పాటు చేస్తాం. వీరి స్థాయిలో పరిష్కారం కాని సమస్యలపై మంత్రులతో మరో కమిటీని వేయాలని తీర్మానించాం. అక్కడ కూడా పరిష్కారం కాని అంశాలుంటే ముఖ్యమంత్రుల స్థాయిలో పరిష్కార మార్గం కనుగొనాలని నిర్ణయించాం అని వివరించారు.. అలాగే డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడికి రెండు తెలుగు రాష్ట్రాలు సంయుక్తంగా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించాం' అని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఏపీ మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగు జాతి హర్షించే రోజు అని వ్యాఖ్యానించారు. విభజన సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సీఎంలు మందుకు రావడం శుభపరిణామమన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ఏపీలోనూ చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. తెలంగాణ మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఏపీ మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, కందుల దుర్గేశ్ తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. విభజన సమస్యలపై ప్రజా భవన్‌లో రెండు గంటలపాటు ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. ఇరు రాష్ట్రాల మంత్రులతో ఉప సంఘం వేయాలని నిర్ణయం తీసుకున్నారు. శాఖలవారీగా చర్చల కోసం అధికారులతో మరో కమిటీ వేస్తామని సూతప్రాయంగా తెలిపారు. చర్చల ద్వారా, పట్టు విడుపులతో సమస్యలు పరిష్కరించుకోవాలని సమావేశంలో ముఖ్యమంత్రులు అంగీకారం తెలిపారు. నీటి పంపిణీపై మరోసారి సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారు. భద్రాచలం నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఏడు మండలాల్లో గల 5 గ్రామాలను తెలంగాణకు ఇవ్వాలని చంద్రబాబును రేవంత్ రెడ్డి అడిగారని తెలిసింది. ఎటపాక, గుండాల, పురుషోత్తపట్నం, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు పంచాయతీలను విలీనం చేయాలని కోరినట్టు సమాచారం. ఇదే అంశంపై కేంద్ర హోం శాఖకు లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిసింది. హైదరాబాద్‌లో కొన్ని భవనాలు తమకు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. తెలంగాణ సీఎం తిరస్కరించారని వార్తలు వస్తున్నాయి.

కాంగ్రెస్ గూటికి క్రిష్ణమోహన్

మహబూబ్ నగర్ జిల్లాలో ఒక్క అలంపూర్ స్థానం మినహా బీఆర్ఎస్ ఖాలీ అయ్యింది. అలంపూర్ నుండి విజయుడు బీఆర్ఎస్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు ఏడురుగు ఎమ్మెల్యేలు చేయిని అందిపుచ్చుకున్నారు.

తలలు పట్టుకుంటున్న బిఆర్ఎస్ నేతలు

తెలంగాణలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఊహించని పరిణామాలే చోటుచేసుకుంటున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కీలక నేతలు ఎప్పుడు గులాబీ కండువా తీసేసి.. కాంగ్రెస్ కండువా కప్పుకుంటారో తెలియని పరిస్థితి ఉంది. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కారు దిగి హస్తం గూటికి చేరడం.. మరో ఆరుగురు ఎమ్మెల్యేలు రెడీగా ఉన్నారనే వార్తలతో పార్టీ పరిస్థితి ఏంటనేది హైకమాండ్‌కే తెలియక తలలు పట్టుకుంటోంది..! ఈ క్రమంలో గద్వాల ఎ మ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కూడా సిఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అయితే మూకుమ్మడిగా కాకుండా ఒకకొక్కరుగా పార్టీని వీడడం అర్థం కావడం లేదు. సరిగ్గా ఈ క్రమంలోనే తెలంగాణ భవన్ వేదికగా జరుగుతున్న బీఆర్ఎస్ కీలక సమావేశానికి పార్టీ సీనియర్ ఎమ్మెల్యేలు దుమ్మా కొట్టడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశం అవుతోంది. అసలే మరో ఆరుగురు గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి రంగం సిద్ధం చేసుకున్నారనే వార్తల నేపథ్యంలో భేటీ జరగడం.. ఈ సమావేశానికి కొందరు ఎమ్మెల్యేలు రాకపోవడంతో ఏదో తేడా కొడుతోందనే అనుమానాలకు తావిచ్చినట్లయ్యింది. తొలిరోజు సమావేశానికి రాలేదు సరే.. రెండో రోజు కూడా హాజరుకాకపోవడంతో పార్టీ మార్పు పక్కా అనే వార్తలు గుప్పుమంటున్నాయి. జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం జరుగనున్న నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై శుక్రవారం నాడు తెలంగాణ భవన్‌లో వేదికగా కీలక సమావేశం నిర్వహించడం జరిగింది. అయితే.. ఈ సమావేశానికి పలువురు ఎమ్మెల్యేలు హాజరుకాకపోగా శనివారం జరిగన కౌన్సిల్ సమావేశానికి రాకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. కౌన్సిల్ భేటీకి ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, ప్రకాష్ గౌడ్, మహిపాల్ రెడ్డి దుమ్మా కొట్టారు. కౌన్సిల్ భేటీకి కచ్చితంగా హాజరుకావాలని అధిష్ఠానం నుంచి ఎమ్మెల్యేలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ హాజరుకాకపోవడం గమనార్హం. దీంతో ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు ఏమయ్యారు..? బీఆర్ఎస్‌కు బై బై చెప్పడానికి రంగం సిద్ధం చేసుకున్నారా..? లేకుంటే మరేదైనా కారణాలతో దుమ్మా కొట్టారా అనేది తెలియట్లేదు. రాష్ట్ర రాజధాని పరిధిలో బీఆర్ఎస్‌కు 14 మంది ఎమ్మెల్యేలున్నారు. వీరిలో ఏడుగురు శక్రవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి రాలేదు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 24 నియోజక వర్గాలకుగాను 16 బీఆర్ఎస్ గెలుచుకుంది. కండువాల మార్పిడి సీజన్ నడుస్తోన్న సమయంలో ఒకరోజు ముందు సమాచారమిచ్చి మరీ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ మీటింగ్‌కు హైదరాబాద్‌లోనే ఉండి కూడా కొందరు ఎమ్మెల్యేలు రాకపోవడం పార్టీ మారుతారనే వార్తలకు బలం చేకూరుతోంది. నిన్నటి సమావేశానికి.. తలసాని శ్రీనివాస్‌యాదవ్ (సనత్‌నగర్), పద్మారావు (సికింద్రాబాద్), ప్రకాష్‌గౌడ్ (రాజేంద్రనగర్), సుధీర్‌రెడ్డి(ఎల్‌బీనగర్), మాగంటి గోపినాథ్(జూబ్లీహిల్స్), ముఠా గోపాల్ (ముషీరాబాద్), కాలేరు వెంకటేష్(అంబర్‌పేట) హాజరయ్యారు. అయితే.. అరెకపూడి గాంధీ(శేరిలింగంపల్లి), మాధవరం కృష్ణారావు(కూకట్‌పల్లి), బండారి లక్ష్మారెడ్డి(ఉప్పల్), మర్రి రాజశేఖర్‌రెడ్డి(మల్కాజ్‌గిరి), కేపీ వివేకానంద గౌడ్ (కుత్బుల్లాపూర్), సబితా ఇంద్రారెడ్డి(మహేశ్వరం), గూడెం మహిపాల్‌రెడ్డి (పటాన్‌చెరు) లు రాలేదు. దీంతో ఇవాళ అయినా.. కౌన్సిల్‌కు వస్తారనుకుంటే రాకపోవడంతో ఏదో తేడా కొడుతోందనే మాటలు గట్టిగా వినిపిస్తున్నాయి.

మంత్రి శ్రీధర్ బాబుతో ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీమంత్రి శ్రీధర్ బాబును ఈ ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనులు ప్రతిపాదనలను మంత్రి శ్రీధర్ బాబుకు అందించారు ఎమ్మెల్యేలు. జీహెచ్ఎంసీకి నిధులు విడుదల చేయాలని మంత్రిని కోరారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన నుంచి జీహెచ్ఎంసీకి నిధులు ఇవ్వలేదన్నారు. కూకట్ పల్లి నియోజకర్గంలోని చెరువులు, కుంటల్లో పెరిగిపోయిన గుర్రపు డెక్క తొలగించాలని.. దోమలను నివారించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. నియోజకర్గంలోని అన్ని డివిజన్ లలో ఎలక్ట్రికల్ పోల్స్, వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకర్గంలోని అన్ని డివిజన్ లలో ఎలక్ట్రికల్ పోల్స్, వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. కూకట్ పల్లి, మూసాపేట్ సర్కిళ్ళ పరిధిలో నెలకొన్న శానిటేషన్ సమస్యలు పరిష్కరించాలని, అలాగే కూకట్ పల్లి నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే ల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు రాజకీయాలకు అతీతంగా పనులు చేయడం జరుగుతుందన్నారు. తప్పకుండా మీ సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారు. ఇదిలావుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రిని కలవడం చర్చనీయాంశంగా మారింది.

నీట్ యూజి కౌన్సిలింగ్ వాయిదా

శనివారం నుంచే ప్రారంభం కావాల్సి ఉండగా.. తదుపరి నోటీసులు ఇచ్చేంత వరకు దాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. కొత్త తేదీలను కేంద్ర విద్యాశాఖ త్వరలోనే ప్రకటిస్తుందని తెలిపింది. కాగా.. నీట్ కౌన్సెలింగ్‌ను వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించినప్పటికీ ఎన్‌టీఏ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈ ఏడాది మే 5వ తేదీన దేశవ్యాప్తంగా నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష పేపర్ లీక్ అవడంతో పాటు పరీక్ష నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వార్తలు రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు రావడంపైనా పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. నీట్ అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయ స్థానం పర్యవేక్షణలో దర్యాప్తు సహా నీట్‌ను రద్దు చేయాలన్న డిమాండ్లతో సుప్రీం కోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. నీట్–యూజీ పరీక్షను రద్దు చేయడం హేతుబద్ధం కాదు. దీనిపై గతంలో విచారణ జరిపిన న్యాయస్థానం.. కౌన్సెలింగ్ వాయిదా వేయాలన్న పిటిషనర్ల అభ్యర్థులను తోసిపుచ్చింది.

యువతకు నైపుణ్య శిక్షణ

అంశం గ్రామసభల్లో ఓ ఎజెండాగా చేర్చాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. తెలంగాణ డ్రింకింగ్ వాటర్ సప్లై కార్పొరేషన్‌తో అన్ని ఆవాసాలను అనుసంధానం చేయాలని మంత్రి సీతక్క కీలక ఆదేశాలు జారీ చేశారు. మిగిలిపోయిన అన్ని ఆవాసాలకు రక్షిత మంచి నీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. అడవుల్లో నివసించే ప్రజలకు సైతం కుళాయి నీళ్లు అందించాలని ఆదేశించారు. అడవుల్లో విద్యుత్ లైన్లు వేసేందుకు కేంద్ర అటవీ శాఖ అనుమతులు ఇవ్వడం లేదని, అడవుల్లో ఉన్న ఆవాసాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి బోర్ల ద్వారా తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించారు. నీటి సోర్స్ పాయింట్లు దగ్గర్లో ఉండేలా చూసుకోవాలన్నారు. గ్రామపంచాయతీల్లో ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు శుభ్ర పరచాలని సూచించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న తాగునీటినీ వినియోగించే విధంగా ప్రజలకు నమ్మకం కలిగించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కాగా.. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ బడ్జెట్ ప్రతిపాదనలపై సన్నాహక సమావేశం నిర్వహించారు.

పాదధూళి కోసం.. గాల్లో కలిసిన వందలాది నిండుప్రాణాలు

కోల్పోయారు. నీళ్లతో రోగం నయం చేస్తారని, కాలికింది మట్టిని తీసుకుంటే పుణ్యమని నమ్మి భోలే బాబా సత్సంగ్ కార్యాక్రమానికి వెళ్లినచోట భీతావహ దృశ్యాలు చోటుచేసుకోవడం తీరని విషాదాల్ని నింపింది. ప్రజలను భక్తి మత్తులోకి దింపి పిల్లాపాపలను బలిచేశారు. అనుమతికి మించి లక్షలాది మంది అక్కడ పోగవడం ఈ దుర్ఘటనకు దారితీసినట్టు స్పష్టమవుతోంది. పాలకులు, అధికారుల అసమర్థతో లేక బాబాకు మోకరిల్లిన ఫలితమోగానీ నిబంధనలను బేఖాతరు చేస్తూ అక్కడ నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో హాహాకారాలు మిన్నంటడం అనేక ప్రశ్నలకు తావిచ్చింది. రాష్ట్రంలో కనీస వైద్య సదుపాయాలు కరువైన పరిస్థితులు గతం నుంచీ వెంటాడుతున్నా పట్టని దరిమిలా అమాయక ప్రజలు బాబాలను ఆశ్రయించడం యూపీలో పరిపాటిగా మారిపోయింది. స్వయంగా ఓ ముఖ్యమంత్రే బాబా వేషధారణలో కనిపించడం ఆ రాష్ట్రంలో మరికొందరు బాబాల పుట్టుకకు కారణభూతంగా మారింది.

ఒక్కొక్కరు వందలు, వేల కోట్లు..!

దేశంలో వ్యాపారానికి చిహ్నంగా మారిన 'కాషాయం' మాటున విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి రావడం నిష్టూర సత్యం. కానిస్టేబుల్‌గా పనిచేసి ఆధ్యాత్మికత వైపు మళ్లిన ఒక్క భోలే బాబా ఆస్తులే వందల కోట్ల రూపాయలు, విలాసవంతమైన జీవనం 'హత్రాస్' ఘటనతో బయటకు పొక్కడం గమనార్హం. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ఈ బాబా వలలో చిక్కుకున్నారు. సత్సంగ్ పేరిట కార్యక్రమాలు చేపడుతూ అమాయకుల నిస్సహాయతను ఆసరాగా మలుచుకున్నాడు. కరోనా సమయంలోనూ వేల మందితో కార్యక్రమం నిర్వహించినా అధికార యంత్రాంగం చేష్టలూడిగిందంటే ఆయన పలుకుబడి అర్థమైపోతోంది. కాషాయం మాటున ఆశారం, దేరా బాబా, రాందేవ్ బాబా.. ఇలా మరెంతో మంది వేల కోట్ల రూపాయలు ప్రజల నుంచి కూడగట్టి రాజభోగాలను అనుభవిస్తున్నారు. ఏకంగా బడాబడా నేతలే వారి ఎదుట పొర్లుదండాలు పెట్టడం, కలిసి కార్యక్రమాల్లో పాల్గొనడం అమాయకులు, నిరక్షరాస్యులను మరింత బాబాలవైపు మళ్లించింది. ఈ బాబాల మాటున లక్షల కోట్ల రూపాయల వ్యాపారాలు కొనసాగుతుండటం పాలకులకు కనిపించడం లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

బాబాల నేర సామ్రాజ్యం

పేదలను, నిరక్షరాస్యులను ఆధ్యాత్మికత, భక్తి మార్గంవైపు పురమాయిస్తున్న బాబాల వెనుక నేర సామ్రాజ్యాలు విస్తరిస్తున్నట్టు ఎన్నో సందర్భాల్లో బహిర్గతమవుతున్నాయి. సాంకేతిక విస్తరించని మునుపటి నుంచీ బాబాలు కొనసాగించిన దురాగతాలు ఎంతోమంది ప్రజలను బలిచేశాయి. అమాయకులను మూఢత్వంవైపు ప్రేరేపించి ప్రజలను బలహీనులుగా మార్చారు. ప్రస్తుతం బాబాలుగా కొనసాగుతున్నవారు అనేక కేసులు, లైంగిక ఆరోపణలు, హత్యారోపణలు ఎదుర్కొంటున్నారు. ఏదైనా వివాదం చెలరేగినప్పుడు వారి విలాసవంతమైన ఆశ్రమాలు, భవనాలు, బంగారం, నగలు, డబ్బు వారి అసలైన సామ్రాజ్యం వెలుగులోకి వస్తుండటం ప్రజలను ఆశ్చర్యకితులను చేస్తోంది. ప్రధానంగా యూపీలో గత కొన్నేళ్లలో ఎంతోమంది ప్రజలు వైద్యం అందక ప్రాణాలు కోల్పోయారు. ఆక్సిజన్ అందక నవజాత శిశువులు ఊపిరి విడిచారు. ఇవేవీ పట్టని యోగి సర్కారు.. భోలే బాబా కార్యక్రమాలకు అనుమతులివ్వడంతో అక్కడ తొక్కిసలాట చోటుచేసుకుంది. భద్రత, పర్యవేక్షణలో వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపించింది. దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఈ ఘటన పాపాన్ని చెరిపేసుకునేందుకు పాలకులు తీవ్రంగానే ప్రయత్నిస్తోంది. బాబా అనుచరులు, నిర్వాహకులపై కేసులు మోపి చేతులు దులిపేసుకోకుండా ఈ నేర సామ్రాజ్యానికి బీజం వేస్తున్నవారిని శిక్షించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

ఇరాన్ కొత్త అధ్యక్షుడిగా మసౌద్ పెజెష్కియాన్

దేశ హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఈ ఎన్నికలో 30 మిలియన్ల మంది ఓటువేయగా పెజెష్కియాన్‌కు 16 మిలియన్లు.. జలిలికి 13 మిలియన్ల ఓట్లు వచ్చాయని ఎన్నికల సంఘం వెల్లడించింది. సంస్కరణవాదిగా పేరున్న మసౌద్.. హృద్రోగ నిపుణుడు. ఇరాన్‌ను ఆంక్షల చట్రం నుంచి బయటకు తీసుకురావడానికి పాశ్చాత్య దేశాలతో సంబంధాలను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తానని తన ప్రచారంలో పేర్కొన్నారు. ఆయన అభ్యర్థిత్వానికి మాజీ అధ్యక్షులు హసన్ రౌహానీ, మహమ్మద్ ఖాటామి మద్దతు ఉంది. ఇదిలా ఉంటే.. జూన్ చివర్లో అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి పోలింగ్ జరిగింది. అయితే నాటి పోలింగులో దాదాపు 60% మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోకపోవడంతో జులై 5న రెండో బ్యాలెట్ (రన్‌ఆఫ్ పోలింగ్)ను నిర్వహించారు. గత కొన్నేళ్లుగా ఇరాన్ ఎదుర్కొంటున్న ఆర్థిక కష్టాల నేపథ్యంలో ఆగ్రహంతో ఉన్న ప్రజలు ఈ ఓటింగ్ పట్ల ఆసక్తి చూపలేదు. ఇద్దరు అభ్యర్థులను, వ్యవస్థను తిరస్కరించడానికే వారు ఇలా చేశారని మునుపటి ఓటింగ్ గురించి రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పోలైన ఓట్లలో 50% పైగా వచ్చినవారే విజేత అవుతారని ఇరాన్ చట్టాలు చెబుతున్నాయి. అలా రానప్పుడు.. అగ్రస్థానంలో ఉన్న ఇద్దరు అభ్యర్థుల మధ్య వారం రోజుల తర్వాత రన్‌ఆఫ్ పోలింగ్ నిర్వహించాలి. ఇలా 2005లో ఒకేఒక్కసారి జరిగింది. ఇప్పుడు జరిగింది కూడా రన్‌ఆఫ్ పోలింగే.

ఇక ఏటా రెండుసార్లు టెట్

హైదరాబాద్(జనంసాక్షి): టీచర్ పోస్టులకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు టీ సర్కార్ వెసులుబాటు కల్పించింది. ఇప్పటినుంచి ఏడాదికి రెండుసార్లు టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) నిర్వహిస్తామని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ అధికారంగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి ఏడాది జూన్ లో ఒకసారి, డిసెంబర్ లో ఒకసారి టెట్ పరీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఒక అభ్యర్థి ఎన్నిసార్లైనా టెట్ ఎగ్జామ్ రాసుకోవచ్చని ఉత్తర్వుల్లో తెలియజేసింది.

'మెదడును తినే అమీబా'..

నాలుగ

దేశం కోసం తపించిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ

● బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు

కరీంనగర్ బ్యూరో, జులై 06 (జనం సాక్షి) : దేశం కోసం నిరంతరం తపించి జమ్మూ కాశ్మీర్ స్వేచ్ఛ , స్వాతంత్రం కోసం, అఖండ భారతవనికోసం ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ , ప్రముఖ పార్లమెంటేరియన్, జాతీయ వాది, ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్ , మాజీ కేంద్రమంత్రి, జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు కొనియాడారు. బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం రోజున కరీంనగర్లోని పార్టీ కార్యాలయంలో డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు, కృతజ్ఞత సభ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి శ్రేణులు ముందుగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు మాట్లాడుతూవిభజించు, పాలించు అనే కుహనా రాజకీయాలను శ్యామ ప్రసాద్ ముఖర్జీ వ్యతిరేకించారన్నారు. 1951 న జనసంఘ్ పార్టీని స్థాపించి, దేశంలో తొలి హిందూ వాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా ఆయన స్థానం పొందారాన్నారు. ప్రధానంగా ఒకే దేశం ఒకే జెండా, ఒకే ప్రధాని, ఒకే రాజ్యాంగం మాత్రమే దేశంలో ఉండాలని వాటిని సాధించే క్రమంలో అఖండ భారతవని కోసం శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసి బలిదానం అయ్యారన్నారు. ఇవాళ జమ్ముకశ్మీర్ కు స్వేచ్ఛ లభించిందనీ, ఆర్టికల్ 370ని కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం రద్దు చేసిందని, శామ ప్రసాద్ ముఖర్జీ కల నేడు సాకారమైందన్నారు. ముఖ్యంగా జమ్ముకశ్మీర్ కు స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం సాగిన ఉద్యమంలో 1953 మే 11న అరెస్ట్ అయిన ముఖర్జీ జూన్ 23, 1953లో పోలీసులు కస్టడీలోనే ప్రాణత్యాగంచేశారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలిదశలో ఓ గొప్ప దేశభక్తుడు , భరతమాత ముద్దుబిడ్డ శ్యామ ప్రసాద్ ముఖర్జీని కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, కార్పొరేటర్లు కోలగని శ్రీనివాస్, కాసర్ల ఆనంద్, మండల అధ్యక్షులు రతన్, సంతోష్, శివ తదితరులు పాల్గొన్నారు.

గాడితప్పిన గూఢాచారం

బిఆర్ఎస్ హయాంలో దారితప్పిన ప్రత్యేక విభాగం

● కొందరికి తొత్తులుగా మారడంతో హెచ్చు మీరిన అక్రమార్కులు

ఖమ్మం ప్రతినిధి, జూలై 6 (జనంసాక్షి) : ఖమ్మం కమీషనరేట్ పరిధిలో స్పెషల్ బ్రాంచ్ పోలిస్ శాఖ దారి తప్పిందనే ఆరోపణలున్నాయి. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రత్యేక విభాగం(ఎస్బీ) వ్యవస్థ గాడి తప్పిందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అనేక వివాదాస్పద అంశాలను ముందుగా పసిగట్టలేకపోయారు. అనేక కేసుల విషయంలో సరైన రిపోర్టును సమర్పించలేకపోయారు. కొందరు ఎస్బీని బూచిగా చూపెట్టి వసూళ్ల దందా చేసారని సమాచారం. సుదీర్ఘ కాలంగా ఒకే చోట తిష్ట వేసి ధర్నాలు, సమ్మెలు జరిగితే అక్కడ ఉన్న విలేకరులతో సమాచారం సేకరించి అదే రిపోర్టును ఉన్నతాధికారులకు సమర్పించడం పరిపాటిగా మారింది. మిగతా సమయంలో వాణిజ్య వ్యాపారాల్లో నిమగ్నమవుతున్నారు. కొందరు రియల్ ఎస్టేట్, మరి కొందరు ఫైనాన్స్ వ్యాపారం, ఇంకొందరు చైన్ లింక్ కమీషన్ వ్యాపారాల్లో నిమగ్నమై ఉన్నారనే ఆరోపణలున్నాయి. ఎస్బీ శాఖను అడ్డు పెట్టుకొని కొందరు సామాన్యులను ఇబ్బంది పెట్టిన దాఖలాలున్నాయి. ప్రధానంగా అనేక మంది ఉన్నతాధికారులకు, అగ్ర నాయకులకు మచ్చ తెచ్చే విధంగా ఎస్బీ వ్యవహరించింది. ప్రస్తుతం అదే పంథాను కొనసాగిస్తూనే ఉన్నారు. గ్రౌండ్ జరుగుతున్న పొరపాట్లు, అధికార పార్టీకి జరుగుతున్న నష్టాలను నేతలకు కాని ఇతర బాధ్యులకు కాని చేరవేయడం లేదని సమాచారం. గ్రౌండ్ లో ఉన్న వాస్తవ పరిస్థితులు తెలియక నాయకులు డోలాయమానంలో ఉన్నారు. దాంతో వారి పాలన చక్క పెట్టుకోకపోవడంతో పరిస్థితి చెయ్యి దాటి పోతుంది. 2023 లో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘోరంగా అపజయం మూట కట్టుకున్నదంటే ఎస్బీ అధికారుల పాత్ర కూడా పెద్దదే అని సమాచారం. నాయకుల అరాచకాలు, వసూళ్లు , దౌర్జన్యాలు , సెటిల్మెంట్లు , పైరవీల పై నిఘా పెట్టి వాటి ప్రభుత్వానికి ఏ స్థాయిలో నష్టం జరుగుతుంది. ఏ మేరకు స్థానిక నాయకుడి పై దాని ప్రభావం పడుతుందో చెప్పలేకపోతున్నారు. గెలిచే వారిని ఓడిపోతారని, ఓడే వారిని గెలుస్తారని తప్పుడు నివేదికలు ఇచ్చి అధికార పార్టీ ఉనికిని మసకబారుస్తున్నారు. ఖమ్మంలో అనేక మంది ఎస్బీ అధికారులు ఇక్కడే అనేక రోజులుగా వివిధ చోట్ల విధులు నిర్వహించి, ఎస్బీ విధులు ఇక్కడే నిర్వర్తిస్తుండటంతో ఫీల్డ్ మీదకు వెళ్లి సమాచార సేకరణ చేయడం లేదు. లోకల్ లో తమకున్న పరిచయాలతో ఇంట్లో కూర్చొని ఫోన్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తున్నారు. జిల్లాలో పోస్టింగ్ చేసి ఇక్కడే ఎస్బీ విధులు నిర్వర్తిస్తున్నా వారిని జిల్లా మార్చి వారి ద్వారానే ఎస్బీ విధులు నిర్వర్తింపజేస్తే గూఢాచార సమాచారంతో ప్రభుత్వాలు అప్రమత్తమయ్యే అవకాశం ఉంది. ఖమ్మంలో కొందరు సిఐలు, ఎసిపిలు, కానిస్టేబుల్ ఇక్కడే అనేక యేళ్లు తిష్ట వేసి ఉన్నారు. వీళ్లందరిని బదిలీ చేయాలనే డిమాండ్ వినపడుతున్నది. కొందరు ఎస్బీ అధికారులు కొందరు విలేకరులతో చేతులు కలిపి పోస్టింగుల కోసం వెంపర్లాడుతున్నారని సమా చారం. ఈ మధ్య కాలంలో ఓ వ్యక్తి పోలిసుల కళ్లు గప్పి హస్పిటల్ నుంచి తప్పించుకోవడంలో ఓ ఎస్బీ అధికారి పాత్ర ఉన్నట్లు సమాచారం. గతంలో జిల్లాలో పని చేసిన మాజీ డిసిపి ఎస్బీ అధికారుల ద్వారా అనేక తప్పుడు రిపోర్టులు పొంది మాజీ సిపి ని తప్పుదోవ పట్టించి లా అండ్ ఆర్డర్ ని భ్రష్టు పట్టించాడు. అతని ప్రమేయం వల్లనే ఎస్బీ గాడి తప్పి వ్యవహరించదనే ప్రచారం ఉంది. తన మార్కు చూపెట్టాలనుకుంటున్న పోలిస్ ఉన్నత వర్గాలను, నాయకులకు ఎస్బీ ఉద్యోగులు సరైన నివేదికలు ఇవ్వలేకపోతున్నారనే విమర్శలున్నాయి. వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి ఈ జిల్లాలో పని చేస్తున్న ఎస్బీ అధికారులను , ఇతర జిల్లాలో ఎస్బీ విధులు అప్పజెప్పి, ఇతర జిల్లాల వారిని ఈ జిల్లాకు తీసుకువస్తే పాలన మెరుగుపడే అవకాశం ఉంది.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు అల్ఫోర్స్ విద్యార్థులు ఎంపిక

కరీంనగర్ బ్యూరో, జులై 06 (జనం సాక్షి) : ఫుట్‌బాల్ క్రీడ విశ్వ క్రీడని ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందినదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ కు చెందినటువంటి విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫుడ్బాల్ చాంపియన్షిప్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు ఫుట్బాల్ పట్ల ఆసక్తి ప్రదర్శిస్తున్నారని తెలుపుతూ వివిధ పోటీలలో పాల్గొనేందుకు ప్రోత్సాహం చూపుతున్నారని తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ నిర్వహించినటువంటి జిల్లా స్థాయి పోటీలలో పాఠశాలకు చెందినటువంటి బి.సహస్ర రెడ్డి, 9వ తరగతి డి. సుస్మితా రెడ్డి, 6వ తరగతి అత్యుత్తమ ప్రదర్శనతో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికవడమే కాకుండా ఈ నెల 12, 13, 14న మహబూబ్నగర్ లో నిర్వహింపబడే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం చాలా గొప్ప విషయమన్నారు. అర్హత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి రాష్ట్ర స్థాయిలోను విశేషంగా రానించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ సమస్యను పరిష్కరించిన ట్రాఫిక్ పోలీసులు

● రివార్డ్ అందజేసిన డిజిపి రవి గుప్త

హైదరాబాద్, జూలై 6 (జనంసాక్షి) : బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ భాగేందర్‌సింగ్, పీసీలు రాఘవచారి మమహ్మద్ ఇర్షాద్ అలీలను డీజీపీ రవిగుప్తా రివార్డుతో సత్కరించారు. ఈ నెల 1న బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలోని మోర్ సూపర్ మార్కెట్ ముందు డ్యూటీలో ఏస్ఐ నిలబడి ఉండగా వృద్ధురాలు అతన్ని సంప్రదించారు.

గత నెల 16న అగ్రసేన్ ఐలాండ్లో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసినందుకు తన కారుపై పెండింగ్‌లో ఉన్న ఇ-చలాన్ గురించి అడిగారు. దీనికి సంబంధించి ఏఎస్ఐ భాగేందర్ సింగ్, ఆమెను పోలీసు స్టేషన్ లోపలికి రమ్మని అభ్యర్థించారు. ఆమెను కూర్చోబెట్టి ఆమె చెప్పేది ఓపికగా విన్న తర్వాత, ఈ కాప్స్ ఆపరేటర్ మొహమ్మద్ ఇర్షాద్ అలీ, జిడి రైటర్ శ్రీ రాఘవ చారి ఇ-చలాన్ వెబ్ అప్లికేషన్‌లోని ఇ-చలాన్ వివరాలను ధృవీకరించారు. పేర్కొన్న ఇ-చలాన్ తప్పుగా రూపొందించబడిందని గమనించిన వారు పేర్కొన్న ఇ-చలాన్‌పై తదుపరి చర్యల తొలగింపు కోసం ఇ-చలాన్ కేంద్రానికి మొహమ్మద్ ఇర్షాద్ అలీ ఇ-మెయిల్ పంపారు. మహిళ వాహనంపై తప్పుగా రూపొందించిన ఇ-చలాన్ తొలగించాలని సిఫార్సు చేశారు. బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది బాధ్యతాయుతమైన, మర్యాదపూర్వక ప్రవర్తన, సత్వర చర్యకు సీనియర్ సిటిజెన్ చాలా సంతోషంగా భావించి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లోని తన అనుభవాన్ని డిజిపి రవి గుప్తతో పంచుకున్నారు. పోలీసు సిబ్బంది సత్వర స్పందన, బాధ్యతాయుతమైన పనితీరు మరియు ప్రవర్తనకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాదులోని ఇ-చలాన్ కేంద్రం మహిళ యొక్క దావాను ధృవీకరించి, ఆమె క్లెయిమ్ సరైనదని గుర్తించి, దానిని తొలగించడం ద్వారా తప్పుడు చల్లాన్ పై తదుపరి చర్యను ఉపసంహరించుకోవడం కూడా సంతోషకరమైన విషయమని డీజీపీ రవి గుప్తా అన్నారు. వారి సత్ప్రవర్తన, మర్యాదపూర్వక ప్రవర్తన మరియు వృద్ధురాలి ఫిర్యాదును పరిష్కరించడంలో సత్వర చర్యను గుర్తించి వారికి నగదు రివార్డుతో పాటు రివార్డ్ సర్టిఫికేట్ అందించారు. వారు నిరంతరం ఈ విధంగా పని చేయాలని ప్రోత్సహించారు. భవిష్యత్తులో కూడా అదే ఉత్సాహం మరియు అంకితభావంతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

సికింద్రాబాద్-గోవా మధ్యనేరుగా బైవీక్లీ

● రైల్వే శాఖ నిర్ణయంపై కిషన్ రెడ్డి కృతజ్ఞతలు

హైదరాబాద్, జూలై 6 (జనంసాక్షి) : తెలుగు రాష్ట్రాలనుంచి గోవా వెళ్లే ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. సికింద్రాబాద్ నుంచి వాస్కోడగామా(గోవా) వెళ్లేందుకు కొత్త ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించనుంది. దీంతో ఇక నేరుగా గోవాకు సర్వీస్ అందుబాటులోకి రానుంది. రైల్వేశాఖ నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివ రకు వారానికి ఒక రైలు 10 బోగీలతో సికింద్రాబాద్ నుంచి బయలుదేరి గుంతకల్ చేరుకుని అక్కడ తిరుపతి నుంచి గోవాకు వెళ్లే మరో 10 బోగీలతో కలిపి ఒక నూతన రైలుగా మారి గోవాకు ప్రయాణం సాగించేది. ఇది కాకుండా కాచిగూడ - యలహంక మధ్య వారానికి 4 రోజులు ప్రయాణం సాగించే రైలుకు గోవాకు వెళ్ళే 4 కోచ్‌లను కలిపేవారు. ఈ 4 కోచ్‌లను తిరిగి గుంతకల్ వద్ద షాలిమార్ - గోవా మధ్యన తిరిగే రైలుకు కలిపి ప్రయాణం సాగించేవారు. ఇప్పుడు సికింద్రాబాద్-వాస్కోడగామా (గోవా) మధ్య బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభిస్తున్నట్లు రైల్వేశాఖ ప్రకటించడంతో ప్రధాని మోదీ, రైల్వే శాఖమంత్రి అశ్వినీవైష్ణవ్‌లకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ చుట్టపక్కల ప్రాంతాల నుంచి గోవా వెళ్లే పర్యటకుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో నూతన సర్వీసు అందుబాటులోకి రావడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్-గోవా బై-వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్, కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూల్ సిటీ, డోన్, గుంతకల్, బళ్లారి, హోస్పేట, కొప్పల్, గడగ్, హుబ్బల్లి, ధార్వాడ్, లోండా, క్యాసిల్ రాక్, కులెం, సాన్వోర్‌డెమ్, మడగావ్ జంక్షన్లలో ఆగుతూ.. వాస్కోడగామా చేరుకుంటుందని రైల్వేశాఖ వెల్లడించింది.

మేయర్‌కు క్షమాపణ చెప్పాలి

● ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

హైదరాబాద్, జూలై 6 (జనంసాక్షి) : బీఆర్ఎస్, బీజేపీ నాయకులు తక్షణమే మేయర్‌కు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు. జిహెచ్ఏంసీ కౌన్సిల్ తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయాలు కాదు ప్రజా సమస్యలు పరిష్కరించడం, డెవలప్మెంట్ చేయడమే ముఖ్యమని కౌన్సిల్ సమావేశానికి వచ్చామన్నారు. కానీ కేవలం రాజకీయాలు చేయడానికి వచ్చిన బీఆర్ఎస్ ,బీజేపీ నాయకులు సమావేశం కాకుండా అడ్డుకున్నారని, వర్షాకాలంలో జిహెచ్ఏంసీ పరిధిలో అనేక సమస్యలు ఉంటాయని, వాటిపై చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత మన పై ఉంటుందని, గత ప్రభుత్వంలో ఎప్పుడు అభివృద్ధిపై కౌన్సిల్‌లో సమావేశం జరుగలేదని, ముఖ్యమంత్రి ప్రతి సమస్య తీర్చాలని పని చేస్తారని తెలిపారు. గతంలో ఎప్పుడు ప్రజా సమస్యలపై చర్చించడానికి, అభివృద్ధిపై మాట్లాడడానికి కౌన్సిల్ సమావేశాలకు బీఆర్ఎస్ ఎక్స్‌అఫిషియో మెంబర్స్ రాలేదని, కేవలం కల్వకుంట్ల కుటుంబం బాగు కోసం కౌన్సిల్ సమావేశానికి వచ్చారని, తాను సూటిగా బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నిస్తున్న మీరు అభివృద్ధి వైపు ఉన్నారా? లేదా మీ కేసీఆర్, ట్విట్టర్ పిట్ట కెటిఆర్ ఆదేశాల మేరకు కేవలం రాజకీయాలు చేయడానికి వచ్చారా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలు తీర్చడానికి కృషి చేస్తుంటే అది జీర్ణించుకోలేక బీఆర్ఎస్ -బీజేపీ నాయకులు సమావేశానికి నడవకుండా అడ్డుకున్నారని తెలిపారు. నిజంగా మీకు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధి ఉంటే డిమాండ్స్ పై మీ 80వేల బుక్స్ చదివిన మాజీ సీఎం కేసీఆర్‌ను వెళ్ళి రూల్స్ బుక్‌లో ఏముంది ఎలా చేయాలో అడగాలని సూచించారు. కౌన్సిల్‌ను ఒక దేవాలయంలా భావిస్తారని, మేయర్ కుర్చీలో ఎవరు కూర్చున్న ఒక గౌరవమివ్వాలని, బీఆర్ఎస్ -బీజేపీ నాయకులు మేయర్‌కు ఆ కుర్చీ కి గౌరవం ఇవ్వలేదని, తక్షణమే మేయర్‌కు బీఆర్ఎస్ -బీజేపీ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

భానుప్రసాద్‌రావ్.. అన్నం తింటున్నావా? గడ్డి తింటున్నావా?

● స్వార్థం కోసం కేసీఆర్‌కు ద్రోహం చేస్తావా?

● నీకు ఓట్లేసిన ప్రజలకు బహిరంగ క్షమాపణ చేసి రాజీనామా చెయ్

● ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావుపై కరీంనగర్ నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఫైర్

కరీంనగర్ బ్యూరో, జులై 06 (జనం సాక్షి) : రాత్రికి రాత్రే పార్టీ కండువా మార్చుకున్న ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు కడుపుకు అన్నం తింటుండా ఇంకా ఏమైనా తింటుండా .. అధికారం ఎక్కడ ఉంటే అక్కడికే వెళ్లే నీచ బుద్ధి ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావుదని కరీంనగర్ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వాల హయంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉండి, ఎంపీటీసీ, జడ్పిటిసి, కౌన్సిలర్, కార్పొరేటర్ల సంక్షేమం కోసం ఆలోచించని దరిద్రుడు భానుప్రసాద్ రావు అని ఉద్యమకారులైన నారదాసు లక్ష్మణరావు, రవీందర్ సింగ్ లను కాదని... సీఎం కేసీఆర్ భాను ప్రసాద్ రావుకి టికెట్ ఇచ్చారని ఉద్యమకారులను కాదని... దౌర్భాగ్యునికి టికెట్ ఇస్తే... బిఆర్ఎస్ శ్రేణులమంతా కలిసి గెలిపించుకున్నామని గెలిచిన తర్వాత అభివృద్ధిని పట్టించుకోని నీచుడు భాను ప్రసాద్ రావు, రాజకీయాలను సైతం వ్యాపారంగా చేసే ఘనత భాను ప్రసాద్ రావుదని తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత అవకాశవాద రాజకీయాల కోసం బిఆర్ఎస్ లోకి వచ్చిన వారని కేసిఆర్ ను నమ్మించి ద్రోహం చేసి పార్టీని వీడుతున్నారన్నారు. బిఆర్ఎస్ బీఫారం పై గెలిచి స్వార్థ రాజకీయాల కోసం పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారని ఇలాంటి ద్రోహులను చేర్చుకునే ముందు కాంగ్రెస్ నాయకులు ఆలోచించాలని బిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి ఫిరాయింపులకు పాల్పడ్డ ద్రోహులను అడుగడుగున అడ్డుకుందాం తరిమికొడదామని మన పార్టీని కాపాడుకుందామని స్వార్థ రాజకీయాల కోసం వచ్చిన వారు పార్టీ మారుతున్నారే తప్ప, ఉద్యమకారులు, బిఆర్ఎస్ కార్యకర్తలు మారడం లేదని పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డ నాయకుల ఇండ్లను ముట్టడిస్తామని రాజీనామా చేసేవరకు అడుగడుగునా అడ్డుకుంటామన్నారు. భాను ప్రసాద్ రావు నీకు ఓటేసిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు బహిరంగ క్షమాపణ చెప్పి నీ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని రాజీనామా చేయకుంటే తరిమికొడతామని కరీంనగర్ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ మైనార్టీ యూత్ అధ్యక్షులు నవాజ్, బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్, బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి, 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరే రవి గౌడ్, 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, 29వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జల్లోజి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒడ్నాల రాజు, సత్తినేని శ్రీనివాస్, నదీమ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నలుగురు సభ్యుల చోరీ ముఠా అరెస్ట్

హైదరాబాద్, జూలై 6 (జనంసాక్షి) : శామీర్‌పేట్‌లోని చోరీలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. నలుగురు సభ్యులను ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని శామీర్‌పేట్ పోలీసులకు అప్పగించారు. వ్యాపారవేత్తలు, సినిమా నిర్మాతల ఇళ్లను లక్ష్యంగా చేసుకుని ఈ చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ముఠా సభ్యులు శామీర్‌పేట్ పోతాయిపల్లి గ్రామంలోని ఓ వ్యాపారి నివాసంలో చోరీకి ముఠా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని... దాని భగ్నం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ముఠా సభ్యుల నుంచి కత్తులు, మూడు ద్విచక్రవాహనాలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరో నలుగురు పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్సులో పురుడు పోసిన మహిళకు సన్మానం

● పుట్టిన బిడ్డకు జీవితకాంల ఉచిత బస్ పాస్

హైదరాబాద్, జూలై6 (జనంసాక్షి) : ఆర్టీసీ బస్సులో గర్భిణికి పురుడుపోసి మానవత్వం చాటుకున్న సంస్థ సిబ్బందిని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్‌లో శనివారం ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ వారిని ఘనంగా సన్మానించారు. బస్సులో జన్మించిన చిన్నారికి తమ బస్సుల్లో జీవిత కాలం ఉచితంగా ప్రయాణించేలా బస్ పాస్‌ను అందిస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్‌లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్‌ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు.. ఈ ఆడబిడ్డకు బర్త్ డే గిఫ్ట్‌గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్‌ను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ డిపోకు చెందిన 1 జెడ్ రూట్ బస్సులో శుక్రవారం ఉదయం శ్వేతా రత్నం అనే గర్భిణీ ఆరాంఘర్‌లో ఎక్కారు. బహదూర్‌పూర వద్దకు రాగానే ఆమెకు పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ ఆర్.సరోజ అప్రమత్తమై మహిళా ప్రయాణికుల సాయంతో సాధారణ ప్రసవం చేశారు. ఆమె పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చారు. డెలివరీ అనంతరం అనంతరం మెరుగైన వైద్యం కోసం బస్సులోనే సమీపంలోని గవర్నమెంట్ మెటర్నటీ ఆస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. సమయస్ఫూర్తితో స్పందించి.. సకాలంలో కాన్పు చేసిన కండక్టర్ సరోజ సేవలను ఈ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ప్రశంసించారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తల్లీబిడ్డను బస్సులోనే మెటర్నటీ ఆస్పత్రికి తీసుకెళ్లిన డ్రైవర్‌ను కూడా అభినందించారు. కండక్టర్ చాకచక్యంగా వ్యవహరించడం తోనే తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, హైదరాబాద్ ఆర్ఎం వరప్రసాద్, ముషీరాబాద్ డీఎం కిషన్, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
07 జూలై 2024

పువ్వుగా నేనెందుకు పుట్టాలి?

ఓ ప్రియా..!
ఓ నా ప్రియా..!
నీవే నా ప్రాణం...
నీవే నా రాణివి...
నీవే నా దేవతవి...
నీకు తోడునీడైఉంట...
నా మాట నమ్మమంట...
నీతోనే నా జీవితమంట..
చివరకంట చితివరకంట...
నేనొక తుమ్మెదంట...నీవు...
నాకోసం పుట్టిన పువ్వువంట..
చలాకీగున్నావ్.....చామంతిలా
మత్తెక్కిస్తున్నావ్....మల్లెపువ్వులా
భలేగున్నావ్.....బంతిపువ్వులా
గుభాళిస్తున్నావ్.....గులాబీ పువ్వులా
ముద్దొస్తున్నావ్.....ముద్ద మందారంలా
అంటూ నీ "పువ్వుపురాణం" వింటూ
గాలిపటాన్నై...గాలిలో తేలిపోయా...
విహంగాన్నై... వినువీధుల్లో విహరించా...
ఉయ్యాలలూగా.... ఊహల్లో ఊరేగా.....
మనకు పెళ్ళి జరిగిపోయినట్టు...
మనం హనీమూన్ ట్రిప్ లో ఉన్నట్టు
స్వర్గసీమలో మునిగి తేలుతున్నట్టు...
తియ్యని కమ్మని కలలెన్నో కన్నా...
కదిలే కాలమా కాసేపు ఆగవమ్మా
జరిగే వేడుక కళ్ళారా చూడమ్మా
ఎన్నో నోములే గతమందు నోచిఉంటా
నీకే భార్యనై ప్రతి జన్మనందు ఉంటా
నడిచే దైవమా...నీ పాదధూళులే...
పసుపు కుంకుమలు నాకు...అంటూ
కమ్మని ప్రేమపాటలెన్నో పాడుకున్నా...
కానీ ఆ తుంటరి తుమ్మెద
మరో పువ్వు మీద వాలగానే...
ఒక్కసారి ఉలిక్కిపడ్డా...నిన్న
పక్కమీద పక్కుమని నవ్విన నాకు
కడుపు రగిలే కన్నీటి నిజం తెలిసింది
ఒక పువ్వు...
గుడిని చేరుతుందని...
ఒక పువ్వు...
జవరాలి జడను చేరుతుందని...
ఒక పువ్వు ...
ఒక రోజు జన్మించి...
ఒక రోజు వికసించి...
ఒక రోజు పరిమళించి...
ఒక రోజు కామాని విష
కౌగిలిలో నలిగిపోయి వాడిపోయి
వీధిలోకి విసిరి వేయబడుతుందని...
అందుకే ఓ పరమాత్మా...
వద్దు వద్దు..! నాకీ ఈ పువ్వు జన్మ..!!

పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్

సంఘర్షణలకు జీవం పోయాల్సిన వేళిది..!!

సంధికాల నేస్తమా..
సహచర మిత్రమా...
ఈ మధ్యే కాదు కానీ
ఎంతకాలంగానో..
మాటలు బందై పోయాయి...
పలుకు లేని తనమంటే
చేతల్లో తీరికలేని తనంగా
కీర్తించబడుతున్న వేళ
అదోలోటుగా తోచదేమో...
అటువైపుగా
అన్ని దిక్కులనుండీ..
ఆకాశం నుండీ..
అడవీ మైదానాల
మూలమూలల నుండీ...
డ్రోన్లూ .. ప్రహార్లూ ..కగారులై
లెక్కలేని ఆపరేషన్లు ...
అడవి బిడ్డల
మానాలు..ప్రాణాలు..
తొడగొట్టుకు తోడేస్తుకు..
దూసుకు వొస్తూ
రాజ్య రక్తదాహం ...
పగలూ రాతిరీ
తేడా లేని
హత్యాకాండల పర్వం...
తెగిపడ్డ పిడికిళ్ల
ఒలికిన నెత్తుర్లు నదులుగా
పొంగి పొరలుతూ
ప్రతిఘటనా స్వరాలు...
సంభాషణలు
పురిటినొప్పులై
సంఘర్షణలకు
జీవం పోయాల్సిన వేళ...
ఇటువైపేమో..
అన్నిదిక్కులనుండీ
పరుచుకువొస్తూ ఎదారి...
వైపరీత్యమో..
నూతన సంఘటనలకు
ఆనవాలో..
కాలం తేల్చేదాకా
పొగబారి బూడిదవడమా...
నెగడై ఎగసి పడడమా..
గుప్పంటూ జ్వాల లీనడమా..

డాక్టర్ ఇక్బాల్ పాషా
గద్వాల
9440775732

ఏంటినొప్పి ఒడగొట్టింది!

పంటి నొప్పి ఒక దేశంలో అధికారం లో ఉన్న పార్టీ ని ఓడగొట్టింది? అంటే నమ్ముతారా!ఇతర చాలా కారణాలు ఉన్నాయి, కాని పది శాతం ఓటర్లు పంటి నొప్పి ని కూడ తగ్గించలేని ప్రభుత్వం ఎందుకు అని భావించారు.ఎస్ బ్రిటన్ ఎన్నికల్లో లేబర్ పార్టీ విజయం సాధించడానికి అధికార కంజర్వేటివ్ ఓటమికి కారణంలలో ఇది కూడ ఉంది. మన దగ్గర ఎలాగైతే బీజేపీ 400 పార్ నినాదం ఇచ్చిందో, ఇచ్చి బోల్తా పడిందో,అదే రీతిలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ 400 పార్ నినాదం ఇచ్చి మొత్తం 650 స్థానాలకు గాను 121 కే పరిమితం అయ్యారు. లేబర్ పార్టీ కి 412 స్థానాలు వచ్చాయి. సునాక్ ప్రధాని పదవికి రాజీనామా చేసాడు. లేబర్ పార్టీ నుంచి స్టార్మర్ ఇప్పుడు ప్రధాని అయ్యారు.స్టార్మర్ బ్రిటన్ కు 58 దవ ప్రధాని అవుతాడు. 14 ఏండ్ల కంజర్వేటివ్ పాలన ముగిసింది. ప్రధానిగా స్టార్మర్ ప్రమాణం కూడ చేసి, ఛార్జ్ తీసుకున్నారు.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

సునాక్ ప్రధానిగా 20 నెలలు మాత్రమే ఉన్నారు. భారత మూలాలు ఉన్న తొలి బ్రిటన్ ప్రధానిగా ఆయన పేరు నిలిచి పోతుంది.భారతీయ మూలలు ఉన్న లీసా నందికి స్టార్మర్ మంత్రి వర్గం లో చోటు దక్కింది.బ్రిటన్ లో గత కొన్ని ఏండ్లుగా ఉద్యోగాలు తగ్గడం, ఆదాయం తగ్గడం, ధరలు పెరుగడం, నీటి సంక్షోభం, ఇందన,నీటి జాతీయకరణ జరుగక పోవడం,యూనివరసిటీ లలో ఫీజుల మాఫీ జరుగలేదు.వైద్య సదుపాయం పిరం అయిపోవడం, చివరికి పంటి వైద్యం స్వంతంగా చేసుకునే పరిస్థితి, దాని వల్ల మరింత ఇబ్బందులు,ఇటీవల ఒక పంటి దవఖానా ప్రారంభం అయితే ఎంత భారీ క్యూ లైన్ అంటే,దానిని అదుపులో పెట్టడానికి పోలీసు లు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.బ్రిటన్ లో ప్రజల జీవన ప్రమాణాలు పడి పోయాయి అంటున్నారు. ఇవన్నీ సునాక్ ప్రభుత్వం ఓటమికి కారణం అయ్యాయి.పంటి నొప్పి సమస్య ఇక్కడ ఎంత అయ్యిందంటే, స్వంతంగా పంటిని పీక్కోడానికి కిట్లు అమ్ముడు మొదలు పెట్టారు. అందుకే భారత్ నుంచి ఎవరైనా లండన్ వెళ్లే వాళ్ళు, మంచి దంతు మంజన్ వెంట తీసుకెళ్లుతే మంచిది. ఉద్యోగాల సంక్షోభం ఇప్పుడు బ్రిటన్ లో ఎక్కువ ఉన్నది అంటున్నారు. అందుకే మనవాళ్ళు వెళ్లే ముందు కొంత జాగ్రత్త పడితే మంచిదే!

28 మంది మనోళ్లే!

కంజర్వేటివ్ పార్టీ ఓడినా మాజీ ప్రధాని సునాక్ తో పాటు భారతీయ మూలాలు ఉన్న 28 మంది అక్కడ విజయం సాధించారు. అయితే బ్రిటన్ లో మాదిరే మన ఇండియా లోనూ నిరుద్యోగం, అధిక ధరలు తో పాటు అదనంగా పీఎం నరేంద్ర మోడీ మైనారిటీ ల మీద, ఇండియా కూటమి మీద మటన్, మచిలీ, అంటూ బర్రె, బంగారం, తాళిబొట్టు, లు లాక్కెలుతారని, ఇలా ఎన్నో అభ్యంతరకర వ్యాఖ్యలు తో పాటు పచ్చి అబద్దాలు ఎన్నికల్లో ప్రచారం చేయడం వెరసి 400 పార్ ఇండియా లో 240 కి నిలిచి పోగా, అటు బ్రిటన్ లో400 పార్ అంటూ 121 కే కంజర్వేటివ్ పార్టీ నిలిచి పోయే పరిస్థితి వచ్చింది.ఇది కొంత సిమిలర్ గా ఉంది కాబట్టి ప్రస్తావన చేయండం జరిగింది.అక్కడ పంటి నొప్పి ఎంత పని చేసిందో చూసాం!

ఇంకా అబద్దాలను నమ్ముదామా!

ఇక్కడ ఇంకా మనం హత్రస్ లో భోలే బాబా లాంటి దొంగల పాద ధూళి కోసం ఆగం ఆగం అవుతూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితి లో ఉన్నామంటే, ఇంకా ఒక దేశ ప్రధాని తన జన్మ మిగతా మనలాగా బయాలజికల్ కాదని, తనని ఈశ్వరుడు పంపాడని చెప్పుకుంటూ ఉంటే ఇంకా నమ్ముతున్నామా? అనిపిస్తుంది. ఇంకా మనలో చైతన్యం రాకుంటే, నిజం తెలుసుకోకుంటే,భోలే బాబా లాంటి మోసగాండ్లు చెప్పే దేవుడు తన తో మాట్లాడుతాడు, అనే మాటలు నమ్ముతూ పోతాము!బ్రిటన్ ఎన్నికల్లో గెలిచిన లేబర్ పార్టీ నుంచి ప్రధాని అయిన స్టార్మార్ కూడ భారీ హామీలే ఇచ్చారు!గతంలో మాజీ పీఎం సునాక్ ఇచ్చిన హామీల మాదిరే, స్టార్మర్ హామీలు ఉంటాయా?అమలుకు ఏమి చేస్తారు, చూడాలి! ముందు బ్రిటన్ లో పెరిగిన పంటి నొప్పి మీద దృష్టి సారించడం తో పాటు ఇందనం, నీటి జాతీయకరణ మీద దృష్టి పెట్టాలని జనం కోరుతున్నారు.

వరంగల్ జైలు నిర్మాణం పనులు ప్రారంభించాలి

ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలు చేపడుతున్న సమయం లో ఇన్ని రోజులు వరంగల్ సిబ్బంది ని ఇతర జిల్లా లలో ఆటాచ్మెంట్ ద్వారా పంపినారు ప్రస్తుతం బదిలీలు సర్కార్ నిర్ణయం తో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ విధులు నిర్వహించాలో అర్థం కానీ పరిస్థితి కాబట్టి వరంగల్ జైలు నిర్మాణం అయితే దాదాపు వందల సంఖ్యలో సిబ్బంది ని అక్కడ నియమించవచ్చు కాబట్టి ప్రభుత్వం వెంటనే నూతన జైలు నిర్మాణం పనులు ప్రారంభం చేయాలి అప్పటి ప్రభుత్వం 317 జిఓ తెచ్చిన ప్రతి జిల్లాలో జైళ్లు అందుబాటులో లేవు కాబట్టి ఎందరో నాయకులు జిఓ మీద పోరాటం చేశారు కానీ ఇప్పటి ప్రభుత్వం ఆ జిఓ ని రద్దు చేసే ఆలోచన ఉన్నదా లేదా తెలియదు కాబట్టి జిఓ లో ఉద్యోగుల బదిలీలు జరిపినారు మళ్ళీ ఉద్యోగుల బదిలీలు అంటున్నారు కాబట్టి వరంగల్ స్థానిక ఉద్యోగుల ప్రయాణం ఎటు అనేది ప్రశ్న కాబట్టి త్వరగా వరంగల్ జైలు నిర్మాణం జరిగితే జిల్లా స్థాయిలో ఉన్న సిబ్బంది ఇతర జిల్లా కి పోయే అవసరం ఉండదు దయచేసి వరంగల్ నూతన జైలు నిర్మాణం పనులు వెంటనే ప్రారంభం చేయాలి.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన లో భాగంగా వరంగల్ జైలు కూల్చి హాస్పిటల్ నిర్మాణం చేపడుతున్న నిధులు మీద ఆసక్తికర అంశాలు మీద మాట్లాడటం జరిగింది నిధులు మీద కుడా కొన్ని విషయాలు మాట్లాడినారు మరియు స్థానిక నాయకులు అప్పటి ప్రతిపక్షం ఇప్పటి పాలక పక్షం లో ఉన్న చాలా వరకు నాయకులు వరంగల్ జైలు కూల్చివేత మీద పోరాటం చేసినవారే వరంగల్ ఖమ్మం చుట్టు పక్కన ఉన్న జిల్లాల ప్రజలకు అందుబాటులో ఉన్న జైలు ని కూల్చివేత మీద చాలా మంది నాయకులు మాట్లాడినారు అందులో ఇప్పటి సర్కార్ లో ఉన్న మహిళ మంత్రులు ఇంకా కొందరు మంత్రి స్థాయి లో ఉన్న వారు అప్పటి సర్కార్ మీద వరంగల్ జైలు కూల్చివేత తప్పని పోరాడినవారే కాబట్టి కూల్చివేత తర్వాత కుడా నూతన జైలు నిర్మాణం కోసం కుడా పోరాడిన వారే కాబట్టి ప్రస్తుతం ఉన్న సర్కార్ లో పని చేస్తున్న మంత్రులు ఎమ్మెల్యే ఎంపీ లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేసి వరంగల్ జైలు నిర్మాణం చేపట్టాలి.

అప్పటి సర్కార్ కూల్చివేత ఇప్పటి సర్కార్ నిర్మాణం చేయాలి

అప్పటి సర్కార్ చారిత్రాత్మకమైన ఓరుగల్లు జైలుని కూల్చి అదే స్థలంలో అప్పటి ప్రభుత్వం హాస్పిటల్ నిర్మాణం పనులు చేపట్టింది మరియు మమూనూరులో అంతకు రెట్టింపు స్థలాన్ని నూతన జైలు నిర్మాణం కోసం కేటాయించింది కానీ నిర్మాణానికి సంబంధించి పనులు ప్రారంభించలేదు. జైళ్ల శాఖ అధికారులు కూడా ప్రజలకు ఉపయోగమవుతుంది అని వరంగల్ జైలు స్థలం హాస్పిటల్‌కి ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరం లేకుండా ఒప్పుకున్నారు.. మరియు జైళ్ల శాఖ అధికారులు నూతన జైలు ఆధునాతన జైలు నిర్మాణం ప్రభుత్వం నిర్మిస్తుంది అనే నమ్మకంతోనే ఎలాంటి అభ్యంతరం చెప్పకుండానే గత ప్రభుత్వానికి ఆరోగ్య శాఖకు స్థలాన్ని ఇచ్చారు. కానీ హాస్పిటల్ నిర్మాణం పూర్తి కావాల్సి వచ్చిన కానీ నూతన జైలు నిర్మాణం కోసం ముగ్గు కూడా పోసి పని ప్రారంభించలేరు ఎంతో చారిత్రాత్మక జైలుని కూల్చిన ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు కాబట్టి నమ్మకంతో జైళ్ల శాఖ ఉద్యోగుల కష్టాలు ఖైదీల సంక్షేమం కోసం జైలు నిర్మాణం చేపట్టాలి.. గత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం వరంగల్ శివారు మమునూరులో కేంద్రకారగారం ఏర్పాటు చేయాలి అందుకుగాను గత ప్రభుత్వం పోలీస్ బెటాలియన్ పరిధిలో జైళ్ళ శాఖకి 101 ఎకరాలు కేటాయించింది..

అక్కడ ఆధునాతన కేంద్ర కారగారం నిర్మాణం పనులు ఇప్పటి ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలి. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కోసం దాదాపు 135 సంవత్సరాల చరిత్ర కలిగిన వరంగల్ జైలుని కూల్చినారు.. హాస్పిటల్ నిర్మాణం పూర్తి కవస్తుంది కానీ నూతన జైలు నిర్మాణం కోసం శంకుస్థాపన కూడా చేయలేదు. స్వాతంత్ర పోరాటం ఎమర్జెన్సీ తెలంగాణ తొలి మలిదశ ఉద్యమాలు ఇలా ఎన్నో తరాలకు ఉద్యమ పాఠాలు నేర్పిన కారాగారం వరంగల్ జైలు.. అప్పటి రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ గారికి గత ప్రభుత్వం 250 కోట్ల అంచనా తో వరంగల్ శివారులో 250 కోట్ల అంచనా వ్యయంతో అత్యధిక సౌకర్యాలతో వరంగల్ కొత్త సెంట్రల్ జైలును నిర్మిస్తామని హామీ ఇచ్చి ప్రకటన చేసిన ఇన్ని రోజులు గడిచిన కానీ ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం కేటాయించలేదు నూతన జైలు కి ముగ్గు కూడా పోయలేదు అన్ని రంగాల అభివృద్ధి సౌకర్యలు దృష్టిలో ఉంచుకొని ఇప్పటి ప్రభుత్వం నూతన జైలు నిర్మాణం చేపట్టాలి..

ఉమ్మడి వరంగల్ జిల్లా ఖైదీల సంక్షేమం అవసరం..

వరంగల్ జైలు కూల్చి వేసినప్పుడు దాదాపు 970 మంది ఖైదీలను ఇతర జైలులకు తరలించారు వారికి ములఖత్ మరియు కోర్టులోకి వెళ్లే సౌకర్యానికి ఇబ్బందులు వారి కుటుంబాలు మరియు వారు జైలు కూల్చిన సంఘటనను చూసి ఎంతో ఎక్కి ఎక్కి ఏడ్చినారు వరంగల్ జిల్లా ప్రజలు మూలఖత్ కి వెళ్ళాలి అంటే ఇతర జిల్లాలు హైదరాబాద్ కి పోవడం ఇబ్బందికరంగా మారింది వారిని ఎక్కువగా కలవడానికి అవకాశం లేకుండా పోయింది అందుకే వరంగల్ జైలు కూల్చినప్పుడు ఖైదీలతో పాటు వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆవేదన చెందారు ఎంతో మనోవేదనకు గురయ్యారు వరంగల్ లాంటి పెద్ద నగరంలో జైలు లేకపోవడం చాలా ఇబ్బందికరంగా మారింది ఖైదీలని కలవడానికి వారి కుటుంబ సభ్యులకు వారానికి రెండుసార్లు మూలఖత్ ఉంటుంది కాబట్టి వరంగల్ జైలు కూల్చిన తర్వాత నిజామాబాద్ హైదరాబాద్ అదిలాబాద్ వంటి జైలుకు ఇక్కడ ప్రజలు ప్రయాణం చేసి ములకత్ కి పొతే వీరు పోయేసరికి సమయం అయిపోవడం మహిళలు ఒంటరిగా ప్రయాణం చేసి వారి కుటుంబ పెద్దని కలిసి రావడం ఇబ్బందికరం అవుతుంది ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి కొందరు అయితే దూర ప్రాంతానికి వెళ్లలేక మూలఖత్ కాలేకపోవడం జరుగుతుంది ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన జైలు నిర్మాణం చేపట్టాలి..

పోలీస్ సిబ్బందికి ఎస్కార్ట్, రిమాండ్‌కు ఇబ్బందులు

కోర్టు రిమాండ్ విధించిన వారిని రిమాండ్ చేసే క్రమంలో వరంగల్ నుండి హైదరాబాద్ మరియు ఇంకా దూర ప్రాంత జైలుకు తరలించడం పోలీస్ సిబ్బందికి ఇబ్బందికరంగా మారింది ప్రత్యేక వాహనంతో వెళ్తే డీజిల్ పెట్రోల్ ఖర్చులు అదనపు భారం ప్రయాణం ఇబ్బంది డ్యూటీలు ఇబ్బందికరంగా మారినాయి వరంగల్ జైలు ఉంటే అన్నిటికీ అనుకూలంగా ఉండేది అతిపెద్ద నగరంలో జైలు నిర్మాణం అత్యవసరమని ఆవేదన చెందుతున్నారు.. వరంగల్ జైలు కూల్చినప్పుడు దాదాపు 267 మంది ఉద్యోగులు పనిచేసేవారు ఇంకా ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కూడా ఉన్నారు ఎంతోమందికి ఉపాధి కల్పించిన జైలు ప్రభుత్వ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు కలిపి దాదాపు 1000 మంది అప్పుడు జైలు కూల్చినప్పుడు తమలో తను కుమిలిపోయి ఏడ్చినారు వారికి జైలుకు ఎంతో అనుబంధం ఉంది.. ఎక్కడి నుండో వచ్చిన వారు మరియు వరంగల్ స్థానిక ఉద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా పైసా పైసా కూడా పెట్టి సొంత ఇంటి నిర్మాణం కూడా కొందరు ఉద్యోగులు చేసుకున్నారు పిల్లల చదువులు అన్ని స్థానికంగా వసతులు ఏర్పాటు చేసుకొని ఎంతో మంచిగ జీవిస్తున్న క్రమంలో ఒక్కసారిగా జైలు కూల్చివేసి దూర ప్రాంతాలకు పంపి వేసినారు .. చాలాకాలంగా ఎన్నో సంవత్సరాలు నుండి పనిచేసిన సిబ్బంది తమలో తను కుమిలిపోయి కొందరు అయితే రిటైర్మెంట్ అయ్యే సమయంలో దగ్గర ఉన్న ఉద్యోగులు ఈ సంఘటనతో ఏడాది కూడా ఇతర జైల్లో పనిచేయలేక కుటుంబం ని వదిలి వెళ్లి ఉండలేక కొంతమంది సిబ్బంది అనారోగ్యానికి గురయ్యారు.. మరియు కొందరు ఉద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా వరంగల్ జైల్లో పనిచేసిన సిబ్బంది మనోవేదనతో ఒకరిద్దరు కూడా మరణించారు.. సిబ్బంది కుటుంబ సభ్యులు కూడా పుట్టిన జిల్లాని వదిలి వెళ్ళలేక మనోవేదనకు గురి అయిన సంఘటనలు కూడ ఉన్నవి ఎంతోమందికి ఇబ్బందికరంగా మారిన అందరిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి ప్రభుత్వం దయచేసి వరంగల్ నూతన జైలు నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలి..

చంచల్ గూడ జైలు తరలింపు..

ప్రస్తుతం ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంచల్ గూడ జైలు ని కుడా భవిష్యత్తు లో తరలిస్తాం అని ప్రకటన చేశారు కాబట్టి భవిష్యత్తు లో దానిని కుడా తరలించే ఆలోచన ఉంది కాబట్టి అన్ని వసతులు ఉన్న జైళ్లు తరలిస్తే భవిష్యత్తు లో జైళ్ల శాఖ కి భారీ నష్టం అందుకే వరంగల్ జైలు నిర్మాణం కోసం సర్కార్ ఆలోచన చేసి పనులు వెంటనే ప్రారంభం చేయాలి మారుతున్న సమాజాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యాధునిక జైళ్లు నిర్మాణం అవసరం అ విదంగా తెలంగాణ సర్కార్ ఆలోచన చేసి వెంటనే వరంగల్ జైలు నిర్మాణం పనులు ప్రారంభం చేయాలి..

వరంగల్ జైలు కోసం అప్పుడు కొట్లాడిన నేతలు కొందరు ఇప్పుడు రాష్ట్ర మంత్రులు..అప్పటి ప్రభుత్వం వరంగల్ జైలు కూల్చినప్పుడు వద్దని పోరాడిన నేతలు ప్రస్తుత ప్రభుత్వం లో కీలక మంత్రి పదవుల్లో వున్నారు కాబట్టి ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి లో భాగంగా అన్ని జిల్లా నాయకులు మంత్రులు ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లు గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి సమస్యను తీసుకువెళ్లి వరంగల్ జైలు నిర్మాణం పనులు చేపట్టాలి. అభివృద్ధి లో భాగంగా వరంగల్ లో నూతన జైలు అవసరం అసెంబ్లీ లో కుడా వరంగల్ జైలు గురించి చర్చ కు వచ్చింది ప్రస్తుతం ఉన్న ప్రజా ప్రతినిధులు వరంగల్ జైలు నిర్మాణం కోసం ఆలోచన చేయాలి వెంటనే వరంగల్ జైలు నిర్మాణం పనులు ప్రారంభం చేయాలి..

ముచ్కుర్ సుమన్ గౌడ్
సామాజిక కార్యకర్త

పాద ధూళి కోసమా ఈ ప్రజాస్వామ్యం?

ప్రజలు ఇంకా ఒక బాబా పాదాల ధూళికోసం ఇంత ఎక్కువ సంఖ్యలో, ఇంత పిచ్చిగా ఉన్నారూ అంటే మన నాయకులు ప్రజలకు మౌళిక సదుపాయాలు ఇవ్వడం అనే మాట పక్కకు తోసేసి ప్రజల్ని ఇంకా మౌఢ్యంలోనే ఉంచారన్నమాట. దశాబ్దాలు గడిచిపోయాయి. అదేదో స్వాతంత్రం సంపాదించామని, ఉత్తర ప్రదేశ్ లోని హత్రాస్ జిల్లాలోని రతిబాన్ పూర్ లో జూలై 2 లో ఒక ప్రవచనకారుడు భోలేబాబా ఉపన్యాసం వినడానికి రెండు లక్షలకు పైగా ప్రజలు హాజరయ్యారు. ప్రవచనం తర్వాత ఆయన తన కారు దగ్గరకు వెళ్తూ ఉంటే ఆయన పాదదూళి కోసం తొక్కిసలాట ఆరంభమయింది. ఆయన సేవకులు వారిని తోస్తుంటే, పక్కనే ఉన్న మైదానంలోకి ప్రజలు పరుగులు తీశారు. ఆ మైదానం మీద పడిపోయారు. లేవడానికి ప్రయత్నం చేస్తున్నంతలో వారి వెనుక ఉన్న భక్తులు తొక్కేస్తూ పోయారు. అత్యంత పెద్ద ప్రజాస్వామ్యం అని గుండెలు సాగదిసే నాయకులు ఇప్పుడేమంటారు?

జూలై 4 లో టెలిగ్రాఫ్ పత్రిక ఇలాంటి సంఘటనల గురించి చాలా వివరాలను అందించింది. జనవరి 22 లో జమ్మూ కశ్మీర్ లోని వైష్ణో దేవి ఆలయంలో విపరీతమైన రద్దీ వల్ల 12 మంది చనిపోయారు. 2011 నవంబర్ లో హరిద్వార్ లోని హర్ కి పౌరి ఘాట్ లో యజ్ఞం వల్ల వచ్చిన విపరీతమైన పొగ వల్ల ఊపిరి సమస్యలు ఎదుర్కున్నారు. తొక్కిసలాట ఆరంభం అయింది. 20 మంది చనిపోయారు. ఆగస్ట్ 2003 లో మహారాష్ట్ర లోని నాశిక్ లో కుంబ్ మేళా సమయంలో ఒక సాధు వెండి నాణేలను నదిలోకి విసిరాడు. అవి సేకరించడానికి భక్తులు నదిలోకి దూకారు. 39 మంది చనిపోయారు. వందమంది గాయపడ్డారు. జనవరి 2005 లో మహారాష్ట్ర లోని సతారా లో మందర్ దేవి ఆలయంలో కొబ్బరికాయల నుంచి వచ్చిన నీటిని అక్కడ వెయ్యడం ద్వారా భక్తులు జారి పడ్డారు, అగ్గి మంట ఆరంభం అయింది. గ్యాస్ సిలిందర్ లు బద్దలయ్యాయి. 340 మంది చనిపోయారు. ఎంతోమంది గాయపడ్డారు. 2008 సెప్టెంబర్ లో జోద్ పూర్ లో ఒక ఆలయంలోని మరో సంఘటనలో 250 మంది చనిపోయారు. జూలై 2015 లో గోదావరి పుష్కరాల్లో 27 మంది చనిపోయారు. ప్రజలు ఇంకా ఎవరో పాద ధూళి కోసం వేచి చూస్తున్నారు అంటే ఎంత దయనీయమైన పరిస్థితుల్లో ప్రజల్ని ఈ నాయకులు ముంచేసారు. ప్రజలకున్న సమస్యల పరిష్కారం ప్రజాస్వామ్యం, ప్రభుత్వం తీరుస్తుంది. అంతేగాని బాబాల పాదాలు, వాటి ధూళి కాదు. ఇది ఎప్పుడో గత కాలంలో ప్రజల్లో ఉన్న మౌఢ్యం. ఇప్పటికీ అలానే ఆ స్థితిలోనే ప్రజలకు ఉంచేశారు. వేలకొలది, లక్షల కొలది ప్రజలు ఒక బాబా ప్రవచనాలు వినడానికి రావడం, బాబా నడుస్తుంటే ఆ ధూళి వల్ల తమకేదో మేలు జరుగుతుందని భావించడం,ఆ ధూళి కోసం పరుగులు తీయడం ఎంత బాధాకరం? ఇది ఒకరో, ఇద్దరో ముగ్గురో విడివిడిగా చేయడం లేదు. ఒక సమూహం వేల సంఖ్యలో, లక్షల సంఖ్యలో ఇలా అంధకారంలో మౌఢ్యం లో పడి ఉండడం, దాన్ని అలానే కొనసాగించనివ్వడం ఇది ప్రభుత్వాల వైఫల్యం కాదా?

ప్రజల వ్యక్తిగత నిర్ణయాలు మాత్రమే ఇవి కావు కదా. ఇది ఒక సంస్థాగతమైన వైఫల్యం కాదా? లక్షలాది ప్రజలు ఏవో ప్రవచనాలు వినడానికి వెళ్ళడం, పాద ధూళి కోసం తొక్కిసలాట, ఆ ప్రజల్లో వందమందికంటే ఎక్కువ ప్రాణాలు కోల్పోవడం, ఆ వందమందికి సంబంధించిన కుటుంబ సభ్యులు మరో 500 మందిని కష్టాల్లో, కన్నీళ్ళలో పెట్టడం ఇదంతా కూడా వ్యక్తిగతమే కాదు కదా. సమాజం, ప్రభుత్వం, మొత్తం ప్రభుత్వ యంత్రాంగం దీనికి బాధ్యత వహించదా? కొన్ని దశాబ్దాలుగా రచయితలు, కవులు, మేధావులు, స్వాతంత్ర యోధులు, ప్రజలు ఒక సామ్రాజ్యవాద దేశంతో నిరంతరం పోరాడారు? ప్రాణాలు అర్పించారు. ఈ మౌఢ్యం కోసమా? ప్రజలకు నేడు విద్య కావాలి. వైద్యం కావాలి. ఎక్కడెక్కడో మెడికల్ పాలిసీల వ్యాపారం కాదు. అనారోగ్యం వచ్చిన భారతీయుడికి సరైన వైద్య సౌకర్యం అందించడం ప్రభుత్వాల బాధ్యత. అస్థిరతతో కూడిన సమాజాన్ని స్థిరత్వం చేయడం ప్రభుత్వం బాధ్యత. ప్రభుత్వం ఎక్కడైతే విఫలమవుతుందో, మౌళిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం ఎక్కడైతే విఫలమవుతుందో అక్కడే ప్రజలు ఇలాంటి బాబాల వెనుక పడతారు . తమ సమస్యలకు పరిష్కారం ఈ బాబాల కాలి ధూళిలో ఉందని అమాయకంగా నమ్ముతారు. ప్రభుత్వాలు ప్రజలకు సరైన విద్యను అందించాలి. విద్యా వ్యవస్థ, వైద్య వ్యవస్థ మరింత బాగా అభివృద్ధి చేయాలి. సోషలిస్టు వ్యవస్థలు పక్కన పెడదాం. కనీసం బ్రిటన్ అందించగలిగే జాతీయ ఆరోగ్య సేవలు కూడా భారతదేశం అందించలేకపోతోంది. ఎన్నెన్నో మెడిక్లయిమ్ కంపెనీలు వేలకోట్ల వ్యాపారం చేసుకుంటున్నాయి. కనీసం విద్యా విధానంలో జపాన్ కి ఉన్న నిబద్ధత కూడా మన నాయకులకు లేదు.

మౌఢ్యం వ్యక్తిగతం కాదు. ఇది సామాజికం. అసలు ఇలాంటి బాబాలే లేని సామాజిక వ్యవస్థ ప్రజలకు కావాల్సింది. ఎండల్లో నిల్చొని ఓట్లు వేసే సాధారణ ప్రజలు మరీ ఇంత దారుణమైన పరిస్థితిలో ఉండకూడదు. ప్రాణాలు విలువైనవి మంత్రులవే కాదు. ప్రతి భారతీయుడి ప్రాణం కూడా విలువైనదే. ఉత్తర్ ప్రదేశ్ ఆసుపత్రులు ఎంత దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నాయో డా. కఫీల్ ఖాన్ రచన చదివితే తెలుస్తుంది. వ్యవస్థ వైఫల్యాల మీద మనిషిగా స్పందించి ప్రశ్నించే ఇలాంటి కఫీల్ ఖాన్ లు జైల్లో జీవితం గడుపుతారు. ప్రజల్ని మభ్యపెట్టే ఇలాంటి దొంగ బాబాలు హాయిగా సభ్య సమాజంలో తిరుగుతారు. రాజకీయ నాయకులను తమ వెనక తిప్పించుకుంటారు. నాయకులకు కూడా ఇలాంటి అనుకూలమైన పరిస్థితి ఉండాలి. ప్రశ్నించే పౌరులు ఉండకూడదు. పౌరులు తమ సమస్యలకు ప

రాజకీయంగా మారిన జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం

ప్రజా సమస్యల కంటే పార్టీ నినాదాలకే కార్పొరేటర్ల ప్రాధాన్యత

- **ప్లకార్డ్స్ పట్టుకొని మేయర్ పోడియం వద్దకు దూసుకుపోయి నినాదాలు చేసిన కార్పొరేటర్లు**
- **నాలుగు సార్లు వాయిదా పడ్డ సమావేశం**

హైదరాబాద్ సిటీ, జూలై 06 (జనంసాక్షి):

ప్రజా సమస్యలపై కాకుండా పార్టీ నినాదాలకు ప్రాధాన్యతనిస్తూ కార్పొరేటర్లు మేయర్ పోడియంపైకి దూసుకెళ్లడంతో శనివారం జరిగిన జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో గందరగోళం నెలకొంది. కీలకమైన అంశాలను ప్రస్తావిస్తూ, కొత్త సాంకేతికతలు, సహకార ప్రయత్నాలను ప్రదర్శించాలని భావించిన సమావేశం ఒక్క ప్రశ్న కూడా లేవనెత్తకుండానే వాయిదా పడింది.బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్ల మధ్య మాటల యుద్ధం, ప్లకార్డ్ లు, నినాదాలతో హోరాహోరీగా సాగిన జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో రాజకీయ రగడ చోటుచేసుకుంది. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన సమావేశం ఫిరాయింపులు, ఆరోపణలకు వేదికగా మారింది. బీజేపీ కార్పొరేటర్లు నల్ల కండువాలు ధరించగా, బీఆర్ఎస్ కార్పొరేటర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి వచ్చారు. మేయర్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడిందని, ఇది దొంగల రాజ్యం అంటూ బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆరోపించారు. ట్యాక్స్ వసూల్, అభివృద్ధి నిల్ అంటూ బీజేపీ నిరసన వ్యక్తం చేసింది. గత రెండేళ్లలో సాధించింది ఏమి లేదని, 6 నెలల నుండి సభ జరగలేదని,బీసీ మహిళ మీద ఇలా మాట్లాడకూడదని మేయర్ తన బాధ వ్యక్తం చేశారు. శనివారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కార్పొరేషన్ 9వ సాధారణ సమావేశం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంలో అధికారులకు ప్రజా ప్రతినిధులు పూర్తి సహకారాన్ని అందించాలన్నారు. మేయర్ సభ ప్రారంభ ఉపన్యాసం మొదలు పెట్టగానే టిఆర్ఎస్, బిజెపి కార్పొరేటర్లు ప్లకార్డ్స్ పట్టుకుని పోడియం వైపుకు తీసుకుపోయి ప్రసంగించకుండా నినాదాలు చేస్తూ అడ్డుపడ్డారు. దాంతో మేయర్ 15 నిమిషాల పాటు సభను వాయిదా వేశారు. వాయిదా వేసిన తిరిగి సభ ప్రారంభ అయిన తర్వాత ఇటీవల మరణించిన ప్రజా ప్రతినిధులు లాస్య నందిత, కార్పొరేటర్ సబీనా బేగం, రాజ్యసభ సభ్యుడు డి శ్రీనివాస్‌లకు సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.

కొత్త అధికారుల టీం తమ ముందున్న ఛాలెంజ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉంది జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాటా

జిహెచ్ఎంసి కొత్త టీం అందరికీ జిహెచ్ఎంసిలో గల ప్రాబ్లమ్స్ అవగాహన వచ్చిందని, సమస్యల పరిష్కారం పై దృష్టి సారించామన్నారు. కొత్త టీం అందరూ తమ ముందున్న ఛాలెంజ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. రేపటి నుండి బోనాలు ప్రారంభమవుతున్నాయని, బోనాలు, మొహరం తదితర పండుగలు సాఫీగా జరిగేలా ముందస్తు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేస్తున్నామన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున నగరంలో ఎదు రయ్యే పలు సమస్యలను పరిష్కరించే విధంగా పూర్తి సంసిద్ధంగా ఉన్నామన్నారు. ఈవిడి యం కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. మాన్సూన్ సీజన్‌లో డీ సిలిటింగ్, వాటర్ లాగింగ్ కాకుండా తమ బృందా లు అన్నివేళలా క్షేత్ర పరిధిలో ఉంటా యని, ట్రాఫిక్ సజావుగా వెళ్లే విధంగా ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. అదేవిధంగా నాళాలు, లేక్స్, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా రక్షించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, శాసనసభ్యులు, జూబ్లీహిల్స్, అంభ ర్ పేట్, ముషీరాబాద్, సనత్ నగర్, ఖుత్బుల్ల పూర్, ఉప్పల్, మల్కాజి గిరి, ఏంఎల్‌సిలు మహమూద్ అలి, సురభి వాణి దేవి, ఏంఐఎం, ఎంఎల్, సి రహ్మత్ అలి బిగ్, జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ్ చౌహాన్, ఉపేందర్ రెడ్డి, రవి కిరణ్, అడిషనల్ కమిషనర్ స్నేహ శబరిష్, కే శ్రీవాస్తవ, శివకుమార్ నాయుడు, గీత రాధిక, పంకజ, ఈఎన్‌సి జియా ఉద్దీన్, సిఈ దేవానంద్, సిసిపి రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్

కుత్బుల్లాపూర్ జూలై 6 (జనం సాక్షి)

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్‌లో సిసి రోడ్డు పనులను శనివారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడానికి తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మంచినీటి వసతి తదితర మౌలిక అవసరాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పల్లా వెంకటరెడ్డి, పల్లె దత్తాత్రేయ, అంజయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి శంకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గణేష్, కోశాధికారి ప్రసాద్, పరమేష్, సంగమేష్, శివకుమార్, రమేష్, వెంకటస్వామి, శ్రీనివాస్ రెడ్డి, పాపిరెడ్డి, రామస్వామి, శేఖర్, కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన గద్వాల ఎమ్మెల్యే

గద్వాల నడిగడ్డ, జూలై 6 (జనం సాక్షి)

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం టిఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శనివారం కాంగ్రెస్‌లో చేరారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి ఇంట్లో బండ కృష్ణమోహన్ రెడ్డి టిఆర్ఎస్ వదిలి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో గద్వాల కృష్ణమోహన్ రెడ్డి ఇంటి ముందర అతని అనుచరులు కృష్ణమోహన్ రెడ్డి జిందాబాద్ అంటూ అతని నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేస్తూ ఆనంద ఉత్సవంతో కేకలు పెడుతూ తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు.

సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందించాలి

డీఈఓ రేణుకదేవి

మర్పల్లి జూలై 06 (జనంసాక్షి)

సర్కారు బడుల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్యను అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి(డీఈఓ) అన్నారు. శనివారం మర్పల్లి మండలం పరిధిలోని బూచన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో కలిసి ఇన్స్పెక్టర్ ఓరియంటేషన్ ప్రోగ్రాంను వీక్షించారు. అనంతరం మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థినిలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. వాళ్లకు పంపిణీ చేసిన యూనిఫామ్ టెక్స్ట్ బుక్స్, వర్క్ బుక్స్ పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు. వంట గదిని పరిశీలించి విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించండి..!

మంత్రి శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే అరికెపూడి వినతి

శేరిలింగంపల్లి, జూలై 06 (జనంసాక్షి):

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గత కొంతకాలంగా నెలకొన్న సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల విషయంలో తగిన చర్యలు చేపట్టాల్సిందిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసి నివేదించారు. ఈ క్రమంలో శనివారం శేరిలింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆయా నియోజకవర్గాల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ పలువురు ఎమ్మెల్యేలు ఒక బృందంగా తరలి వెళ్లి డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ రాష్ట్ర సచివాలయంలో రంగారెడ్డి జిల్లా ఇంచార్జి, ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి అభివృద్ధి పనులకై నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగిందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని, వర్షాలవల్ల దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించాలని, ముంపు ప్రాంతాలను దృష్టి లో పెట్టుకొని ప్రథమ ప్రాధాన్యతగా పనులను

చేపట్టాలని మంత్రికి వివరించడం జరిగిందన్నారు. అభివృద్ధి విషయంలో రాజీపడకుండా నిధులు ఎక్కువ మొత్తంలో మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే గాంధీ కోరినట్టు తెలిపారు. పార్టీలకతీతంగా, వ్యక్తులకతీతంగా వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని పనిచేస్తే ప్రజా సమస్యలు తగ్గి మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయని, డిపార్ట్మెంట్ల మధ్య సమన్వయ లోపంవల్ల పనులు సరిగ్గా జరుగట్లేదని ఎమ్మెల్యే మినిస్టర్‌కు నివేదించడం జరిగిందన్నారు. అధికారుల సమన్వయలోపంవల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, అన్ని విభాగాల అధికారులతో ఒక సమన్వయ సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీ మంత్రిని కోరడంజరిగిందన్నారు. చెరువుల అభివృద్ధి, పార్కుల అభివృద్ధి, డ్రైనేజి, సీసీ రోడ్ల వంటి మౌలిక వసతుల కల్పన కై దృష్టి పెట్టాలని, అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని, అసంపూర్తిగా మిగిలోపోయిన చెరువుల సుందరీకరణ పనులు వేగవంతం చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కోరినట్టు తెలిపారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని హామీనిచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిధుల మంజూరుకై త్వరలోనే అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేస్తామని, రాజకీయలకు అతీతంగ అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి తోడ్పాటున అందిస్తామని మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే అరికెపూడి పేర్కొన్నారు.

కాంగ్రెస్, బిఆర్ఎస్ దొందూ..దొందె

కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి

ఎల్బీనగర్, జులై 6 (జనం సాక్షి)

బిఆర్ఎస్ ప్రభుత్వామే అధ్వానమంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మరి అంతకన్నా అధ్వానంగా తయారైందని హయత్ నగర్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. శనివారం జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు ప్రజా సమస్యను తెలియజేస్తూ నల్ల కండువాలు ధరించి జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వాలు దొందు దొందె అని రెండు ప్రభుత్వాలు కాలయాపన తప్ప ప్రజా సమస్యల

గురించి చేసిందేమీ లేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాలయాపన తప్ప ప్రజా సమస్యల గురించి ఏనాడు ఆలోచించలేదని. ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 6 నెలలు గడుస్తున్నా గాని కనీసం ఒక కొత్త స్ట్రీట్ లైట్ కూడా ఇవ్వలేదని. అభివృద్ధి విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వామే అధ్వానమంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మరి అధ్వానంగా తయారైందని వారు తెలిపారు. వర్షాకాలంలో డ్రైనేజీ మాన్ హోల్స్ పొంగి ప్రజలు అనారోగ్య బారిన పడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇంతవరకు ఏలాంటి సహాయ సహకారాలు అందలేదని, చెరువులు పూర్తిగా గుర్రపుడెక్కతో నిండి దుర్వాసన వస్తుంటే కనీసం పిచికారి కూడా చేయించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. జిహెచ్ఎం కౌన్సిల్ సమావేశానిలో స్టాండింగ్ కమిటీలు ఏర్పాటు చేసినప్పటికీ ఏనాడు భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్ల అభిప్రాయం స్వీకరించలేదని, కేవలం ఎంఐఎం, బిఆర్ఎస్ కాంగ్రెస్, కార్పొరేటర్లు ఉన్నాచోటే ప్రజా సమస్యలు స్వీకరిస్తున్నారని ఆరోపించారు.

ఉన్నత విద్యలో విద్యార్థులకు న్యాక్ ఎంతో అవసరం

జేబీఆర్ ఆర్కిటెక్చర్ ప్రొఫెసర్ గాయత్రి జోగినేపల్లి

మొయినాబాద్ జూలై 06 (జనంసాక్షి):

ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు న్యాక్ ఎంతో ఉపయోగపడుతుందని న్యాక్ తోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జేబీఆర్ ఆర్కిటెక్చర్ ప్రొఫెసర్ గాయత్రి జోగినేపల్లి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అమలాపురం చౌరస్తాలో గల జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాలలో న్యాక్ అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ గాయత్రి మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఉమ్మడి రాష్ట్రాలలో జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాలకు ఏ గ్రేట్ రావడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ ఉమ్మడి రాష్ట్రాలలో 471 ఆర్కిటెక్చర్ కళాశాలలో ఉన్నప్పటికీ 33 కళాశాలలకే న్నాక్ లభించిందని సూచించారు. ఇందులో ఏ గ్రేడ్ జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాలకే రావడం ఎంతో సంతోషంగా ఉందని గర్వకారంగా ఉందని అన్నారు. ఈ న్యాక్‌తో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అందులో భాగంగా రీసెర్చ్ అకాడమిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్లేస్మెంట్స్ మెరుగైనర్ లభిస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో

కళాశాల చైర్పర్సన్ వంశీధర్ ప్రిన్సిపల్ జెబిఆర్ఈసి డాక్టర్ వెంకట రమణారెడ్డి, జేబీఆర్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ శర్మ, డాక్టర్ వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సునీల్ కుమార్, హెచ్ఓడి ప్రొఫెసర్ స్రవంతి, న్యాక్ కోఆర్డినేటర్ అసోసియేట్ మౌనిక యాదవ్, ఐక్యూ సి హెడ్ ప్రొఫెసర్, ఇతర కళాశాలల ప్రిన్సిపాల్లు శ్రీనివాసరావు, సుమజ్ఞ పట్నాయక్, డాక్టర్ జెవిసి శర్మ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ భూసేకరణకు చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్-చించోలి నేషనల్ హైవే 167 ఎన్ పనులను మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శనివారం పరిశీలించారు. మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ నుండి వికారాబాద్ జిల్లా దుగ్యాల గేట్ వరకు 60 కిలోమీటర్ల మేర ప్యాకేజీ 1పనులలో 40 కిలోమీటర్ల మేర పనులు పూర్తి చేశారు. జిల్లాలోని భూత్పూర్ నుండి మొదలైన పనులు జిల్లాలో గండేడ్ మండలం జానంపల్లి వరకు 47 కిలోమీటర్లు జిల్లాలో పనులు జరుగుతున్నవి. జిల్లా కలెక్టర్ జిల్లాలో భూత్పూర్‌లో ప్రారంభం నుండి హన్వాడ వరకు పనులు పరిశీలించి పెండింగ్ భూసేకరణ పనులపై చర్చించారు. భూత్పూర్ సమీపంలో ఉన్న సాగు నీటి చెరువు నేషనల్ హైవే నిర్మాణంలో చెరువు కట్ట దెబ్బ తినకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణంకు అంచనాలు రూపొందించి సమర్పించాలని, సాగునీటి శాఖ అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్ పట్టణం లో నెక్సస్ షో రూం నుండి మహబూబ్ నగర్ చించోలి బై పాస్ అలైన్మెంట్ పాలమూరు యూనివర్సిటీ, వెటర్నరీ కాలేజి, డంపింగ్ యార్డ్, చిన్నదార్ పల్లి గోదాం, హన్వాడ వరకు పనులను కలెక్టర్ పరిశీలించారు. డంపింగ్ యార్డ్ తరలింపు పై అధికారులతో చర్చించి త్వరగా వేరే ప్రాంతానికి తరలించాలని మున్సిపల్ అధికారులను ఆమె ఆదేశించిచారు. చిన్నదార్ పల్లి వద్ద అటవీ భూములకు సంబంధించి అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలని కోరడం జరిగిందని, త్వరగా అనుమతుల కోసం ఉన్నతాధికారులతో చర్చించి క్లియర్ చేయాలని సూచించారు. పెండింగ్ భూసేకరణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. కలెక్టర్ వెంట నేషనల్ హైవే ఈఈఐ రమేష్, డిఈఈ ఎన్.రమేష్ బాబు, ప్రాజెక్ట్ ఇన్చార్జి సిబ్బంది తదితరులున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చైర్మన్ చంద్రారెడ్డి

కీసర, జులై 06 (జనంసాక్షి)

మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నానని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు చండిశ్వరి నగర్ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.37.70 లక్షలతో చేపట్టనున్న, డ్రైనేజ్ నిర్మాణ పనులు, రూ. 4.30 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు చైర్మన్ చంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ లోని అన్ని వార్డులోని అందరి సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, నాయకులు మోకు జగన్ మోహన్ రెడ్డి, కొమిరెల్లి సుధాకర్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రజాసేవకు పదవి విరమణ ఉండదు

దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ప్రజాసేవకు పదవీ విరమణ ఉండదని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగియడంతో మదనపురం మండల జడ్పిటిసి, ఎంపిటిసి, కోఆప్షన్ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం దంతనూరు గ్రామంలో ని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు ఎంతో సేవ చేశారని అన్నారు. పదవీకాలం ముగిసిన బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజాసేవలో ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు

- **మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి**
- **జెంటిల్ పేట గ్రామస్తుల ఆవేదన**

నవాబుపేట జూలై 6 (జనం సాక్షి)

వికారాబాద్ నియోజకవర్గంలోని నవాబుపేట మండలం జంక్షన్ పేట గ్రామంలో తాగునీటి వాటర్ ట్యాంకు పైకప్పు లేని కారణంగా పావురాలు పక్షులు పడి చనిపోతున్న అవే నీరు గ్రామస్తులకు తాగుతున్నారు. ఇలా ఎందుకని ప్రశ్నిస్తే ప్రత్యేక అధికారుల దగ్గర డబ్బులు లేవని మేమేమి చేయాలని ముక్కుసూటిగా సమాధానం ఇస్తున్నారు. ఒక అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే స్వగ్రామంలో ఇలా ఉంటే మారుమూల గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో స్పష్టంగా అర్థం అవుతుంది. అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఇష్టానుసారంగా వ్యవహరించడంతో ఇలాంటి పొరపాటు జరుగుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఏపీలో గాని బీఎల్పీఓ గాని గ్రామాన్ని సందర్శించి స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి బ్యూరో జులై 06 (జనంసాక్షి)

వనపర్తి జిల్లాలో పారిశ్రామిక రంగాలను నెలకొల్పడమే కాకుండా మహిళా సాధికారత కోసం మహిళా శక్తి పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునే విధంగా మహిళలను ప్రోత్సహించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మహిళా శక్తి పథకం అమలు విధి విధానాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ సెర్ప్ ద్వారా రాష్ట్రంలోని మహిళా సంఘాలకు సబ్సిడీపై రుణాలు ఇచ్చి మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు మహిళా శక్తి పథకం అమలు చేస్తుందన్నారు. వనపర్తి జిల్లాలో మహిళా సంఘాల సభ్యులను పారిశ్రామిక వెత్తకుంగా మార్చేందుకు దాదాపు రూ.327 కోట్లు కేటాయించిందని తెలిపారు. యూనిఫాం స్టిచింగ్, ఎంటర్ప్రైజ్ ఫైనాన్సింగ్, మైక్రో ఫుడ్ ఎంటర్ప్రైజేస్, కస్టమ్ హైరింగ్ సెంటర్, పాడీ పరిశ్రమ, పౌల్ట్రీ, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్లెట్స్, డైరీ పార్లర్, ఈవెంట్ మేనేజ్ మెంట్, క్యాంటీన్ సర్వీసెస్, మీసేవా సెంటర్, ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్ మెంట్, ద్వాక్రా మహిళా బజార్, సోలార్ పవర్ ప్లాంట్స్ తదితర 15 రకాల పరిశ్రమల ఏర్పాటుకు మహిళా సంఘాల సభ్యులకు అవకాశం కల్పించిందన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులకు ఈ పారిశ్రామిక రంగాల ఏర్పాటుపై అవగాహన కల్పించి అవసరమైతే శిక్షణ ఇచ్చి యూనిట్లు నెలకొల్పే విధంగా లైన్ డిపార్ట్ మెంట్ అధికారులు కృషి చేయాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవసరమైన పనిముట్లు, ఆధునిక యంత్రాల యూనిట్లు నెలకొల్పి అవసరమైన రైతులకు అద్దెకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మత్స్యకార శాఖ, పశు సంవర్ధక శాఖల అధికారులు జిల్లా గ్రామీణాభ్యిద్ధి శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. లబ్ధిదారులను గుర్తించి జిల్లాకు ఇచ్చిన అన్ని యూనిట్లను గ్రౌండింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండవ జత ఏకరూప దుస్తుల తయారీ వేగవంతం చేయాలని ఆగష్టు 10లోగా పూర్తి చేసి విద్యార్థులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామీణాభివృద్ధి శాఖ పిడిని ఆదేశించారు. పిడిడిఆర్డిఏ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కే వెంకటేశ్వర్ రెడ్డి, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో ఆంధ్ర నాయకుల పరోక్ష పాలనకు కుట్ర

- **కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి**
- **రాహుల్ మాటలకు విలువ లేదు**
- **మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

వనపర్తి, జూలై 06 (జనంసాక్షి):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడితో కలిసి తెలంగాణలో ఆంధ్ర నాయకుల పరోక్ష పాలనకు కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు. శనివారం తెలంగాణ భవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గౌరవ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 2014నుండి 2018వరకు అధికారంలో ఉన్నప్పుడు ఇరు రాష్ట్రాల విభజన చట్టాలలోని అంశాలు పరిష్కారానికి చొరవ చూపని చంద్రబాబు, నేడు శిష్యుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే విభజన అంశాలు గుర్తుకు వచ్చి

తెలంగాణ రావడం వెనుక కుట్ర వుందని, పరోక్షంగా తెలంగాణ పాలించడానికి వేస్తున్న అడుగులు అని అన్నారు. సమస్యల కోసం వస్తున్న చంద్రబాబుకు పెద్ద యెత్తున తోరణాలు ఫ్లెక్సీలు కట్టి స్వాగతం పలకడంతో మరోసారి తెలంగాణను కబలించడానికి అని అన్నారు. తెలంగాణ సమాజం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తున్నదని, కాంగ్రెస్ మ్యానిఫెస్టో విడుదల సందర్భంగా ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చెప్పినట్టుగా పార్టీ మారిన ఎంఎల్ ఎ లతో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ మాటలకు విలువ లేదని, అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇండ్లకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ అంశాలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీకి లేఖ రాశారు తెలంగాణ వ్యతిరేక శక్తులు ఏకమై బిఆర్ఎస్ అధినేత కె.సి.ఆర్ గుర్తులు చేరిపేయాలన్న కుట్ర జరుగుతుందన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పిహెచ్‌సికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శనివారం హన్వాడ మండలంలోని తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలు, కెజిబివి పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో ధరణి దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు. ఏంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రంను తనిఖీ చేశారు. ప్రజాపాలన కేంద్రంలో గృహ జ్యోతి, జీరో విద్యుత్ బిల్లు, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీకి సంబందించి దరఖాస్తులు సవరణలకు చేసుకోవాలని అన్నారు. సవరణ ఆధార్, గ్యాస్ బిల్లు, విద్యుత్ కనెక్షన్ రశీదు సంబంధిత డాక్యుమెంట్‌లు జత పరచి సవరణ చేసుకోవాలని సూచించారు. పిహెచ్‌సిలో గర్భిణీల పట్ల శ్రద్ధ తీసుకోవాలని, గర్భిణీలు ,ప్రసవాలు గురించి తెలుసుకున్నారు. ప్రసవాలు జరిపించేందుకు గర్భిణీలను అన్ని రకాల వైద్య సేవలు అందించేలా డాక్టర్‌లు, వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించాలని, నిర్లక్ష్యం వహించ వద్దని తెలిపారు. కెజిబివి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థినిలకు మెనూ ప్రకారం కడుపు నిండా భోజనం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ కిష్టా నాయక్, ఎంపిడిఓ యశోద తదితరులున్నారు.

బిజెపి నాయకుల తీరు మారాలి..!

- **అధికారులు తీసిన గుంతలలో బిజెపి నాయకులు చెట్లు నాటడం ఏంటి**
- **మున్సిపల్ కమిషనర్‌కి సమాచారం ఇవ్వకుండా కార్యక్రమం ఎలా చేపడతారు**
- **మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్**

వనపర్తి బ్యూరో జులై 06 (జనంసాక్షి)

వనపర్తి పట్టణంలో 26వ వార్డులో బాబు జగ్జీవన్ రావు వర్ధంతి సందర్భంగా బిజెపి నాయకులు చేసిన కార్యక్రమంపై మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ అధికారులుకు, స్థానిక కౌన్సిలర్‌కు, సమాచారం ఇవ్వకుండా మున్సిపల్ సిబ్బందిని భయపెట్టి గుంతలు తీసిన వాటిలో బిజెపి నాయకులు వచ్చి పిచ్చి మొక్కలు నాటడం ప్రజలు ఎవరు హర్షించరన్నారు. వనమాసం కార్యక్రమాన్ని కలెక్టర్ ఆదేశాలతో కొన్ని ప్రదేశాలను ఎంచుకొని గుంతలను తీపియడం జరిగింది. వారం పది

రోజుల్లో స్థానిక ఎమ్మెల్యేను, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నాయకులతో కార్యక్రమంలు చేపట్టాలి అన్ని తీసిన గుంతలలో ఎవరికి సమాచారం ఇవ్వకుండా చెట్లు నాటడం జరిగింది. ఇలా చేయకూడదు అని బిజెపి నాయకులకు తెలియదా అడుగుతున్నా, నిజంగా చెట్లు నాటాలి అనే కార్యక్రమాలు చెయ్యాలి అనుకుంటే మునిసిపల్ అధికారులుకు మున్సిపల్ కమిషనర్‌కి సమాచారం ఇస్తే మున్సిపల్ చైర్మన్‌గా, నేను గాని మున్సిపల్ అధికారులు గానీ మీకు స్థలం చూపించే వాళ్లం మేము కూడా హర్షిస్తాం. గతంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌గా, జడ్పీ చైర్మన్ చేసినారు కదా అధికారులకు సమాచారం ఇవ్వాలని, మర్చిపోయారా ఇక ముందు ఇలాంటి కార్యక్రమాలు చెయ్యొద్దని హితువు పలికారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ

మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ మాట్లాడుతూ..మున్సిపల్ ఆధ్వర్యంలో చెట్ల కోసం గుంతలు తీసిన దానిమీద మీ పెత్తనం ఏంటి అడుగుతున్నా అని అన్నారు. మునిసిపల్ సంబంధించిన ఏమైనా కార్యక్రమాలు ఉంటే, ముందస్తుగా మున్సిపల్ అధికారులకు లేదా స్థానిక నాయకులకు సమాచారం ఇవ్వాలి అన్ని మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డికి తెలిసి ఉండాలి. మీ ఇష్టానుసారం చేస్తానంటే, బిజెపి పార్టీ కార్యక్రమం కాదు అలా చేయాలనుకుంటే మీ బిజెపి పార్టీ ఆఫీసులో చేసుకోండి అని మాట్లాడారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ నక్క రాములు, ఎల్ఐసి కృష్ణ, శర్వాంద తదితరులు పాల్గొన్నారు.

గద్వాల బీఆర్ఎస్‌కి పెద్దదిక్కు నాగర్ దొడ్డి వెంకట్రాముడేనా ?

గద్వాల నడిగడ్డ, జులై 6 (జనం సాక్షి)

బీఆర్ఎస్ పార్టీ గద్వాల జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరడంతో గద్వాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ క్యాడర్ కాంగ్రెస్ క్యాడర్‌లో విలీనం అయిందని, అయితే కాంగ్రెస్‌లో విలీనం అయింది కేవలం బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అనుచర వర్గమేనని దీంతో జిల్లాలో మిగిలిన బీఆర్ఎస్ పార్టీ నాయకులలో బీఆర్ఎస్ పార్టీ పగ్గాలు ఎవరివనే చర్చ జిల్లాలో జోరుగా ప్రచారం సాగుతోంది. మిగిలిన బీఆర్ఎస్ నాయకులలో అత్యంత సినియర్ నాయకుడు, ఉద్యమ సమయం నుండి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కు జిల్లాలో అత్యంత సన్నిహితుడిగా పేరుపొందిన నాగర్ దొడ్డి వెంకట్రాముడుకి పార్టీ పగ్గాలను అందించే యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు జిల్లాలో చర్చ జరుగుతుంది. వామపక్ష భావజాలం కలిగిన నాయకుడిగా బీఆర్ఎస్ పొలిటిబ్యూరో సభ్యుడిగా, కేసీఆర్ పాదయాత్ర చేసినప్పుడు కేసీఆర్ కు అండదండగా వెంకట్రాములు అని పేరు పెట్టి పిలిచే సఖ్యత ఉండడం, మరి ముఖ్యంగా పార్టీ అధికారంలో ఉన్నపుడు ఎలాంటి నామినేటెడ్ పదవులు పొందకపోవడంతో ఇప్పుడు నాగర్ దొడ్డి వెంకట్రాముడుకు కలిసిరావచ్చు అని పరిశీలకులు అనుకుంటున్నారు. ఈ విషయంపై నాగర్ దొడ్డి వెంకట్రాములు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

మునిపల్లి,జులై 6(జనం సాక్షి)

విధి నిర్వహణలో ఉద్యోగులకు బదిలీలు సహజం అని బుదేరా యూనియన్ బ్యాంకు మేనేజర్ వంశీ గుండే,ఐకెపి ఏపీఎం భాగన్నలు అన్నారు.ఫీల్డ్ ఆఫీసర్ దీపిక బదిలీపై వెళ్లడంతో స్వయం సహాయక బృందాల మహిళలు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాంచ్ పరిధిలో ఆమె 200 స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి వారికి రుణాలు అందజేశారాన్నారు. మహిళలకు అవసరానుగుణంగా బ్యాంకు నుంచి ఆర్థిక సహాయం అందించి వారి అభివృద్ధికి కృషి చేశారాన్నారు. ఐకేపీ సభ్యులు ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది దత్తు, రాకేష్, సిసిలు మోహన్, శివయ్య, నాగమణి, ప్రభుకుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి నిధులపై కాంగ్రెస్ కౌన్సిలర్లు అసంతృప్తి

నేలపై కూర్చొని మహిళా కౌన్సిలర్లు నిరసన

పెబ్బేరు జూలై 6 (జనం సాక్షి)

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో ఇటివల జరిగిన అభివృద్ధి పనులపై కాంగ్రెస్ కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డ్ కౌన్సిలర్లు అకమ్మ, సువర్ణ, ఎల్ల స్వామి మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి పనులపై ఆరా తీశారు. కేవలం మంచినీటి ట్యాంకర్ల నీటికి 20 లక్షలు, బ్లీచింగ్ పౌడర్ వాటికి 24 లక్షలు మట్టి సేకరణకు లక్షల రూపాయలు ఎలా ఖర్చు చేస్తారని సమావేశంలో ప్రశ్నించారు. మున్సిపల్ పరిధిలో అనుకూలమైన వార్డుల్లోనే అభివృద్ధి పనులు చేశారని, ఇది ఏమాత్రం, తగదని, కాంగ్రెస్ మహిళా కౌన్సిలర్లు సమావేశం జరుగుతుండగా నేలపై కూర్చొని నిరసన

వ్యక్తం చేశారు. చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు పాలకవర్గం కమిషనర్ ఆదిశేషు, మహిళా కౌన్సిలర్లను కుర్చీలపై కూర్చోవాలని వేడుకున్నప్పటికీ వారు నిరాకరించారు. ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులలో భారీగా అవినీతి జరిగిందని దీనిపై జిల్లా కలెక్టర్ ,ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తామంటూ సమావేశాన్ని బహిష్కరించారు అనంతరం సమావేశాన్ని ఫోరంతో కొనసాగించారు. చేసిన తీర్మానాలు వాటి అమలుపై ఆరా తీస్తామని కాంగ్రెస్ కౌన్సిలర్లు హెచ్చరించారు.

అభివృద్ధిపై అనుమానాలొద్దు..

పెబ్బేర్ మున్సిపల్ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులపై అనుమానాలు వద్దని మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ సాయినాథ్ అన్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా వార్డు కౌన్సిలర్లు ఐక్యతతో అభివృద్ధి చేశామని, నిధుల వ్యయానికి లెక్కలు ఉన్నాయని ఆమె తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, వార్డు కౌన్సిలర్లు ఎల్లారెడ్డి పార్వతి సునీత, పద్మ గోపి బాబు రామకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

గద్వాల నడిగడ్డ, జులై 6 (జనం సాక్షి)

జోగులాంబ గద్వాల జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. జడ్పీ పాలక వర్గం పదవి కాలం పూర్తి కావడంతో కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ శనివారం జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, కలెక్టర్‌కు స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఛాంబర్‌లో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నర్సింగ రావు సంతకాలు చేయించి బాధ్యతలు అప్పగించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో పరిచయం చేసుకొని సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకొని సిబ్బందికి పలు సూచనలు చేశారు.

నిందితులను పట్టుకోవడంలో పోలీస్ వ్యవస్థ విఫలం

చిన్నంబావి జులై 6 (జనం సాక్షి)

చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మిపల్లి గ్రామంలో మే 23న జరిగిన బొడ్డు శ్రీధర్ రెడ్డిని హత్య చేసిన నిందితులు ఎవరు అనేది ఇప్పటి వరకు తేల్చకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. హత్యను చేదించడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బొడ్డు శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిశారు. చిన్నంబావి మండల మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ గోవింద్ శ్రీధర్ రెడ్డి, ముఖ్య నాయకులు కొల్లాపూర్ తాలూకా బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లెని సుధాకర్ రావు ఆధ్వర్యంలో బండి సంజయ్ కుమార్‌ని కలిసి తమ కొడుకును చంపి దాదాపు 50 రోజులు కావస్తున్న ఇప్పటివరకు నిందితులు అరెస్టు చేయకపోవడం దారుణమని తమ బాధను మంత్రికి విన్నవించుకోవడం జరిగింది. బండి సంజయ్ స్పందిస్తూ మీరు అధైర్యపడవద్దని దోషులను పట్టుకునే వరకు బిజెపి పార్టీ మీకు అండగా ఉంటుందని వారికి భరోసానిచ్చారు. లీగల్ సేల్ అడ్వకేట్లను మీ గ్రామానికి పంపిస్తామని చెప్పడం జరిగింది. వీరితోపాటు వనపర్తి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, బిఆర్ఎస్ మాజీ సర్పంచులు మధు, రామస్వామి, శివ,

సింగిల్ విండో డైరెక్టర్ డేగ శేఖర్ యాదవ్, ఇంద్రసేనారెడ్డి, నియోజకవర్గ బిజెపి నాయకులు మేకల శ్రీనివాస్ యాదవ్, సందు రమేష్, జలాల శివుడు, బీమేష్, అన్వేష్ తదితరులున్నారు.

అమ్మ పేరిట మొక్క నాటాలి

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి)

పర్యావరణ పరిరక్షణ కొరకు అమ్మ పేరిట ఒక మొక్క అందరూ నాటాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ అన్నారు. భారత ప్రధాని ఇచ్చిన పిలుపుమేరకు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా శనివారం నారాయణపేట జిల్లా పార్టీ కార్యాలయంలో మొక్కలను జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి నాగరావు నామాజీ రతంగ్ పాండు రెడ్డి మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి నాటి నుండి జిల్లాలో ప్రతి కార్యకర్త తమ తమ తల్లుల పేరిట "మాకేనాంపే ఏకపేడ్" అన్న నరేంద్ర మోడీ నినాదాన్ని నిజం చేసి ప్రతి ఇంట్లో ఒక మొక్కను పెంచే కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త చేపట్టాలని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నీటి కొరతను తీర్చేందుకు నిధులు మంజూరు

రాయికోడు, జులై 7 (జనం సాక్షి)

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో మండల కేంద్రమైన రాయికోడ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల త్రాగు నీటి కొరతను తీర్చేందుకు నిధులు మంజూరు అయినట్లు ప్రధానోపాధ్యాయులు అంజయ్య తెలిపారు. అట్టి నిదులతో శనివారం పాఠశాలలోని బోరును వేయించేందుకు తాజా మాజీ జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, ఎంపీడీవో షరీఫ్ పాఠశాల హెచ్ఎం ఆంజయ్యలు టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ శ్యామ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ధైర్యానికి ప్రతీక - పరిపూర్ణతకు చిహ్నం

సరోజినీ నాయుడు



- ఆదరించే హృదయం వినటానికి ఓర్పు
- కంటి నిండా కనికరం మనస్ఫూర్తిగా క్షమ
- శ్వాసలో పరిమళం
- ఇదే సరోజినీ నాయుడు గారి కవితా హృదయం
- లివ్ అండ్ లెట్ లివ్ అనే నినాదం తన జీవితాంతం పాటించిన ఒక గొప్ప దార్శనీయ మహిళ

ఓ స్వరం ఉన్న వ్యక్తి బలమైన మహిళగా ప్రఖ్యాతి చెందుతుంది ఈ వాక్యాలకు జీవం పోసి 20వ శతాబ్దం అత్యంత గౌరవనీయులైన వ్యక్తులలో ఒకరిగా పేరెన్నిక పొందినవారు శ్రీమతి సరోజినీ నాయుడు .సరోజినీ నాయుడు అనే పదం కన్నా మన భారతదేశంలో భారత కోకిల అనే పేరు తన అద్భుతమైన కవితలతో గుర్తింపు పొందారు.

శ్రీమతి సరోజినీ నాయుడు భారతదేశ చరిత్రలో ఒక స్మారక వ్యక్తి ,గొప్ప కవయిత్రి ఉద్యమకారిణి ,వక్త , కళల ప్రపంచ యువరాణి, బ్రిటిష్ వారి నుండి స్వాతంత్రం కోసం పోరాడిన పోరాటంలో పాల్గొన్న మొదటి స్వాతంత్ర సమరయోధురాలు, మహిళల హక్కుల సాధనకై వాదించిన న్యాయవాది. ఇన్ని గొప్ప లక్షణాలు ఉన్న అతి సాధారణ వ్యక్తుల జీవించిన మహోన్నత వ్యక్తి.

సరోజినీ నాయుడు గారు మహిళా సాధికారికతకై కృషి చేసినందున ఆమె జన్మదినం అయిన ఫిబ్రవరి 13ను జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

శ్రీమతి సరోజినీ 1879 ఫిబ్రవరి 13వ తేదీన హైదరాబాదులో ప్రముఖ బెంగాలీ హిందీ కుటుంబంలో అభ్యుదయ ఆలోచనపరుడు ,విద్య ప్రతిపాదకుడు అయిన అఘోరనాథ్ చటోపాధ్యాయ, బెంగాలీ కవయిత్రి బరద సుందరీ దేవి దంపతులకు జన్మించారు. తండ్రి నుంచి ప్రగతిశీల ఆలోచనలను ,తల్లి నుంచి భాష, కవిత్వం పట్ల అనురక్తి ,అభిరుచులను వారసత్వంగా పొందారు

సరోజినీ నాయుడు గారు మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి మెట్రిక్యులేషన్లో మొదటి ర్యాంక్ సాధించిన అసాధారణ యువతి. భారతదేశంలో ప్రారంభ విద్య పూర్తి చేసి ఉన్నత విద్య అభిలాషకై ఇంగ్లాండ్లో అడుగుపెట్టారు . ఇదే తనలో సాహిత్య అవగాహన పెంపొందించుకొని రచయిత్రిగా మెరుగులు దిద్దుకున్న ప్రదేశం. శ్రీమతి సరోజినీ నాయుడు చిన్నప్పటినుండి రచనలు అసాధారణ ప్రతిభను కలిగి 13వ సంవత్సరంలోనే తన మొదటి కవిత సంకలనానికి శ్రీకారం చుట్టారు ఈ ప్రారంభ కవిత్వం భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక మరియు భాష వారసత్వంలో పరిమళాలను వెదజల్లింది. 19వ వయస్సులోని తొలి కవితా సంపుటి గోల్డెన్ త్రే షోల్డ్ ప్రచురించారు ఆమె కవితలు ప్రకృతి పట్ల ఆమెకున్న ప్రేమ చుట్టూ ఉన్న ప్రపంచం పరిశీలనలను, రాజకీయ అభిప్రాయాలను, భారతదేశ స్వాతంత్ర సమరంలో ఆమె పాత్రలను ప్రతిబింబ చేస్తాయి. సరోజినీ గారి చేతి నుంచి జాలువారిన పద్యాలు భారత ప్రజలు వారి ఆచార వ్యవహారాలకు వేడుకగా ,దేశ ప్రకృతి సౌందర్యానికి నివాళిల భావిస్తారు .ఆమె రాసిన అత్యంత ప్రసిద్ధి కవితలలో ది ఇండియన్ వీవర్ ది స్నేక్ చార్మర్, ఇన్ డిఫెన్స్ ఆఫ్ కల్చర్ అండ్ దిశారీ ఆఫ్ సీత.

సరోజినీ గారు అప్పటి ఆంగ్లేయుల దుశ్చర్యలకు నిరసనగా భారత సంస్కృతి సాంప్రదాయాలపై బ్రిటిష్ దాడులకు ప్రతిస్పందనగా ఇన్ డిఫెన్స్ ఆఫ్ కల్చర్ లో తన నిరసనలను కవిత రూపంలో తెలిపారు.

విదేశాలలో విద్య పూర్తి చేసుకొని 1898వ సంవత్సరంలో ముత్యాల గోవిందరాజుల నాయుడు గారిని వర్ణాంతర వివాహం చేసుకున్నారు. చిన్నతనం నుంచి కులమతాలకతీతంగాను మూఢనమ్మకాలకు వ్యతిరేకి గా పెరిగిన సరోజినీ నాయుడు గారు యువతకు ఆదర్శనీయంగా ఆదర్శవంత వివాహం చేసుకున్నారు. కులమతాలు జాతి జీవనానికి గొడ్డలి పెట్టు సమసమాజ స్థాపనకై మనసు మానవత్వానికి పెద్ద పీట వేసి తన భర్త భిన్నమైన ఆచార వ్యవహారాలు కులాల వారైనా సంస్కారవంతమైన నియమబద్ధ జీవితంతో చివరి అంకం వరకు గడిపి ఎందరికో ఆదర్శ దంపతులుగా మారారు. వీరి దాంపత్యానికి చిహ్నంగా ఒక కుమారుడు జయసూర్య ప్రముఖ హోమియో వైద్యులు రాజకీయ నాయకులు ఇద్దరు కుమార్తెలు పద్మజా నాయుడు, లీలావతి నాయుడు. శ్రీమతి పద్మజ నాయుడు బెంగాల్ గవర్నర్గా పనిచేశారు.

తన సుఖాలకి తావివ్వక ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో భారతీయులలో విప్లవ భావాలు

ప్రజర్వి ల్లించటానికి గోపాలకృష్ణ గోఖలే గారి నాయకత్వంలో మొదటిసారి రాజకీయ రంగ ప్రవేశం చేశారు.

మహిళ కలిగిన అత్యంత ఆకర్షణీయమైన విషయం విశ్వాసం ఆ విశ్వాసం తోని భారతీయ కదనరంగంలో ముందడుగు వేశారు అంతేకాదు బ్రిటిష్ వారు ఆమె ప్రచారాలకు ప్రజలు ఎక్కువగా కార్యోన్ముఖులు అవుతున్నారని గ్రహించి ఆమె సభలను ఉపన్యాసాలను చేయొద్దని ప్రకటించగా నిజాన్ని చెప్పకుండా మానని కచ్చితంగా ప్రచారాన్ని వేగవంతం చేస్తానని బ్రిటిష్ వారికి సైతం ఎదురు చెప్పిన సన్నివేశంతో గాంధీ గారు సైతం ఆమె యొక్క ధైర్య సాహసాలకు విస్మయం చెంది ఆమె స్వాతంత్ర కాంక్షను గుర్తించి ఆమెపై అంతులేని విశ్వాసాన్ని కలిగి తను రాజద్రోహము ,నేరం కింద శిక్షను అనుభవించే వేల స్వాతంత్ర ఉద్యమ బాధ్యతను సరోజినీ గారికి అప్పగించటం ఓ అద్భుతమైన ఘట్టం. భారతదేశంలో ప్రజలపై తన గౌరవం ప్రేమ తన కుటుంబం మరియు ఆరోగ్యాన్ని సైతం మర్చి పోయేలా చేశా అంటే ఆ దేశభక్తి త్యాగనిరతికి ఎవరైనా తలొగ్గాల్సిందే. సాటి భారతీయులను తన బిడ్డలుగా భావించి వారిపై పోరాటం చేసిన త్యాగమూర్తి మనదేశ సంపదని ప్రజా హక్కులను కాలరాశి బానిసలుగా చేసి వారి ప్రాణాలని సైతం తీస్తున్న బ్రిటిష్ వారి వైఖరి క్షమించరాని అపరాధం అంటూ బ్రిటిష్ వారిపై ఆడ సింగంలా గర్జించారు.

స్వాతంత్ర సమరంలో ప్రత్యక్షంగానే కాక పరోక్షంగా తన కవితలతో ఎందరో ప్రజలను చైతన్యోన్ముఖులను గావించి కదనరంగంలో ప్రతి పౌరుడు ని పాల్గొనేలా చేసిన ఉక్కు మహిళ . ఇంగ్లాండ్ లో సైతం జాతీయవాద ఆలోచనలతో, భారతదేశ స్వేచ్ఛకై బ్రిటిష్ మరియు భారతీయ మేధావులతో ఆమె సంప్రదింపులు ఆమెలో రాజకీయ స్పృహను మేల్కొలిపాయి. భారత రాజకీయ పరిస్థితులపై అవగాహన పెంచుకొని ఇంగ్లండ్ లో పొందిన ఈ వైవిధ్య అనుభవం సాహిత్య ప్రపంచంలో ఆమె భవిష్యత్తు ప్రమేయానికి స్వాతంత్ర పోరాటానికి పునాది వేసింది. శ్రీమతి సరోజినీ నాయుడు భారతీయ ఉద్యమానికి ఆకర్షితులై 1905లో జాతీయ కాంగ్రెస్ లో చేరి క్రియాశీల సభ్యులై స్వాతంత్ర పోరాటంలో గళం విప్పి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అహింస ప్రతిఘటన ఉద్యమాన్ని నిర్వహించిన స్వాతంత్ర సమరయోధురాలు. సరోజినీ నాయుడు గారు 1925లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నికైన మొదటి మహిళ స్వాతంత్ర పోరాటంలో భారతీయ ప్రజలను ప్రేరేపించటానికి తన శక్తివంతమైన వాక్కులతో దేశ విదేశాలలో పర్యటన గావించి స్వాతంత్ర అహింస సందేశాన్ని నలుదిశల వ్యాపింప చేస్తూ అరెస్టు అయిన తలొగ్గక అంతులేని ధైర్యంతో ముందుకు సాగారు అంతేకాదు అనేక సంవత్సరాలు జైలు జీవితం గడిపారు. హిందూ ముస్లిం ఐక్యతకై కృషి చేసిన న్యాయవాది .ఆమె భారత దేశ విభజనను వ్యతిరేకించినప్పటికిని మతపరహింసను అరికట్టటానికి విభజన ఉద్రిక్తతను తగ్గించటానికి శాంతియుతంగా ఈ ప్రక్రియ కొనసాగించటానికి తనదైన క్రియాశీలక పాత్రను పోషించారు

శ్రీమతి సరోజినీ నాయుడు మహిళా హక్కులు ,మహిళా విద్య, స్వాతంత్రోద్యమ సమయాన అందరినీ తక్కువ సమయంలో ఎక్కువగా ఉత్సాహపరిచే మహిళల ప్రమేయానికై ,యువతలకు ప్రేరణగా మారి సాధికారికత సాధనకై శక్తి వంచన లేక కృషిచేసిన ధీరోధాత్త.

1911 లో వరద సహాయానికి ఆమె సామాజిక సేవను గుర్తించి కైసర్ –ఈ –హింద్ అనే పథకంతో గౌరవించారు. కానీ 1919లో జలియన్ వాలాబాగ్ సంఘటనతో నిరసనగా కలత చెంది తిరిగి బ్రిటిష్ ప్రభుత్వానికి ఆ పథకాన్ని ఇచ్చి వేశారు. సరోజినీ నాయుడు గారి అఖండ పోరాట పటిమ, సామాజిక సేవ, కవయిత్రిగా ,రచయిత్రిగా అనేక రంగాలలో రాణించిన ఆమె ప్రతిభకు భారతరత్న అనే బిరుదుతో గౌరవించారు.

శ్రీమతి సరోజినీ నాయుడు త్యాగం ధైర్యం ,కళల పట్ల అభిరుచి, మహిళా సాధికారికత ,రచనలు కవిత్వం, కవిత్వానికై తను చేసిన కృషి ,ఆమె అఖండ ప్రతిభా పాటవాలు, స్వాతంత్రోద్యమ కృషి, భారతదేశంపై ఆమెకున్నటువంటి ఎనలేని అభిమానం భారతదేశంలో గౌరవనీయులైన ,ప్రముఖులైన ప్రియమైన వ్యక్తులలో ఒకరిగా చేసి ఓ ఐకాన్ ,నైటింగేల్ ఆఫ్ ఇండియా గా భావితరాలకు స్ఫూర్తినిచ్చే స్ఫూర్తిదాత.

ఆమె అడుగులలో పయనిద్దాం..... అందని ఆకాశంలో నక్షత్రంలా మెరుద్దాం

ఒక గొప్ప మహిళ తన చుట్టూ ఆనందాన్ని వికసింప చేయగలదు అంతేకాదు గుంపుగావెళ్లే దిశ వైపు వెళ్లేందుకు ఇష్టపడదు తనదంటూ ఏర్పరచుకున్న సొంత అడుగుజాడలలో నడుస్తుంది.....

సొంత భావాలు కలిగిన సరోజినీ నాయుడు గారి వ్యక్తిత్వం ఎందరో మహిళలకు ఆదర్శప్రాయం..

ఎన్.సి.హెచ్.కృష్ణజ్యోతి

స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహిళల కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేసిన వారిలో సరోజినీనాయుడు ప్రముఖు రాలు. కవిత్వంతో మాధుర్యాన్ని కురిపించి ' నైటింగేల్ ఆఫ్ ఇండియా' గా ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచారు. భారత జాతీయ కాంగ్రెస్ తొలి మహిళా అధ్యక్షురాలిగా, స్వతంత్ర భారతదేశపు మొదటి మహిళా గవర్నరుగా పనిచేసిన ఆమె రాజకీయాల్లో మహిళలకు అత్యున్నతస్థానం సాధ్యమే అని నిరూపించారు.

భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన కవయిత్రి. సరోజినీ దేవి 1925డిసెంబరులో కానుపూరులో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు తొలి మహిళా అధ్యక్షురాలు. స్వతంత్ర భారతదేశపు తొలి మహిళా గవర్నరు కూడా బాధ్యతలు నిర్వర్తించారు. భారత దేశంలో బ్రిటీష్ రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడింది. పురోగతినీ, స్వచ్ఛమైన స్వేచ్ఛా, స్వాతంత్ర్య జీవితాలను వాంఛించిన పురుష కవి రవీంద్రనాథ్ ఠాగూర్ మాదిరిగా స్త్రీయై ఉండి కూడా జాతి విమోచనానికి శాయశక్తులా అహోరాత్రులు కృషి చేసిన త్యాగపూరిత కవయిత్రి శ్రీమతి సరోజినీనాయుడనటంలో ఏమాత్రం సందేహం లేదు.

ఇక దక్షిణాఫ్రికాలో భారతీయులు అనుభవిస్తున్న దుర్భర బానిసత్వాన్ని అర్థం చేసుకొని అక్కడి వారి హక్కులకోసం పోరాడేందుకు 1926 వ సంవత్సరం శ్రీమతి సరోజినీ నాయుడు దక్షిణాఫ్రికా వెళ్ళి వారికెంతో సేవ చేసింది. ఇక తనే దేశం, దేశమే తనుగా భావించి దేశ సేవ చేసిన అభేద భావాల మూర్తి రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక, సాహిత్య రంగాలలో రకరకాలుగా సేవలు చేసి మానవ సేవ చేయదలుచుకున్న వారికి మార్గాలనేకం అని నిరూపించిన మహితాన్వితురాలు.

డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణయం

డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలకు హాజరైన ఎంపీ ఈటెల రాజేందర్

కుత్బుల్లాపూర్ జూలై 6 (జనం సాక్షి) :

జన సంఘ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యాం ప్రసాద్ జయంతి వేడుకలను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కో కన్వీనర్ శివాజీ రాజు ఆధ్వర్యంలో కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు ఎన్సీఎల్ కాలనీ పార్కులో నిర్వహించిన కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘసేవకుడిగా, రాజకీయవేత్తగా భారతదేశానికి డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణయమన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ జెకె శేఖర్

యాదవ్, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, శేఖర్ ముదిరాజ్, సాయినాథ్ నేత, కి శ్రీనివాస్ రెడ్డి, చక్రధర్ శివానంద్, జగదీష్ గుప్తా, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ సార్‌ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

- జస్టిస్ చంద్రకుమార్
- రాయ బండి పాండురంగ చారి చేపట్టిన నిరాహార దీక్ష

మహేశ్వరం జులై 6 (జనం సాక్షి) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని వర్కర్స్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తపేట చౌరస్తా లో వర్కర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాయ బండి పాండురంగాచారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ నిరాహారదీక్షలోశనివారం రోజున పాల్గొన్న వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయ బండి పాండురంగ చారి తో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వి రాములు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం జంగయ్య ముదిరాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమేశ్వరరావు వెంకటస్వామి గౌడ్, దండు నిరంజన్ రాజేశ్వరరావు కుమార్ కమలమ్మ విజయలక్ష్మి ధర్మాచారి మునుకుంట్ల మురళి పాల్గొన్నారు.ఈ నిరాహార దీక్షకు ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రకుమార్ పాల్గొని మాట్లాడుతూగత ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ జయశంకర్ సార్ ను జాతి పెద్దగా ప్రకటించకపోవడం నిర్లక్ష్యం చేశారు.ప్రొఫెసర్ జయశంకర్ సార్ తాను విద్యార్థిగా ఉన్నప్పుడే తెలంగాణ సంపదని ఆంధ్ర సంపన్న వర్గాల ఎట్లా దోపిడీ చేస్తున్నాయో తెలంగాణను ఆంధ్ర వలస పాలన కింద ఉంచుకొని తెలంగాణకు ఎట్లా అన్యాయం చేశారు తెలంగాణ భాష సంస్కృతి పట్ల ఎంత వివక్షతకు గురి చేశారుని అర్థం చేసుకొని ఆంధ్ర వలస పాలనకు వ్యతిరేకంగా పోరాటాల్లో 69 నుండి నిన్న జరిగిన పోరాటాల కొరకు నిరంతరం పోరాడాల్లో భాగస్వామ్యం అవుతూ ప్రజల్ని తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం చేసిన ఘనమైన చరిత్ర ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా

ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం..ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చామకూర రాజు ఇన్చార్జి కెవి గౌడ్ ఎల్బీనగర్ డివిజన్ మనమయ్య సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వెలకుర్తి చంద్రశేఖర్ డివిజన్ అధ్యక్షులుపడకండి వెంకటాచారి సంఘం జిల్లా కోశాధికారి,లేంకోజు యాదగిరి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లోజ్ గిరి తెలంగాణ ఉద్యమ నాయకుడు బీరకాయల మధుసూధన్, కంఠం సైదులు వెంకటరెడ్డి జెఎసి చైర్మన్ కోలా జనార్ధన్, తెలంగాణ వనరుల పరిరక్షణ సమితి ఘోర శ్యాంసుందర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ దీక్షలో రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగ చారి మాట్లాడుతూ తెలంగాణ అంటే జయశంకర్ సార్ జై శంకర్ సార్ అంటే తెలంగాణ అని ఉపాధ్యాయుని నుంచి ఉద్యమ కారణంగా తెలంగాణ కోసం నీళ్లు నిధులు నియామకాలు కావాలని ఆనాడే ఉద్యమానికి నాంది పలికి, తెలంగాణ కోసమే జీవించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆకాశంలో ఆమె ఎక్కడ?

శాతానికి చేరుకున్న కఠోర సత్యాన్ని అర్థం చేసుకున్నట్లైతే, రానున్న 15 సంవత్సరాల తర్వాత వివాహ వయస్సుగల అమ్మాయిల కొరత తీవ్ర స్థాయిలో వుంటుంది. ఇప్పటికే బాలుర, బాలికల నిష్పత్తిలో 86 పాయింట్ల తేడాతో వున్న అసమానతలకు తోడు, బాలికల పట్లగల నిర్లక్ష్యం కలిసి ఈ వ్యత్యాసం మరింతగా పెరుగుతుంది. సుమారు దీన్ని 90 పాయింట్లుగా అంచనా వేసినా, దాదాపు 90 మంది యువకులకు పెళ్ళి సమస్య ఏర్పడుతుంది. ఈ సమస్య ఉత్తరాది రాష్ట్రాలలోని పంజాబ్, హర్యానా, రాజస్థాన్, జమ్ముకాశ్మీర్‌లలో ఇప్పటికే వుంది. వందలాది మంది యువకులకు పెళ్ళీడు వచ్చినా అమ్మాయిలు దొరకని స్థితిలో నిరాశ నిస్పృహలకు లోనౌతున్నారు. హర్యానా లాంటి రాష్ట్రంలో బీహారు నుంచి అమ్మాయిల్ని కొనుక్కొని వచ్చి పెళ్ళి చేసుకుంటున్న వార్తలు 2006లో జాతీయ స్థాయి పత్రికలు ఉటంకించిన విషయం తెలిసిందే! మరికొన్ని ప్రాంతాల్లో ద్రౌపతి విధానం అమలౌతున్నట్లు కూడా వదంతులు వినవస్తున్నాయి. ఏ విపత్తునైనా ఎదుర్కొనే సామర్థ్యమున్న నేటి వ్యవస్థకు, ఈ విపత్తును ఎదుర్కోవడం అసాధ్యం. ఆడపిల్లల గర్భస్థ మరణాలను అరికట్టడం! దీనికి ఒక్కటే పరిష్కారం. అయినా కొన్ని తరాల యువతకు ఇది జీవన్మరణ సమస్యనే! ఈ స్థితి అనేక సాంఘిక దుష్ఫలితాలకు తావిస్తుంది. ఆడపిల్లను ఇప్పటికే ఆస్తిగా గుర్తిస్తున్న నేటి సమాజంలో, ఈ ఆస్తిని దొంగిలించాలనే అవాంచనీయ స్థితికి సమాజం నెట్టివేయబడుతుంది. లేదా వేలంపాటల ద్వారా అమ్మాయిల్ని కొనుక్కునే స్థితి ఏర్పడుతుంది. ఇది ఎదుర్కోలేని ఓ కొత్త సమస్యగా సమాజం ముందుకు వస్తుంది. కనీసం ఇప్పటి నుంచైనా దీన్ని నివారిస్తే భవిష్యత్తులో మరో తరం సుఖపడే అవకాశాలుంటాయి. దీనికి నివారణ మార్గాలేంటి!

మైనంపల్లిపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

మల్కాజిగిరి,జూలై 6 (జనంసాక్షి) :

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అభివృద్ధికి అడ్డుపడుతున్నాడు అంటే సహించేది లేదని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శనివారం ఆనంద్ బాగ్ మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో గతంలో మైనంపల్లి హనుమంతరావు చేసిన అభివృద్ధి తప్ప నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేని నాయకులు మైనంపల్లి మీద బురదజల్లేందుకు తప్పుడు ఆరోపణలతో అభివృద్ధికి అడ్డుపడుతున్నాడని ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం సరైనది కాదని ఇలాంటి తప్పుడు మాటలు ముందు మాట్లాడితే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. గతంలో కాంట్రాక్టర్లకు బిల్లు రానప్పుడు మైనంపల్లి హనుమంతరావు అండగా నిలబడి బిల్లులు ఇప్పిస్తానని భరోసా ఇచ్చి అభివృద్ధి పనులు చేపించారని అలానే ఆర్టీసీ కాలనీ లో జరుగుతున్న రోడ్డు పనులకు కాంట్రాక్టర్ పనులు చేయకపోవడంతో భరోసా ఇచ్చి పనులు చేయమని చెప్పితే దానిని మేము చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీలో ఎమ్మెల్యేకు ప్రజల నుంచి జరిగిన నిరసనను దాడిగా చిత్రీకరించి,

మైనంపల్లిపై బురదచల్లితే సహించమని మైనంపల్లి దయతో గెలిచిన కార్పొరేటర్లు ఆయనను విమర్శిస్తే మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, చంద్రశేఖర్,జిఎన్ వి సతీష్ కుమార్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, బి కే శ్రీనివాస్, మోతే సాయికుమార్, సంతోష్ రాందాస్, వినోద్ యాదవ్, వైనాల ప్రవీణ్, హరి గౌడ్, వినయ్ గౌడ్, సానాది శంకర్, సురేష్ సింగ్, కన్నె మల్ల నాగరాజు ఇందిరా ప్రియదర్శిని, చెన్నారెడ్డి, గడప దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని కార్మికుల ఆందోళన

కేశంపేట , జూలై 6 (జనం సాక్షి) :

మండల పరిధిలోని కొత్తపేట గ్రామ శివారులో ఉన్న వెంకో రీసర్చ్ బ్రీడింగ్ ఫామ్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు తమకు నెలసరి వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేస్తూ ఆందోళన బాట పట్టారు. పనులను నిలిపివేసి పౌల్ట్రీ ఫామ్ ప్రధాన గేట్ ముందు బైఠాయించి శనివారం ధర్నా చేపట్టారు. ప్రతి రోజు 10 గంటల పాటు పనిచేస్తున్నా యాజమాన్యం తమ పనికి తగిన వేతనం చెల్లించడం లేదని మండిపడ్డారు. నిత్యవసర సరుకులు పెరిగిన నేపథ్యంలో చాలీచాలాని జీతంతో కుటుంబ పోషణ భారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పౌల్ట్రీ యాజమాన్యం స్పందించి వేతనాన్ని పెంచాలని కోరుతున్నారు. శ్రీశైలం, ఆంజనేయులు, కుమార్, రఘు, శ్రీకాంత్, రవి,జంగయ్య,యాదయ్య,రాములు, జంగమ్మ, అంజమ్మ, అరుణ, మంగమ్మ ధర్నాలో పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుదాం

- మానవాళి మన వరకు మొక్కలు జీవనాధారం
- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్

తాండూరు జులై 6(జనంసాక్షి) : పర్యావరణ పరిరక్షణకు కలిసికట్టుగా మొక్కలు నాటు దామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ పేర్కొన్నారు.శనివారం తాండూర్ పట్టణ శాఖ బిజెపి కార్యాలయంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి పురస్కరించుకొని పార్టీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అదేవిధంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారికి పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్

మాట్లాడుతూ మహనీయుల జయంతి పురస్కరించుకుని పార్టీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. మానవాళి మనుగడకు మొక్కలు జీవనాధారం అని పేర్కొన్నారు. మొక్క మొక్కలు నాటడం ద్వారా వాయు కాలుష్యాన్ని అరికట్టవచ్చని సూచించారు.అనంతరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది అని తెలిపారు. మహనీయుల అడుగుజాడల్లో నడుచుకుం దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు బొప్పి శ్రీహరి ,పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం ,ఉపాధ్యక్షులు దోమ కృష్ణ ,మంతటి రాజు ,చిదిరి ప్రకాష్ ,కార్యదర్శి చందు , కోశాధికారి ప్రభద్ జాదవ్ ,జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ బండారి ,పట్టణ కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ గౌడ్ ,శివ శరణప్ప ,కార్యకర్తలు ప్రభాకర్ రెడ్డి (ఎక్స్ ఆర్మీ),సాయి చరణ్(బబ్లు) ,జెట్టూర్ రమేష్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
07 జులై 2024
తెలంగాణ

వర్షం కోసం రైతన్నల ఎదురుచూపులు

- నైరుతి రుతుపవనాలు వచ్చినా చిరుజల్లులే
- ఇప్పటివరకు చెప్పుదగ్గ వర్షాలు లేవ్
- విత్తుపై సందిగ్ధం రైతన్నల ఆవేదన
- అదును దాటుతుందని అన్నదాతల ఆందోళన

హుజూర్ నగర్, జులై 6 (జనంసాక్షి):
వర్షాల కోసం మళ్లీ రైతన్నలు ఎదురుచూసే రోజులు వచ్చాయి. వానాకాలం ప్రారంభమైనా.. నైరుతి రుతుపవనాలు ముందుగానే వచ్చినా.. ఆకాశంలో మేఘాలు రోజూ దట్టంగా కమ్ముకుంటున్నా వాన జాడ మాత్రం కానరావడం లేదు. ఏడు ముందస్తు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెప్పడంతో ఆనందించిన రైతుల ఆశలు నిరాశగానే మిగిలాయి. అన్నదాతలు ఆశగా ఆకాశం వైపు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో విత్తనాలు వేయాలా..? వద్దా..? అసలు వర్షాలు కురుస్తాయా..? కురవవా..? అనే ఆందోళన రైతుల్లో నెలకొన్నది. మృగశిర కార్తె తర్వాత వ్యవసాయ పనులను మొదలు పెట్టుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్తె నుంచి తొలకరి వర్షాలు సమృద్ధిగా కురిసేవి. కానీ, ఈ కార్తెకు ముందు జిల్లా వ్యాప్తంగా చిరుజల్లులు పడగా, ఆ తర్వాత ముఖం చాటేశాయి. వారం రోజులుగా రోజూ మేఘాలు కమ్ముకొస్తున్నాయి. ఉరుములు, మెరుపులు రైతుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. అయితే, అంతలోనే గాలులు వీస్తుండడంతో మేఘాలు తేలి పోతున్నాయి. రోజు ఇదే పరిస్థితి ఉంటున్నది. వర్షాలు కురుస్తాయని ఆకాశం వైపు ఎదురు చూడడం, అంతలోనే మేఘాలు మాయమవుతుండడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. నైరుతి రుతుపవనాల రాకతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతుండడంతో ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ఒకటి, రెండు భారీ వర్షాలు కురవగానే విత్తనాలు వేయాలని చూస్తున్నారు. కాగా , అక్కడక్కడ కురిసిన చిరుజల్లులతో దుక్కులు సిద్ధం చేసుకుంటుండగా, మరికొన్ని చోట్ల విత్తనాలు వేశారు. చాలా ప్రాంతాల్లో ఇప్పటికి దుక్కులు కూడా దున్నలేదు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న ఆశించిన స్థాయిలో పడడం లేదు. ఒకచోట కురిస్తే మరోచోట ఆకాశం నిర్మలంగా ఉంటుంది. విస్తారంగా వర్షాలు కురిస్తే తప్ప భూములు పంటలు పండించేందుకు అనువుగా ఉండదు. తొందరపడి విత్తనాలు విత్తితే అనుకున్న సమయానికి వర్షాలు పడకపోతే నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు చెప్పుకోదగ్గ వర్షాలు లేవు. గత ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల పెట్టిన పంటలకు పెట్టుబడులు కూడా దక్కక అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతన్నలు, ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లోనైనా గత ఏడాది నష్టపోయిన పంటలను పండించుకుందామని కోటి ఆశలతో పంటలు సాగు చేసేందుకు సిద్ధమయ్యారు. కానీ చినుకు జాడ లేకుండా పోయింది.

విత్తనం వేయాలా..? వద్దా..? అయోమయంలో రైతన్నా? కొన్ని ప్రాంతాల్లో దుక్కులు దున్నిన రైతులు విత్తనం వేయాలంటే వెనకా ముందవుతున్నారు. విత్తనం వేసిన తర్వాత వర్షాలు కురవక పోతే మొలకలు రాక మట్టిలోనే విత్తనం మురిగి పోతుందని ఆందోళన చెందుతున్నారు. వర్షాలు లేకపోవడంతో ఎండల తీవ్రత ఎక్కువగానే ఉంది. దీంతో చాలామంది రైతులు విత్తనం వేయడానికి వెనుకడుగు వేస్తున్నారు. ముఖ్యంగా పత్తి, మినుము , పెసర, కంది, మిర్చి వంటి ఆరుతడి పంటలు సాగు చేసే రైతులు ఆచితూచి అడుగులేస్తున్నారు. విత్తనం వేసిన తర్వాత సకాలంలో వర్షాలు కురవకపోతే వేసిన విత్తనం నష్టపోవాల్సి వస్తుందని భావిస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీళ్లు లేక వెలవెలబోయింది. ఈ వానకాలం పంటకు వర్షాలు పడితే తప్పా సాగునీరు ఇచ్చే అవకాశం ఏమాత్రం కనిపించడం లేదు. దీనికి తోడు చెరువులు ,కుంటలు, బోర్లు కూడా ఎండిపోయాయి.

విత్తుపై సందిగ్ధం ..
వర్షాకాలం ప్రారంభానికి ముందే దుక్కి దున్నిన రైతులు విత్తనం వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇక వర్షాలదే ఆలస్యం అనుకున్న తరుణంలో వర్షుడు ముఖం చాటేశాడు. తొలకరితో మురిసిపోయిన రైతు ఆనందం ఆవిరైపోయింది. ప్రస్తుతం వర్షాలు లేక కురిసిన విత్తనం నిలిచేందుకు అవకాశం లేక రైతులు అదును కోసం ఎదురుచూస్తున్నారు.

భారం అంతా వరుణుడి పైనే..
నేటికీ చిరుజల్లులే తప్ప భారీ వర్షాల జాడే లేదు. దీంతో రైతులు వరుణుడు కరుణిస్తే పొలం పనులు ముమ్మరం చేయొచ్చు అని ఆశతో ఉన్నారు. ఆకాశంలో ఒక్కసారిగా మబ్బులు కమ్ముకోవడంతో భారీ వర్షం కురుస్తుందా అన్నట్లు వాతావరణం మారిపోతుంది. చిరుజల్లులు కురిసి నేల తడిసే లోపే వర్షం ఆవిరవుతుంది. నైరుతి రుతుపవనాల ఆగమనంతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుండడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. భారీ వర్షాలు కురిస్తే విత్తనం వేద్దామని రైతన్నలు ఎదురు చూస్తున్నారు.

వర్షం కోసం రైతులు ఎదురుచూపులు..
అప్పుడప్పుడు కురిసిన వర్షాలే తప్ప చెప్పుదగ్గ వర్షాలే కురిసింది లేదు. దీంతో అన్నదాతలు సందిగ్ధంలో పడ్డారు. విత్తనం వెయ్యాలా వద్దా అని ఆలోచిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విత్తనాలు వేస్తే వర్షాలు కురిస్తే గట్టెక్కినట్లు లేదంటే వేసిన విత్తనాలు నష్టపోవాల్సి వస్తుందని రైతులు గుబులు చెందుతున్నారు. ధైర్యం చేసి విత్తనాలు వేసినా సమృద్ధి వర్షాలు కురవపోతే వేసిన విత్తనం భూమిలోనే మురిగిపోయి మొలకెత్తవ్. వర్షాలు ఎప్పుడు కురుస్తాయా అని రైతుల ఆశగా ఆకాశం వైపు చూస్తున్నారు.

అదును దాటుతుందని అన్నదాతల ఆందోళన, ఆవేదన...
సాధారణంగా జూలై మొదటి వారం లోపు 60 శాతం పైగా విత్తన సాగును అధికారులు లక్ష్యంగా పెట్టుకుంటారు. జులై రెండవ వారం లోపు వర్షాధారిత భూముల్లో పంటలు సాగు చేస్తే అదనులో సాగుచేసినట్లేనని లేకుంటే పంటలు బాగా పడేందుకు సమస్యలు తలెత్తుతాయని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఖరీఫ్ అదును దాటుతున్న విత్తనం సాగు ఊపందుకు పోవడంతో రైతులు వరుణుడి కోసం ఎదురుచూస్తున్నారు. ప్రతిరోజు మేఘాలు ఊరించి ఉసురుమనిపిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేఘాలు కమ్ముకుంటున్నాయి కానీ పదునైన వర్షం కురవనందున సకాలంలో పంటల సాగుకు వీలు కావడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ ఏడాదైనా వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఎంతో ఆశగా రైతన్నలు ఎదురు చూస్తున్నరు.

బాలెంల ఘటనపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

విచారణకు ఆదేశం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
సూర్యాపేట మండలం బాలెంల మహిళా గురుకుల కళాశాల విద్యార్థినిల ఆందోళన,కళాశాల ప్రిన్సిపల్ గదిలో బీరు సీసాలు లభ్యమైన ఘటనపై రాష్ట్ర పౌరసరఫరాల, నీటి పారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు.ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ను ఆదేశించారు.మంత్రి ఆదేశాల మేరకు పూర్తి స్థాయి విచారణ కమిటి అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత, కమిటి సభ్యులుగా జడ్పీ డిప్యూటి సీఈవో శిరీష, సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్, ఎస్సీ అభివృద్ధి అధికారి లతను నియమిస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాలు జారీ చేశారు.ఈ ఘటనపై విచారణ జరిపి నివేదికను అందజేయాలని పేర్కొన్నారు.

భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ స్కీమ్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నీటి పారుదల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో నీటి పారుదల శాఖ అధికారులతో నీటి నిల్వలు, లభ్యత, భూసేకరణ పనులపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 68 ఎకరాలలో వెల్లటూరు, చింతలపాలెం మండలంలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ స్కీమ్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు.హూజూర్ నగర్ ఎన్ఎస్పీ క్యాంపులకు సంబంధించి హద్దులు నిర్ణయంపై కోర్టు ఆదేశాలప్రకారం ఆర్డీఓ, ఈఈ,తహసీల్దార్ వివరాలు సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల చీఫ్ ఇంజనీర్ ఓవి రమేష్ బాబు, ఎస్ సీ నర్సింహారావు, ఈఈలు శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు అందించాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.శనివారం కలెక్టరేట్ లో మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీటి సరఫరా ఉండాలని, ఇంటెక్ వెల్ సామర్థ్యం, నీటి సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు.మండలాల వారిగా పైపులైన్లు వాటి సామర్థ్యం రిపేర్లకు తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. కృష్ణానది నది నుండి కృష్ణాపురం, మట్టపల్లి, బుగ్గమాదారం, ఇంటెక్ వెల్స్, పాలేరు నుండి అన్నారిగూడెం, నాయకన్ గూడెం ఇంటెక్ వెల్స్ వాటి మెయింటినెన్స్ గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఎస్సి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రానున్న 25 రోజుల వరకు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు.అనంతరం ఇంట్రా వర్క్స్ లలో బిల్స్, పేమెంట్ విషయం ఎస్సీ వెంకటేశ్వర్లుకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్సీ వెంకటేశ్వర్లు, ఇంట్రా ఈఈ శ్రీనివాస్, గ్రిడ్ అరుణాకర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అరుణాచల గిరి ప్రదక్షిణ బస్సు యాత్రకు సద్వినియోగం చేసుకోవాలి

పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభం

దేవరకొండ జులై 6 జనంసాక్షి:
ప్రయాణికులకు సేవలు విస్తరించడంతో పాటు దేవరకొండ డిపో నుంచి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను నడుపుటకు నిర్ణయం తీసుకున్నట్లు, ఇట్టి అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో మాట్లాడుతూ పుణ్యక్షేత్రాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వెళుండడంతో అరుణాచలం గిరి ప్రదక్షిణకు వెళ్ళు భక్తులకు దేవరకొండ ఆర్టీసీ డిపో తరఫున శుభవార్త అని అన్నారు.దేవరకొండ డిపో నుండి19-07-2024 శుక్రవారం రాత్రి 08.00 గంటలకు దేవరకొండ నుండి బయలుదేరి 20.07.2024 శనివారం ఉదయం 08.00 గంటలకు "కాణిపాకం" స్వామి వారి దర్శనం చేసుకొని, మధ్యాహ్నం భోజనం తరువాత, 2 గంటలకు కాణిపాకం నుండి బయలుదేరి సాయంత్రం 05.00 గంటలకు "శ్రీపురం గోల్డెన్ టెంపుల్ " దర్శనం అనంతరం అదే రోజు రాత్రి 08.30 గంటలకు గోల్డెన్ టెంపుల్ నుండి బయలుదేరి రాత్రి 12.00 గంటల లోపు అరుణాచలం చేరుకొని, తెల్లవారితే ఆదివారం 21 వ తేదీన "పౌర్ణమి" నాడు అరుణాచల 'గిరి ప్రదక్షిణ' పూర్తి చేసుకొని, సాయంత్రం 05.00 గంటలకు దేవరకొండకు తిరుగు ప్రయాణం ఉంటుందని

అన్నారు. తిరిగి తేది: 22.07.24 సోమవారం ఉదయం 08.00 గంటలకు దేవరకొండకు చేరుకుంటుందని అన్నారు.బస్సు చార్జీల వివరాలు: (టోల్ ప్లాజా, బార్డర్ టాక్స్ కలిపి) :

సూపర్ లగ్జరీ బస్సు:
పెద్దలకు 4వేల రూపాయలు,
చిన్నపిల్లలకు 2200 గా ఆర్టీసీ నిర్వహించిందని అన్నారు.తదుపరి సమాచారం కొరకు 7382833031 ఈ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.టీ, టిఫిన్, భోజనం, దర్శనం టికెట్లు మరియు వసతి ఖర్చులు ఎవరివి వారే భరించాలని అన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

కోతుల కోసం గొరిల్లా వేషం

చంద్రుగొండ జులై 6(జనంసాక్షి):
పెద్ద పెద్ద జూపార్కులు, సినిమాలలో మాత్రమే కనిపించే గొరిల్లా ఉన్నఫలంగా జనావాసం లోకి ఎలా వచ్చిందనుకుంటున్నారా...! అయితే మీరు పొరపాటు పడ్డట్టే.. కోతుల బెడద నుండి కాస్త విముక్తి పొందుతారని చంద్రుగొండ లో పంచాయతీ అధికారులు శనివారం సిబ్బంది చేత గోరిల్లా వేషం వేయించి వీధుల వెంట తిప్పారు. చింపాంజీ ఆకారాన్ని గమనించిన వానర గుంపుకు గుండెలు జారీ పరుగులు తీసాయి. అధికారుల ఆలోచనను ప్రజలు అభినందిస్తుండగా... పిల్లలు కేరింతలు కొడుతూ గొరిల్లా వేషం వెనుక పరుగులు పెట్టారు.

పల్లెల్లో గుప్పుమంటున్న గుడుంబా..

- ఒకవైపు గుడుంబా మరోవైపు బెల్ట్ షాపులు
- పల్లెల్లో సంపూర్ణ మద్యపాన నిషేధం కలనేనా?
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ నెరవేరైనా?
- గత ప్రభుత్వంలో గుడుంబా పై ఉక్కు పాదం
- ప్రజా ప్రభుత్వంలో విచ్చలవిడిగా గుడుంబా అమ్మకాలు

మర్రిగూడ, జూలై 6, జనంసాక్షి:
పల్లెల్లో గుప్పుమంటున్న గుడుంబా, అర్ధరాత్రి దాకా జోరుగా అమ్మకాలు ప్రశాంతంగా ఉండవలసిన పల్లెలు గుడుంబా, బెల్ట్ షాప్ వల్ల అర్ధరాత్రి దాకా పల్లెల్లో గొడవలు అరుపులు వినిపిస్తున్నాయి, ఉదయం నాలుగు గంటల నుండి మళ్లీ ఈ అమ్మకాలు కొనసాగిస్తున్నారు, మర్రిగూడ మండల వ్యాప్తంగా పల్లెల్లో మరోసారి గుడుంబా గుప్పు మంటుంది, యువత, నిరుపేదలను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు రెచ్చి పోతున్నారు. విచ్చలవిడిగా గుడుంబా అమ్మకాలు సాగిస్తున్నారు. అంతే కాకుండా స్థానికంగా గుడుంబాను తయారు చేసి ఇతర ప్రాంతాలకు సైతం తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. గుడుంబాకు అలవాటు పడితే అనారోగ్య సమస్యలతో ఫ్యామిలీలు చిన్నాభిన్నం అవుతున్నాయి. గుడుంబా, బెల్ట్ షాప్ ల వల్ల పల్లెల్లో పచ్చని సంసారంలో నిప్పులు కురుస్తున్నాయి. యువకులు మద్యానికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు, ఉన్నత చదువులు చదువుతున్న మంచి భవిష్యత్తు ఉన్న విద్యార్థులు మద్యానికి బానిసలై అనారోగ్యం బారిన పడుతున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎన్నికలలో గెలిచిన తర్వాత పల్లెల్లో బెల్ట్ షాపులు, గుడుంబాను సంపూర్ణం

గా నిషేధిస్తానని హామీ ఇవ్వడం జరిగింది, కానీ నేడు ప్రజా ప్రభుత్వం లో పల్లెల్లో విచ్చలవిడిగా గుడుంబా, బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వంలో గుడుంబా పై ఉక్కు పాదం మోపి పల్లెల్లో సంపూర్ణంగా నిషేధించారు, ఎమ్మెల్యే హామీను అధికారుల నిర్లక్ష్యం వల్ల అమలు కావడం లేదు. గుడుంబా తయారీకి వాడే బెల్లం, పట్టిక కిరాణం దుకాణాలలో విచ్చలవిడిగా అమ్ముతున్నారు, క్వింటాళ్ల కొద్ది బెల్లం కొనుగోలు జరుగుతున్నాయి, .అధికారుల పర్యవేక్షణ లోపం వలన ఈ దందా సాగుతుంది, నాంపల్లి ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతున్నది.

పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- మున్సిపాలిటీలు గ్రామాలలో మూడు రోజులు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం
- గ్రామ స్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలలో పిచ్చి మొక్కలు చెత్తా చెదారాన్ని తొలగించాలి
- కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్లగొండ బ్యూరో,జూలై6, (జనంసాక్షి) :
జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో రానున్న 3 రోజులపాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.శనివారం ఆయన జిల్లా అధికారులు,మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులతో గ్రామాలలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ పై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.గ్రామపంచాయతీ ఆవరణ తోపాటు,ఇతర ప్రభుత్వ సంస్థలు,రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలు లేకుండా తొలగించాలని, చెత్తా,చెదారాన్ని తీసివేయాలని ఇందుకుగాను గడ్డి,పిచ్చిమొక్కలు తొలగించేందుకు గ్రామపంచాయతీలవారిగా గడ్డి కొత యంత్రాలు కొనుగోలు చేయాలని ఆదేశించారు.గ్రామాలలో ఎక్కడ మురికి కాలువలు నిండిపోకుండా చెత్తా,చెదారం అడ్డు రాకుండా తొలగించాలని,ప్రతి ప్రభుత్వ సంస్థ ఆవరణలో శుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి కార్యాలయాలలో తాగునీటిని ఏర్పాటు చేయడమే కాకుండా మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని,అవన్నీ పనిచేసే పరిస్థితికి తీసుకురావాలని, ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపోయినా,వేలాడుతున్నా సరిచేయాలని అన్నారు.బుధవారం వరకు అన్ని గ్రామాలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి శుభ్రంగా ఉంచాలని, గురువారం ప్రజావాణి తర్వాత వీటిని తనిఖీ చేయడం జరుగుతుందని చెప్పారు.జిల్లాస్థాయిలో అన్ని కార్యాలయాల ఆవరణలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని ఇదివరకే చేపట్టడం జరిగిందని, సోమవారం

జిల్లా స్థాయి ప్రజావాణి తర్వాత మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు అన్ని కార్యాలయాలను ఇన్చార్జి అధికారులు తనిఖీ చేయడం జరుగుతుందని వెల్లడించారు.ఎక్కడైనా చెత్తా,చెదారం కనిపించినా, కార్యాలయ ఆవరణలో పరిశుభ్రంగా లేనట్లయితే సంబంధిత జిల్లా అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు.సోమవారం మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఈ సోమవారం సైతం గ్రామపంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని ఆదేశించారు.మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఒక్కో గ్రామపంచాయతీ వారిగా సమగ్రంగా సమీక్ష చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు.అనంతరం మండల స్థాయిలో కో-ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించాలని చెప్పారు.ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించడమే కాకుండా ఆన్లైన్లో సైతం పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర ,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు,తదితరులు ఈ టెలికాన్ఫరెన్సు కు హాజరయ్యారు.

విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెరగాలి

- గుర్తించిన మైనర్ పనులకు సత్వరమే మరమ్మత్తులు
- శాఖల వారీగా సమీక్ష నిర్వహణ
- ఉపాధ్యాయులు వార్డెన్స్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరగాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలు, వసతి గృహాల నిర్వహణ,విద్యా ప్రమాణాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో గుర్తించిన మైనర్ రిపేర్లు, త్రాగునీరు, ఎలక్ట్రికల్ పనులు, మరుగుదొడ్లలో నీటి సదుపాయం, రిపేర్లను ఇంజనీర్లు 15 రోజుల్లో పనులు పూర్తి చేస్తారని అన్నారు.ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యాబోధన అందించాలని సూచించారు. పాఠశాలలు, వసతిగృహల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు విద్యతో పాటు, క్రీడలు నిర్వహించాలని, మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు.ప్రతి పాఠశాల,వసతి గృహంలో కంప్లయింట్ బాక్స్ ఏర్పాటు చేయాలని ఎక్కడ కూడా సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. పాఠశాలలు, వసతి గృహాలు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు విజ్ఞానం పెంపొందే దిశగా కొత్త పుస్తకాలను అందిస్తామని, చదువుతోనే గౌరవ స్థానం దక్కుతుందని, ఉత్తీర్ణత పొందిన విద్యార్థుల్లో 75 శాతం మార్కుల పర్సెంటేజ్ ఉండాలని, అలాగే ప్రతి పాఠశాలలోని విద్యార్థులు 10కి 10 గ్రేడ్ వచ్చేలా భోదన ఉండాలని సూచించారు. ఉపాధ్యాయుల విధి నిర్వహణలో మార్పు కనబడాలని అన్నారు.సంక్షేమ శాఖల వారీగా పలు అంశాలపై సమీక్షించారు.ఈ సమావేశంలో డిటీడీఓ శంకర్, బిసి వెల్ఫేర్ అధికారి అనసూర్య, మైనారిటీ సంక్షేమ అధికారి జగదీశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు ఆర్‌బీఐ జరిమానా

దిల్లీ: ప్రభుత్వరంగానికి చెందిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ కు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జరిమానా విధించింది. ఆర్‌బీఐ మార్గ దర్శకాలను పాటించని కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. రుణాలు, అడ్వాన్సులకు సంబంధించిన నిబంధనల ఉల్లంఘనకు గానూ పీఎన్‌బీపై రూ.1.31 కోట్ల జరిమానా విధించింది. కస్టమర్ల చిరునామాలకు సంబంధించిన రికార్డులను భద్రపరచడంలో పీఎన్‌బీ విఫలమైందని ఓ ప్రకటనలో వెల్లడించింది. బ్యాంక్ పనితీరుపై 2022 మార్చి30న ఆర్‌బీఐ తనిఖీ నిర్వహించింది. ఆ సమయంలో రిజర్వ్ బ్యాంక్ ఆదేశాలు పాటించని బ్యాంకులకు నోటీసులు జారీ చేసింది. బ్యాంకు వివరణతో సంతృప్తి చెందని ఆర్‌బీఐ.. తాజాగా జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకుంది. పీఎన్‌బీ తో పాటు ఇటీవలే గుజరాత్ రాజ్య కర్మచారి కో-ఆపరేటివ్ బ్యాంక్, రోహికా సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ (బిహార్), నేషనల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ (మహారాష్ట్ర), బ్యాంక్ ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌లకు (పశ్చిమ బెంగాల్) ఆర్‌బీఐ జరిమానా విధించింది.

జియో నుంచి కొత్తగా 5జీ డేటా బూస్టర్ ప్లాన్స్

ఇటీవల టెలికాం ఛార్జీలను సవరించిన జియో.. కొత్తగా 5జీ డేటా బూస్టర్ ప్లాన్లను తీసుకొచ్చింది. 1జీబీ, 1.5జీబీ మొబైల్ డేటా ప్లాన్లు రీఛార్జి చేసిన యూజర్ల కోసం వీటిని తీసుకొచ్చింది.వారు ఈ ప్లాన్లతో రీఛార్జి చేసుకుంటే 4జీ డేటాతో పాటు అపరిమిత డేటా సేవలను ఆనందించొచ్చు.కొత్త ప్లాన్లు తీసుకురాక ముందు 5జీ నెట్‌వర్క్ పరిధిలో ఉన్న 5జీ మొబైల్ యూజర్లందరికీ దాదాపు అన్ని ప్లాన్లపై అపరిమిత 5జీ డేటాను జియో అందించేది. ప్లాన్ల సవరణ తర్వాత 2జీబీ ప్లాన్లు రీఛార్జి చేసుకున్న వారికే అనే షరతు విధించింది. ఈ నేపథ్యంలో కొత్త ప్లాన్లను జియో తన వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తెచ్చింది. ట్రూ అన్‌లిమిటెడ్ అప్‌గ్రేడ్ సెక్షన్‌లో వీటిని పొందుపరిచింది.రూ.51, రూ.101, రూ.151 ధరల్లో ఈ మూడు ప్లాన్లు అందుబాటులోకి తెచ్చింది. రూ.51తో రీఛార్జి చేసుకుంటే 3జీబీ 4జీ మొబైల్ డేటా లభిస్తుంది. అపరిమిత 5జీ డేటాను ఆనందించొచ్చు. రూ.101 ప్లాన్‌పై 6జీబీ, రూ.151 ప్లాన్‌పై 9జీబీ డేటా లభిస్తుంది. ప్లాన్ వ్యాలిడిటీనే వీటికి వర్తిస్తుంది. అయితే, రూ.479, రూ.1899 వాల్యూ ప్లాన్లకు ఈ డేటా ప్లాన్లు వర్తించవు. రూ.799 వంటి ఇతర అన్‌లిమిటెడ్ ప్యాక్స్‌కు వర్తిస్తుంది.

పదవీ విరమణ ప్రణాళిక ఎలా ఉండాలి?

పదవీ విరమణ అనేది జీవితంలో ఎవరికైనా ఒక ముఖ్యమైన మైలురాయి. ఇది పని జీవితం నుంచి విశ్రాంతి కాలానికి మారడాన్ని సూచిస్తుంది. కానీ, చాలామంది పదవీ విరమణ అనంతరం ఖర్చులను తట్టుకోవడానికి తగిన ప్రణాళికతో ఉండరు.

భారత్‌లో మెజారిటీ ప్రజలకు పదవీ విరమణ కోసం ఎలా ప్లాన్ చేయాలో ఇప్పటికి తెలియదు. ఇటీవల ఒక ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ నిర్వహించిన సర్వే ప్రకారం.. నలుగురిలో ముగ్గురు భారతీయులు తమ పదవీ విరమణ కోసం పొదుపు చేయడంలో విఫలమవుతున్నారని తేలింది. ఇలాంటి వారు చివరి సంవత్సరాల్లో పిల్లలపై ఆధారపడుతున్నారు. అందుకే పటిష్ఠమైన పదవీ విరమణ పెట్టుబడి ప్రణాళిక ఎవరికైనా అవసరం. పదవీ విరమణ ప్రణాళిక అనేది ఒక ఆర్థిక నిర్వహణ మాత్రమే కాదు. ఇది రిటైరైన వ్యక్తి భవిష్యత్‌ను ఆర్థిక కష్టాలను ఎదుర్కోకుండా జీవితాన్ని గడపడానికి తగిన స్వేచ్ఛను ఇస్తుంది. పదవీ విరమణ ప్రణాళిక ఆర్థిక భద్రతకు మించిన అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అందుచేత, పదవీ విరమణ అనంతరం ఆర్థికంగా సురక్షితమైన, సంతృప్తికరమైన జీవితం గడపడానికి కచ్చితమైన పదవీ విరమణ ప్రణాళిక అవసరం.

పదవీ విరమణ ప్రణాళిక

వృద్ధాప్యంలో ఆర్థిక స్థిరత్వం, స్వాతంత్ర్యం కోసం పదవీ విరమణ ప్రణాళిక చాలా కీలకం. పెరుగుతున్న ఆయుర్దాయం, కుటుంబాలు చిన్నవి కావడం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఆరోగ్య సంరక్షణ ఖర్చులతో సురక్షితమైన పదవీ విరమణ జీవితాన్ని ప్లాన్ చేయడం చాలా అవసరం. పదవీ విరమణ తర్వాత సాధారణ ఆదాయం రావడం ఆగిపోతుంది. సంవత్సరాల తరబడి సేకరించిన పొదుపు మాత్రమే ఆదాయ వనరుగా మిగులుతుంది. అందుచేత ప్రతి ఒక్కరూ పదవీ విరమణ తర్వాత జీవితం కోసం బాగా ఆలోచించదగిన పదవీ విరమణ ప్రణాళికను కలిగి ఉండాలి. పనిచేసే ఉద్యోగ జీవితం నుంచి పదవీ విరమణ చేసిన తర్వాత సౌకర్యవంతమైన జీవనశైలిని అనుభవించడంలో పదవీ విరమణ ప్రణాళిక కీలకపాత్ర పోషిస్తుంది.

పదవీ విరమణ ప్రణాళిక ఎందుకు అవసరమంటే.. ఇది పదవీ విరమణ తర్వాత క్రమమైన ఆదాయం లేనప్పుడు, పాత జీవనశైలి ఏ మాత్రం తగ్గకుండా కొనసాగించడానికి వీలు కల్పిస్తుంది. పదవీ విరమణ జీవితంలో ఆరోగ్య సంరక్షణ, ప్రయాణాలు, విశ్రాంతి కార్యకలాపాలు వంటి ఖర్చులను కవర్ చేయడానికి గణనీయమైన పొదుపు అవసరం. పదవీ విరమణ నిధిని నిర్ణయించేటప్పుడు మీ ప్రస్తుత జీవనశైలి, అభిరుచులు, ఆసక్తులు, పదవీ విరమణ తర్వాత మీ అవసరాలు, మీపై ఆధారపడిన వారి సంఖ్య మొదలైనవాటిని పరిగణనలోకి తీసుకోవాలి. అంతేకాకుండా ప్రతి సంవత్సరం పెరిగే ద్రవ్యోల్బణాన్ని మర్చిపోకూడదు.

ఆయుర్దాయం

పదవీ విరమణ తర్వాత జీవించే కాలం ఎక్కువగానే ఉండే అవకాశం ఉంది. వైద్యరంగ పురోగతి వల్ల పురుషులు, మహిళలు అందరికీ ఆయుర్దాయం పెరుగుతోంది. ఆరోగ్య సంరక్షణ విధానాలు మెరుగవ్వడం వల్ల జనాభాలో సగానికి పైగా 78, అంతకంటే ఎక్కువ సంవత్సరాలు జీవిస్తున్నారు. మెరుగైన ఆరోగ్య సంరక్షణ కార్యకలాపాలు, జీవనశైలిలో మార్పులు వల్ల ఆయుర్దాయంలో పెరుగుదల భవిష్యత్తులోనూ కొనసాగుతుంది. దాంతో అధిక కాలం జీవన వ్యయంతో పాటు ద్రవ్యోల్బణం కూడా కాలక్రమేణా పెరుగుతుంది. పదవీ విరమణ చెందినవారు ఎంత ఎక్కువ కాలం జీవిస్తారో, అంత డబ్బు అవసరం అవుతుంది. సుదీర్ఘ జీవితకాలం కోసం సిద్ధం కావడానికి ఎక్కువ మొత్తాన్ని ఆదా చేయాల్సి ఉంటుంది.

ఆరోగ్య సంరక్షణ

పదవీ విరమణ తర్వాత జీవన వ్యయాలలో వైద్య, ఆరోగ్య రంరక్షణ ఖర్చులు చాలా ముఖ్యమైన అంశం. ఆదాయంలో దాదాపు 15%-20% ఖర్చులు రూపంలో సాధారణ ఆరోగ్య సంరక్షణ కోసం అవుతాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అంతేకాకుండా వయసు పెరిగే కొద్దీ ఆరోగ్య సంరక్షణ ఖర్చులు పెరుగుతాయే గానీ తగ్గవు. ప్రతి రోజూ మందులు, ఆరోగ్య పరీక్షలు, ట్రీట్‌మెంట్స్, కొన్ని దశల్లో ఒక మెడికల్ అటెండెంట్‌ను కూడా నియమించుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి ఖర్చులను ప్రతి ఒక్కరూ పరిగణనలోకి తీసుకోవాలి. భారత్‌లో ఆరోగ్య సంరక్షణ ద్రవ్యోల్బణం దాదాపు 14%. అందువల్ల పదవీ విరమణ కోసం ప్లాన్ చేస్తున్నప్పుడు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కోసం ప్రత్యేక నిధిని కలిగి ఉండడం చాలా అవసరం.

పెట్టుబడి ఎక్కడ

పదవీ విరమణ ప్రణాళికకు అనువైన వివిధ పెట్టుబడి మార్గాలున్నాయి. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్), నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్) వంటి స్థిర రాబడిని అందించే పన్ను ప్రయోజనాన్ని అందించే సంప్రదాయ పథకాలు ఉన్నాయి. ఈక్విటీ-లింక్డ్ సేవింగ్స్ స్కీం (ఈఎల్‌ఎస్‌ఎస్)లు ఎక్కువ రిస్క్‌తో ఉన్నప్పటికీ దీర్ఘకాలికంగా అధిక రాబడికి అవకాశం ఉంటుంది. ఇంకా మ్యూచువల్ ఫండ్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, స్థిరాస్తిలో పెట్టుబడి పెట్టడం కూడా ఎక్కువ పదవీ విరమణ నిధిని సమకూర్చుకోవడానికి అవకాశం ఉంటుంది. ఉదాహరణకు యాన్యుటీ రిటైర్మెంట్ ప్లాన్‌లో పదవీ విరమణ తర్వాత సాధారణ ఆదాయాన్ని పొందడానికి అవకాశం ఉంటుంది. మ్యూచువల్ ఫండ్ ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఎక్కువ నిధిని సమకూర్చుకోవచ్చు. వివిధ పథకాల మదుపు డిపాజిట్లు కాంపౌండింగ్ ప్రయోజనంతో పెట్టుబడులపై స్థిరమైన రాబడిని అందిస్తాయి. అయితే, రిస్క్‌ను తగ్గించడానికి, రాబడిని పెంచుకోవడానికి మీ పెట్టుబడులను వైవిధ్యపర్చడం చాలా కీలకం.

ముందుగానే మదుపు

పదవీ విరమణ కోసం ప్లాన్ చేస్తున్నప్పుడు మీ పెట్టుబడులను వ్యూహాత్మకంగా లెక్కించడం అవసరం. మీ పదవీ విరమణ లక్ష్యాలను నిర్దేశించుకోవడం, విరమణ అనంతరం ఎంత డబ్బు అవసరమో లెక్కించడం, దీనికి పొదుపులను పెంచుకోవడానికి పెట్టుబడులు పెట్టడం వంటివి ఈ ప్రణాళికలో ఉండాలి. పదవీ విరమణ ప్రణాళికలో మదుపును క్రమశిక్షణతో ముందుగానే ప్రారంభించడం ద్వారా అధిక ఆర్థిక ప్రయోజనాన్ని పొందొచ్చు. కాలక్రమేణా గణనీయమైన పదవీ విరమణ నిధిని సమకూర్చుకోవచ్చు. ఉపాధి పొందిన ప్రారంభంలోనే వీలైనంత త్వరగా పదవీ విరమణ వ్యూహాన్ని అమలు చేయడం ఎవరికైనా ఉత్తమం.

ఉదాహరణకు 30వ ఏటనే ప్రతి నెలా రూ.10 వేలను మదుపు చేయడం ఆరంభించి 60 సంవత్సరాలు వయసు వచ్చేవరకు మదుపు కొనసాగిస్తే 12% రాబడితో దాదాపు రూ.3.53 కోట్లు సమకూర్చుకోవచ్చు. అదే 40వ ఏటన రూ.10 వేలతో మదుపు ప్రారంభిస్తే రూ.1 కోటి మాత్రమే సమకూర్చుకునే వీలుంది. ఆలస్యం చేసేకొద్దీ సమకూర్చుకునే నిధి తగ్గిపోతుంది. దీనివల్ల దీర్ఘకాలిక ప్రణాళిక లేకుండా పదవీ విరమణ పొందినవారు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవడమే కాకుండా వారి జీవన నాణ్యతపై రాజీ పడాల్సి ఉంటుంది.

అత్యవసర నిధి

పనిచేసేటప్పుడే కాదు పదవీ విరమణ చెందిన తర్వాత కూడా అత్యవసర నిధి అవసరం చాలా ఎక్కువ పడుతుంది. వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడం చాలా సాధారణం. ఈ వయసు వారికి ఆరోగ్య బీమా ఉన్న అనేక షరతులు, నియమ నిబంధనలు వర్తిస్తాయి. కాబట్టి, దాని మీద పూర్తిగా ఆధారపడలేం. వైద్యపరమైన అత్యవసర పరిస్థితి తలెత్తితే, తగిన చికిత్సను పొందడానికి ఎవరికైనా డబ్బు అవసరం కావచ్చు. సరైన పదవీ విరమణ ప్రణాళికతో, ఊహించని పరిస్థితులను నిర్వహించ డానికి అత్యవసర నిధిని సమకూర్చుకోవాలి.

రుణ బకాయిలు

పదవీ విరమణ ప్రణాళిక.. ఆర్థిక భద్రతకు మించిన అనేక ప్రయోజనాలను అందిస్తుంది. మీ పదవీ విరమణ అనంతర జీవనశైలిని ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనసాగేలా చేయడానికి ప్రతి ఒక్కరూ 60 ఏళ్లు వచ్చేనాటికి రుణ రహితంగా పదవీ విరమణ చేయాలనే లక్ష్యంతో ఉండాలి. ప్రత్యేకించి అధిక వడ్డీ వసూలుజేసే క్రెడిట్ కార్డు రుణాలు, కారు, తనఖా రుణాలు, పిల్లల విద్యా రుణాలు వంటి లేకుండా చూసుకోవాలి. మీ పదవీ విరమణ తర్వాత రుణ బకాయిలు లేకుండా చూసుకోవడం ఎంతో ఆర్థిక భద్రతనిస్తుంది. దీనివల్ల మనశ్శాంతి లభించడమే కాకుండా, అభిరుచులు, ఆసక్తులను చివరి వరకు కొనసాగించడానికి మీకు అవకాశం కల్పిస్తుంది. మీ వారసులపై ఆర్థిక భారం పడకుండా చూసుకుంటుంది.



వాట్సప్ స్కామ్స్ బారిన పడకూడదంటే..

ఈ టిప్స్ ఫాలో అవ్వండి

ఆన్‌లైన్ మోసాలు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతిఒక్కరూ ఉపయోగించే మెసేజింగ్ యాప్ వాట్సప్ ద్వారా జరిగే మోసాలకు హద్దే లేకుండా పోతోంది.ఎంత అప్రమత్తంగా ఉంటున్నా కొత్త పంథాతో కేటుగాళ్లు అమాయకులకు ఎర వేస్తూనే ఉన్నారు. ఫలానా బ్యాంక్‌కు చెందిన వారంటూ సమాచారం సేకరించడం దగ్గర నుంచి స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టేలా ప్రేరేపించడం వరకు అనేక అవతారాలు ఎత్తి డబ్బులు ఎగరేసుకుపోతున్నారు. ఇలాంటి వారి వలలో చిక్కకుండా ఉండాలంటే ఇకపై వాట్సప్‌లో మెసేజ్ చేసేముందు ఈ విషయాలను గుర్తుంచుకోండి. నిర్ధారణ ముఖ్యం: మీకు లాటరీ తగిలిందనో లేదా ఉచితంగా రుణం అందిస్తున్నామనో వ్యక్తిగత వివరాలు సేకరించేం దుకు ప్రయత్నిస్తారు. నిజమేనేమో అని వెంటనే మెసేజ్ చేయకుండా.. నిజంగానే కంపెనీ నుంచి సంప్రదిస్తున్నారా? లేదా? అనే విషయం నిర్ధారణకు వచ్చాకే ప్రతిస్పందించడం ముఖ్యం.లింక్‌లకు దూరంగా: బహుమతులు, డిస్కౌంట్లు అని సందేశం పంపుతూ వాటితో పాటు గంటలోపే మీ వివరాలు అందిచా లని కోరుతుంటారు. అలా వచ్చిన లింక్‌లపై క్లిక్ చేస్తే వ్యక్తిగత సమాచారం వారి చేతికి అందించినట్లే. అంతే కాదు జాబ్ ఆఫర్లు, పెట్టుబడుల సలహాలు అంటూ ఫేక్ అకౌంట్ల నుంచి సమాచారం సేకరించేందుకు ప్రయత్నించే వారు ఎక్కువయ్యారు. వారి బారిన పడకుండా ఉండాలన్నా తెలియని వ్యక్తుల నుంచి వచ్చే సందేశాలను ధ్రువీకరించాకే సంభాషణలు జరపండి.

టూ- స్టెప్ వెరిఫికేషన్:

వాట్సప్‌కు మరింత భద్రత జోడించేందుకు టూ-స్టెప్ వెరిఫికేషన్‌ను ఎనేబుల్ చేసుకోవడం ముఖ్యం. కేటుగాళ్లకు మీ ఫోన్ నంబర్ తెలిసినా అకౌంట్ యాక్సెస్ చేయకుండా ఉండేందుకు ఇది సాయపడుతుంది.

5-10 ఏళ్లలో 2.5 లక్షల కోట్లకు.. డీమార్ట్‌నీ అధిగమిస్తాం : జెప్టో సీఈఓ

దిల్లీ: ప్రముఖ క్విక్ కామర్స్ సంస్థ జెప్టో విస్తరణకు మరింత అవకాశం ఉందని కంపెనీ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు ఆదిత్ పలిచా అన్నారు. సరిగ్గా నిర్వహిస్తే ఇప్పుడున్న రూ.10 వేల కోట్ల వ్యాపారాన్ని రాబోయే 5-10 ఏళ్లలో రూ.2.5 లక్షల కోట్లకు చేర్చగలమన్న విశ్వాసం వ్యక్తంచేశారు. ఆఫ్‌లైన్ రిటైల్ విభాగంలో అగ్రగామిగా ఉన్న డీమార్ట్‌ను సైతం 18-24 నెలల్లో అధిగమించగలమన్న ధీమా వ్యక్తంచేశారు. దిల్లీలో నిర్వహించిన జేఐఐఎఫ్ ఫౌండేషన్ డే కార్యక్రమంలో ఈ మేరకు పలిచా మాట్లాడారు.దేశంలో కిరాణా, గృహ అవసర వినియోగ వస్తువుల మార్కెట్ అన్నిటికంటే పెద్దదని పలిచా అన్నారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లో విక్రయించే అన్ని కేటగిరీ వస్తువుల కంటే మించిన మార్కెట్ ఇది అని పేర్కొన్నారు. వాటిల్లో విక్రయించే ఎలక్ట్రానిక్స్, దుస్తులు, ఫర్నీచర్ విక్రయాలన్నింటినీ రెట్టింపు చేసినా ఈ మార్కెట్‌ను అందుకోవడం అసాధ్యమన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 650 బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ మార్కెట్ 9 శాతం వార్షిక వృద్ధితో 2028-29 నాటికి 850 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేశారు.2023 ఆర్థిక సవత్సరంలో రూ.2వేల కోట్లుగా ఉన్న జెప్టో ఆదాయం ఏడాదిలోనే ఐదింతలు పెరిగిందని పలిచా పేర్కొన్నారు. మేం చక్కగా వ్యాపారం చేస్తే ప్రస్తుతమున్న రూ.10 వేల కోట్లుగా ఉన్న ఆదాయాన్ని ఐదు పదేళ్లలోనే రూ.2.5 లక్షల కోట్లకు చేర్చగలమన్న విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. సరైన వైఖరితో వ్యవహరించే వ్యక్తులను నియమించుకోవడం ఒక్కటే తమ ముందు ఉన్న అతిపెద్ద సవాలు అని పేర్కొన్నారు.

ప్రస్తుతం క్విక్ కామర్స్ మార్కెట్‌లో (10 నిమిషాల డెలివరీ) జెప్టోకి 29 శాతం మార్కెట్ వాటా ఉంది. జొమాటోకు చెందిన బ్లింకిట్ 40 శాతం వాటాతో అగ్రగామిగా కొనసాగుతోంది. ఇన్‌స్టామార్ట్ మిగిలిన వాటా కలిగి ఉంది. గత నెలలో సుమారు 665 మిలియన్ డాలర్లు సమీకరించిన జెప్టో.. త్వరలో ఐపీఓకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. మరోవైపు 2025 నాటికి సరకుల డెలివరీ కోసం వినియోగించే గిడ్డంగులను రెట్టింపు చేయాలని ప్రణాళిక వేసుకుంది.

కేరళలో 'మెదడును తినే అమీబా'.. మరో కేసు నమోదు

కోజికోడ్: 'మెదడును తినే అమీబా అనే అరుదైన వ్యాధి కేరళలో కలకలం సృష్టిస్తోంది. ఈ వ్యాధి బారిన పడి బుధవారం 14 ఏళ్ల మృదుల్ అనే ఓ బాలుడు మృతి చెందగా తాజాగా మరో కేసు నమోదైనట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

దీంతో మొత్తం కేసుల సంఖ్య నాలుగుకు చేరింది.

కోజికోడ్ జిల్లాలోని పయోలి ప్రాంతంలో నివసిస్తున్న మరో 14 ఏళ్ల బాలుడికి ఈ వ్యాధి సోకడంతో చికిత్స అందిస్తున్నట్లుగా వైద్యులు పేర్కొన్నారు. ప్రస్తుతం అతడి పరిస్థితి మెరుగవుతోందని వెల్లడించారు. శుక్రవారం ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఉన్నత స్థాయి వైద్యాధికారులతో చర్చలు జరిపారు. అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పిల్లలు ఎక్కువగా ఈ వ్యాధి బారిన పడుతున్నందున నీటికుంటలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.

కలుషిత జలాల్లో ఉండే అమీబా బ్యాక్టీరియా ముక్కు ద్వారా శరీరంలోకి ప్రవేశించినప్పుడు అమీబిక్ మెనింజో ఎన్‌సెఫలైటిస్ వ్యాధి సోకుతుంది. ఈ ఏడాది మేలో మలప్పురంలో ఐదేళ్ల ఓ బాలిక, జూన్‌లో కన్నూర్‌లో 13 ఏళ్ల మరో బాలిక ఇదే వ్యాధితో మరణించడం గమనార్హం. 2017, 2023ల్లో అలప్పుజ జిల్లాలో అమీబిక్ మెనింజో ఎన్‌సెఫలైటిస్ కేసులు నమోదయ్యాయి.

హాథ్రస్ తొక్కిసలాట.. తొలిసారి మీడియా ముందుకు భోలేబాబా

దిల్లీ: ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన హాథ్రస్ తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన సంగతి తెలిసిందే. దాంతో 'భోలే బాబా' పేరు దేశమంతా మారుమోగిపోయింది.ఈ నేపథ్యంలో ఆయన తొలిసారి మీడియా ముందుకు వచ్చారు. ఆ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.''జులై 2 ఘటనతో మేం చాలా వేదనకు గురయ్యాం. ఈ క్లిష్ట సమయంలో ఆ భగవంతుడు బాధను భరించే శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. తొక్కిసలాటకు బాధ్యులైన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని నేను నమ్ముతున్నాను. నాకు ప్రభుత్వంపై విశ్వాసం ఉంది. మృతులు, గాయపడిన కుటుంబాలకు అండగా ఉండాలని కమిటీ సభ్యులకు సూచించాను'' అని మీడియా ముందు మాట్లాడారు. అలీగఢ్‌తోపాటు హాథ్రస్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రతి మంగళవారం సత్సంగ్ పేరుతో బాబా ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతుంటారు. వేల సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. కొన్నిసార్లు లక్షల్లో జనం వస్తుంటారు. జులై 2న హాథ్రస్‌లో నిర్వహించిన సత్సంగ్‌కు 80వేల మందికి ఏర్పాట్లు చేయగా.. రెండున్నర లక్షలమంది హాజరయ్యారు. 'సేవాదర్ ఆర్మీ'గా పిలిచే బృందం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇక ఆ రోజు ముఖ్యసేవాదర్‌గా ఉన్న దేవ్‌ప్రకాశ్ మధుకర్ శుక్రవారం రాత్రి దిల్లీలో పోలీసుల ముందు లొంగిపోయాడు. పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్‌లో అతడే ప్రధాన నిందితుడిగా ఉన్నాడు.

దాడులతో హింసాకాండకు దిగడం దారుణం

రేపు మీకు కూడా ఇదే గతి పడుతుంది జాగ్రత్త

కడప రిమ్స్‌లో వైసిపి కార్యకర్తకు జగన్ పరామర్శ

టిడిపి కక్షపూరిత దాడులకు పురిగొల్పుతోందని విమర్శలు

పులివెందుల,జూలై6 (జనంసాక్షి):

దాడుల సంప్రదాయాన్ని ఆపాలని, లేకపోతే రేపు మీకు ఇలాంటే గతి పడుతుందని వైఎస్సార్ సీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్ శనివారం కడప జిల్లా పర్యటనకు వెళ్లారు. ఈ క్రమంలో కడప రిమ్స్‌కు వెళ్లి వెంపల్లిలో ప్రత్యర్థుల దాడిలో గాయపడిన వైసీపీ కార్యకర్త అజయ్‌కుమార్ రెడ్డిని వైఎస్ జగన్ పరామర్శించారు. బాధితుడికి తాము అండగా ఉంటామని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. బాధితుడి గాయాలు, మెడికల్ కండీషన్ పై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. '25 ఏళ్ల యువకుడు అజయ్ కుమార్ రెడ్డిని టీడీపీ శ్రేణులు దారుణంగా కొట్టాయి. ఎందుకంటే తను వైఎస్సార్ సీపీ పార్టీకి ఓటు వేశాడని, అదే పనిగా కావాలని వాహనాల్లో వెంపల్లెకు వచ్చి అతడి బైక్ అడ్డుకుని దాడికి పాల్పడ్డారని వైఎస్ జగన్ ఆరోపించారు. పాతికేళ్ల యువకుడిపై ఎందుకంత కోపం, వైసీపీకి సంబంధించిన వ్యక్తులు కనిపిస్తే ఇలాగే దాడులు చేస్తారా అని మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఇలా దాడులు చేసి అమాయకులపై నిర్దాక్షిణ్యంగా దాడులు చేసి ఆసుపత్రి పాలు చేస్తే మీకు కలిగే ప్రయోజనం ఏముంది, ఏం సాధిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఎన్నో ఎన్నికలు జరిగాయి, కానీ పులివెందులలో తొలిసారి తమకు ఓటు వేయని వారిపై ఇలాంటి దాడులు చేయడం కరెక్ట్ కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి భయాందోళన కలిగించే చర్యలకు దిగుతున్నారు. ఇప్పుడు మీరు వేస్తున్న బీజం, చేసే పనులు రేపు పొద్దున టీడీపీ కార్యకర్తలకు చుట్టుకుంటుంది. ఇలా భయందోళన కల్పిస్తే తనకు ప్రయోజనం ఉందని భావిస్తున్నారు. కానీ చంద్రబాబు దయచేసి ఈ చెడు సంప్రదాయాన్ని తప్పకుండా ఆపేయండి. ఎప్పటికీ మీరే అధికారంలో ఉండరు. శిశుపాలుడి పాపాల్లా పెరిగిపోతున్నాయి. వీటిని గమనిస్తున్న ప్రజలు, ఇప్పుడు దెబ్బతిన్న వారు రేపు అటువైపు ఇలాంటి దాడులు చేయడానికి చంద్రబాబు బీజం వేస్తున్నారు. నాయకులుగా మేం ఇలాంటి చర్యలకు దిగకూడదు. దయచేసి వీటిని ఇక్కడితో ఆపేయాలి. లేకపోతే భవిష్యత్తులో టీడీపీ శ్రేణులపై దాడులకు ఇవి ప్రేరేపిస్తున్నాయని' వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ధ్యాహ్న భోజన పథకం సరిగ్గా అమలు కావడం లేదని వైఎస్ జగన్ ఆరోపించారు. 90 మంది చిన్నారులు ఆసుపత్రుల్లో చేరుతున్నారు. వారికి బ్యాగులు, కిట్లు సైతం సరిగ్గా పంపిణీ చేయడం లేదని విమర్శించారు. మాకు రావాల్సిన 10 శాతం ఓట్లు మీకు ఎందుకు పడ్డాయంటే, చంద్రబాబు ఇచ్చిన మోసపూరిత హామీలే కారణం. స్కూళ్లు ప్రారంభమయ్యాయి. కానీ అమ్మ ఒడి డబ్బులు ఇంకా అకౌంట్లో వేయడం లేదన్నారు. ప్రతి ఇంటికి రూ.3 వేల నిరుద్యోగ భృతి కోసం జాబ్స్ లేని యువత ఆశగా ఎదురుచూస్తోంది. కావాలంటే ఇలాంటి హామీలు నెరవేర్చాలి కానీ తమకు ఓటు వేయలేదనన కక్షతో దాడులు చేయడం సరికాదని వైఎస్ జగన్ హితవు పలికారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
07.07.2024

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై పోరాడుతాం

ఉచిత కంటి పరీక్షలు

అర్మూర్,జూలై 6 (జనంసాక్షి): ఆర్మూర్ పట్టణంలో లోని జర్నలిస్టులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నవనాథపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు .ఈ ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు అశోక్ రెండు నిమిషాల పాటు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మంచిర్యాల నరేందర్ టియుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు సంజీవ్‌లు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి నవనాథపురం ప్రెస్ క్లబ్ అండగా ఉంటుందని అన్నారు.జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కై పోరాడుతామన్నారు .జర్నలిస్టులు ఐక్యతతో ఉండి సమస్యల సాధనకు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రముఖ శ్రీ బాలాజీ ఐ కేర్ ఆస్పత్రి నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది ఉపాధ్యక్షుడు ముద్ర కోలా వినోద్, జనరల్ సెక్రెటరీ మహేష్ కుమార్ ,క్యాషియర్ గోజురు మహిపాల్, కార్యవర్గ సభ్యులు రాజేందర్ ,దినేష్ ,సురేష్ బాబు ,టి యు డబ్ల్యూ ఉపాధ్యక్షుడు సంజీవ్ పార్థమ్ ,సీనియర్ పాత్రికేయులు సాత్పూర్ శ్రీనివాస్ ,విన్సెంట్ ,గణేష్ గౌడ్, శ్రావణ్ ,చరణ్ గౌడ్ ,బారడు గణేష్, గటాడి అరుణ్ ,షికారి శ్రీనివాస్ ,మిరియాల వెంకటేష్ ,చిరంజీవి, ముఖేష్ ,సురేష్ ,లిక్కి శ్రావణ్ ,అశోక్ ,వినోద్, రాజ్ కుమార్ ,కిరణ్ ,నితీష్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తికి ఘనస్వాగతం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): సుజోయ్ పాల్ తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ కార్యనిర్వాహక ఛైర్మన్ రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ మెంబర్ కార్యదర్శి పంచాక్షరి శనివారం నిజామాబాద్‌కు వెళ్లే సమయంలో కామారెడ్డిని సందర్శించి న్యాయాధికారులందరితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన జిల్లా న్యాయమూర్తి డా.సి.వి.ఆర్.ఆర్.వర ప్రసాద్ స్వాగతం పలికారు. అదనపు జిల్లా జడ్జి లాల్‌సింగ్ శ్రీనివాసనాయక్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, సీనియర్ సివిల్ జడ్జి నాగరాణి, జూనియర్ సివిల్ జడ్జిలు టి.సుధాకర్, దీక్షా, అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, టౌన్ సిఐ చంద్రశేఖర్‌రెడ్డిస్వాగతం పలికారు.

మెరిట్ స్కాలర్‌షిప్.. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందజేత

ఆర్‌జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని, జనంసాక్షి : ప్రతి ఏడాది అందించే మెరిట్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెక్కులను రామగుండం ఏరియా-1 జీఎం చింతల శ్రీనివాస్ చేతుల మీదుగా చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ కటకం ప్రభాకర్, చైన్మెన్, జీడికే ఓసీ-5లో పని చేస్తున్న వారి కుమార్తె కటకం మాధురి ఎన్.ఐ.టి, పాట్నాలో రెండవ సంవత్సరం చదువుతున్న వారికి మెరిట్ స్కాలర్ షిప్ చెక్కు రూ.10వేలు అందించారు.అదే విధంగా కొండ బత్తిని నరేందర్, డిప్యూటీ సుపరింటెండెంట్, (జీఎం ఆఫిస్) వారి కుమారుడు కొండ బత్తిని నిఖిల్, ఐ.ఐ.టీ. కరక్‌పూర్ రెండవ సంవత్సరం ఫీజు రీయింబర్స్ కింద రూ.5వేల చెక్కు అందించటం జరిగింది. జి.ఏం మాట్లాడుతూ చదువులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని అభినందించారు. సింగరేణి లో పని చేయుచున్న ఉద్యోగుల, అధికారుల పిల్లలు ఉన్నత చదువులలో రాణించుటకు కృషి చేయుచున్న వారి తల్లి దండ్రులను అభినందించారు. ఇదే స్ఫూర్తి ని మిగతా వారు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓటు జీఎం రామ్‌మోహన్, పర్సనల్ (ఏజీఎం) లక్ష్మినా రాయణ, సర్వే అధికారి ప్రభాకర్, సిఎం.ఓ .ఐ.ప్రతినిధి తోట అంజయ్య, ఏఐటీయుసి రాజు, సీనియర్ పి.ఓ శ్రావణ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

అవినీతిపరుల భరతం పడతాం

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు.

కరీంనగర్ బ్యూరో, జూలై 06 (జనంసాక్షి) అవినీతిపరుల భరతం పడతామని వారికి వదిలేది లేదని కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హెచ్చరించారు. శనివారం కరీంనగర్ ప్రెస్ భవన్ లో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్‌లో అత్యంత దుర్మార్గమైన అవినీతి జరుగుతున్నదని రిఫ్రాం కార్పొరేషన్, క్లీన్ ఆఫ్ కార్పొరేషన్ ద్వారా అవినీతిని కడిగి వేయడం మా ధర్మం కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. మా తండ్రి జగపతిరావుకు ఒక మంచి మిత్రుడు ప్రభాకర్ మంచి రచయిత... ఇటీవల ఆయన ఒక పుస్తకం రాశారు. అందులో మా తండ్రి జగపతిరావు , మా పెద్దనాన్న కొండల్ రావుల పేర్లు రాశారు. జగపతి రావు, కొండల్ రావు వాళ్ళు నాకు అత్యంత మిత్రులు అని ప్రభాకర్ రావు అన్నారు. ఆయన కరీంనగర్ కార్పొరేషన్ మొత్తం అవినీతి మాయం ఐపోయిందని కరీంనగర్ ప్రజలు కోడైకొస్తున్నారని ఈ అవినీతికి సునీల్ రావు అన్నారు. మంచిర్యాల చౌరస్త పోదాం బాబు జడ్జీవన్ రామ్ విగ్రహం నిలబడి పది మంది పిలిచి అడుగుదాం..అందరూ అవినీతి, అన కొండ సునీల్ రావు అంటారని అన్నారు. కరీంనగర్ చరిత్రలో కూడా ఇంత అవినీతి ఎప్పుడు జరగలేదని గత నాలుగు రోజులుగా నేను వందల మందిని కలిశాను. ఎక్కడ చుసిన అవినీతి మాట విన్నాను. అందుకే పాత్రికేయ మిత్రులా ద్వారా ప్రజలుకు తెలియజేసి దీని మీద ఒక్క పోరాటం చేస్తామని ఇదే మనం చేసే రిఫార్మ్, ఇదే మనం చేసే క్లీనప్ అన్నారు. గుడ్ మార్నింగ్ కరీంనగర్ కార్యక్రమం ద్వారా ప్రతి రోజు ఒక వార్డ్ కు వెళ్లి ప్రతి రోజు గడప గడపకు కాంగ్రెస్ ద్వారా వెళ్లి అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని నాయకులు, అధికారులు ఎలా పని చేస్తున్నారని ఇబ్బందులు ఏమైన ఉన్నాయా అని అడిగి అవి పరిష్కారమయ్యే విధంగా చూస్తామన్నారు. పిల్లల కు ఏమైనా ఇబ్బందులు, కుటుంబాలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకుంటామని బస్టాండ్ లో, మున్సిపల్ కార్పొరేషన్ లో, అంబేద్కర్ స్టేడియంలో, ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో, ఎల్ ఎండి వాకింగ్ ఏరియాలో సర్కస్ గ్రౌండ్లో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేసి అందులో వచ్చిన సమస్యలను ఈ రకమైన సమస్య, ఎలాంటి అవినీతి జరిగిందని ప్రతిరోజు సాయంత్రం ఫిర్యాదులు చదివి తెలుసుకుంటామని అధికారుల పైన కానీ, నాయకుల పైన గాని అవినీతిలో భాగస్వాములు ఉంటే దర్యాప్తు సంస్థలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన భూకబ్జాలు గాని, ఏలాంటి అవినీతి జరిగిందని ఫిర్యాదు వస్తే మా మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోతామని బినామీ పేర్ల మీద ఉన్న ఆస్తులను జప్తు చేయడమే మా కాంగ్రెస్ పార్టీ ధర్మం, ధ్యేయం అని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు.

దాసరి ఉష,హన్మయ్యలపై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలి

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆమె ప్రచార రథం ఢీకొని మహిళ తీవ్ర గాయాలు బాధితురాలికి న్యాయం చేయాలి.. బొంకూరి కైలాసం డిమాండ్

పెద్దపల్లి జూలై 06(జనంసాక్షి): ఎన్నికల సమయంలో ప్రచార రథం ఢీకొని చావుబతుకుల్లో కొట్టు మిట్టాడుతున్న బాధితురాలికి న్యాయం చేయాలని, ఆమె దుస్థితికి కారణమైన దాసరి ఉష, ఆమె తండ్రి హన్మయ్యపై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి కైలాసం డిమాండ్ చేశారు. శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2023 అక్టోబర్ 20న పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉష ప్రచార రథం ఢీకొని గ్రామానికి చెందిన జిల్లాల అంజమ్మ తీవ్రంగా గాయపడి అచేతన స్థితిలో ఉందన్నారు. అప్పట్లో బాధితురాలికి పూర్తి వైద్య ఖర్చులు, కోలుకునే వరకు తామే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చిన ఉష, హమ్మయ్య అప్పుడు వైద్యం చేయించారని తెలిపారు. వైద్యం పూర్తి స్థాయిలో అందక తిరిగి బాధితురాలికి ఆపరేషన్ అవసరం ఏర్పడిందని, ఈవిషయంపై తాము మర్యాదపూర్వకంగా అడిగితే హేళన చేశారని వాపోయారు. దళితులమనే భావనతో చులకనగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం సుద్దులు చెప్పే ఉష బాధిత మహిళ పట్ల ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. దగా పడ్డ మహిళకు అధికారులు న్యాయం చేయాలని, ప్రచార రథాన్ని వాడిన దాసరి ఉష బాధితురాలికి వైద్యం పూర్తి స్థాయిలో చేయించాలని డిమాండ్ చేశారు. స్పందించకుంటే బాధిత మహిళ పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కరుణాకర్, చంద్రయ్య, ఆనంద్, దేవయ్య, నందయ్య, జనార్ధన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుగా కేకే

రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేకే కూతురు జిహెచ్ఎంసి మేయర్ గా ఉన్న గద్వాల్ విజయలక్ష్మి కూడా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే. కెకె రాజ్యసభ ఎంపీగా తన పదవీకాలం ఇంకా రెండేండ్లు మిగిలి ఉండగానే రాజీనామా చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యానని... ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేశాను అని తెలిపారు.

జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..

ఆర్మా అధికారులకు సమాచారం వచ్చింది. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. వీరిని పసిగట్టిన టెర్రరిస్టులు కాల్పులు జరిపారు.జవాన్లు సైతం ఎదురు కాల్పులు జరపడంతో ముగ్గురు ఉగ్రవాదులను వారి రహస్య స్థావరంలో మట్టుబెట్టారు. అయితే ఈ ఎన్‌కౌంటర్ ఓ సైనికులు సైతం ప్రాణాలువిడిచాడు. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

దాసరి ఉష గృహనిర్బంధం

సత్యాగ్రహ దీక్ష చెప్పటిన బీఆర్ఎస్ నాయకురాలు

పెద్దపల్లి (జనంసాక్షి): నిరుద్యోగులకు ఉద్యోగాలు కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉషా ను అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయ డంతో ఇంట్లోనే సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగాఉష మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ చెప్పడం జరిగిందనీ ఎన్నికల తర్వాత అసలు జాబ్ క్యాలెండర్ లేదు నిరుద్యోగులను పట్టించుకోవడం లేదు ఈ ప్రభుత్వం అంటూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తత్వం వలన విద్యార్థులకు భరోసా లేకుండా పోయిందన్నారు.యువకులందరికీ ద్యోగాలు ఇస్తాం అని మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేడు విద్యార్థులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టిఎస్పి జిఎస్ గ్రూప్- 2 పోస్ట్ ఫోన్ చేయండి గ్రూప్ -1 ఎగ్జామ్ లో 1 ఈస్టు 50 ప్రకారం తీసుకునే బదులు 1 ఈస్ట్ 100 నిష్పత్తి ప్రకారం మెయిన్స్ కి సెలక్షన్ చేసుకోండి అంటున్నారు ఈ మాట నిరుద్యోగులు అన్నమాట కాదు ఈ మాటలు అక్షరాల ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నమాట అధికారం చేతిలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులను పట్టించుకోవడం లేదు మాదిగ శక్తి సామాజిక వ్యవస్థాపకులు బొంకూరి సన్నీ మద్దతుగా నిలిచారు,బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు..

ప్రజ్ఞానందను ఆదర్శంగా తీసుకోవాలి

చెస్ టోర్నమెంట్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, జులై 06 (జనంసాక్షి): భారత యువ చెస్ సంచలనం, గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞా నందను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని చెస్ టోర్నమెంట్ లో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శనివారం రోజు తిమ్మాపూర్ మండలం అలుగునూరు గ్రామంలోని లక్ష్మీనరసింహ గార్డెన్లో జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ స్టేట్ ఓపెన్ అండ్ యూ 13 చెస్ టోర్నమెంట్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... చెస్ ఆట మేధస్సుకు పదునుపెడుతుందని ఏకాగ్రత, మేధాశక్తి పెరగడానికి దోహదపడుతుందని తెలిపారు. దివ్యాంగులతో పాటు అనారోగ్యం భారిన పడిన వారు చెస్ ఆడితే ఉత్తేజం, ఉల్లాసం కలు గుతుందని ఏదైనా చిన్నప్పటి నుంచి నేర్చుకుంటేనే అలవడుతుందని తనకు చెస్ ఆడడం రాదని, ఇక నుంచి నేర్చుకొని తీరుతానని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి చెస్ టోర్నమెంట్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ కు వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంగెం లక్ష్మణరావు, కార్పొరేటర్ కమల్జిత్ కౌర్, తహసిల్దార్ కనకయ్య, జీనియస్ చెస్ అకాడమీ టోర్నమెంట్ డైరెక్టర్ కంకటి అనుప్, ఫౌండర్ కంకటి కనకయ్య, పాల్గొన్నారు.

సీఎం కేజ్రీవాల్ బెయిల్ నిలిపివేయడం ఆందోళనకరం

ఆచరిస్తున్న అసాధారణ పద్ధతులపై జోక్యం చేసుకోవాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డీవై చంద్రచూడ్‌కు లేఖ రాశారు.లిక్కర్ కేసులో కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు మంజూరు చేసిన బెయిల్ ఆర్డర్ ఉత్తర్వులు ఆప్‌లోడ్ చేయడానికి ముందే ఢిల్లీ హైకోర్టులో ఈడీ ఎలా సవాల్ చేసింది?, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుధీర్ కుమార్ జైన్ ఈడీ సవాల్‌పై ఎలా విచారణ చేపట్టి ఆర్డర్‌ను హోల్డ్‌లో ఉంచారు? బెయిల్ అమలును ఎలా నిలిపివేశారు? అని ప్రశ్నించారు. భారత న్యాయవ్యవస్థ చరిత్రలో ఇలాంటివి ఎప్పుడూ చూడలేదని, ఇది న్యాయవాదుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించిందని 9 పేజీల లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా న్యాయవాదుల సమర్పణలను న్యాయమూర్తులు తమ ఆదేశాలలో రికార్డ్ చేయడం లేదని న్యాయవాదులు ఆరోపించారు. ఇది కోర్టు చరిత్రలో మొదటిసారి అని, ఇది చాలా అసాధారణమైనదని పేర్కొన్నారు. దీనిని సరిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు.

భావితరాలకు ఆదర్శం శ్యాం ప్రసాద్ ముఖర్జీ

స్వాతంత్ర్య సమరయోధుడి జయంతి సందర్భంగా నివాళులు అర్పించి మొక్కలు నాటిన నాయకులు

వేములవాడలో..

ఎడపల్లిలో..

కామారెడ్డిలో..

మాల్లాపూర్‌లో..

పెద్దపల్లిలో..

జూలపల్లిలో..

జనసంఘ్ వ్యవస్థాపకుడు డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతిని ఊరూరా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి, మొక్కలు నాటారు. వేములవాడ అర్బన్ మండలంలోని సంకపల్లి గ్రామంలో భాజపా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు ఆయనచిత్రపటానికి నివాళు లర్పించారు.అమ్మ అనే పేరుతో ఆ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మల్లాపూర్‌లో మండలం కేంద్రంలో అమ్మ పేరుపై మొక్కను నాటే కార్యక్రమం ప్రధాని మోదీ పిలుపు మేరకు బీజేపీ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు మొక్క నాటడం జరిగింది.శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి రోజున నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో నిర్వహించాలనీ అన్నారు. దేశంకోసం ప్రాణాలను సమర్పించిన శ్యామప్రసాద్ ముఖర్జీ అడుగుజాడల్లో భావితరం నడవాలని భారతీయ జనతా పార్టీ మునిసిపల్ శాఖా అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ పిలుపునిచ్చారు. ప్రధాని పిలుపు మేరకు అమ్మకోసం ఒక మొక్క కార్యక్రమంలో చందపల్లిలో ఆయన మొక్కలు నాటారు. జూలపల్లిలో బిజెపి మండల అధ్యక్షులు కోప్పుల మహేష్ ఆధ్వర్యంలో జయంతిని పురస్కరించుకొని నాయకులు చిత్రానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కామారెడ్డిలో శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయ ఆవరణలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి శనివారం మొక్కలు నాటి, ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎడపల్లిలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి ప్రధాని మోదీ పిలుపు మేరకు బూత్ అధ్యక్షులు సుధాకర్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటారు.

సింగరేణి యాజమాన్యానిది నిరంకుశ విధానం

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథ్

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి యాజమాన్యం కార్మికుల పైన ఆధిపత్యాన్ని చలాయించేందుకు మరో కుట్ర చేసింది. ఏ ప్రభుత్వ రంగ సంస్థలో లేని విధంగా సింగరేణి యా జమాన్యం ప్రమాదాల విషయంలో ఎల్లోకార్డు, ఎరుపురంగు కార్డు పేరుతో ఉత్తర్వులను జారీ చేసింది.ఈ ఎల్లోకార్డు, ఎరుపు రంగు కార్డుల పేరుతో కార్మికులను వేధించేందుకు, చార్జిషీట్లు, సస్పెండ్ల పేరుతో ఉద్యోగాల నుంచి తొలగించేందుకు ఈ కుట్ర చేస్తుందని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు కె.విశ్వనాథ్ పేర్కొన్నారు. ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేకమైన సర్కులర్‌గా భావిస్తున్నామన్నారు. సింగరేణిలో ప్రమాదాలు జరుగుతున్నాయంటే అది పూర్తిగా సేఫ్టీ డిపార్ట్మెంట్ వైఫల్యం మూలంగానే జరుగుతున్నాయని తెలిపారు. సింగరేణి గుర్తింపు సంఘం ఇప్పటికైనా ఈ సర్కులర్‌పై మాట్లాడాలని తెలిపారు.గుర్తింపు సంఘం వైఖరి ఏమిటో బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేసున్నామ న్నారు.తక్షణమే యాజమాన్యం కార్మిక వర్గానికి వ్యతిరే కంగా ఉన్న నిరంకుశ సర్కులర్‌ను వెంటనే ఉపసం హరించుకోవాలని లేనట్లయితే సింగరేణి యాజమాన్యం గత పోరాట చరిత్రను తిరిగి చూడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నామని పేర్కొన్నారు.

హైడ్రాలజీ ప్రాజెక్ట్‌పై శిక్షణ..

గోదావరిఖనిజనంసాక్షి: సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా పరిధి బంగ్లోస్ ఏరియా ఇల్లందు క్లబ్‌లో తెలంగాణ ప్రభుత్వ భూగర్భ జల శాఖ నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్‌జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, విశిష్ట అతితులుగా డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ మహేష్‌కుమార్, టెక్నికల్ ఎక్స్‌పర్ట్ నాగేశ్వరరావు, (గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్) సుబ్బారావు,మాజీ డైరెక్టర్ (గ్రౌండ్ వాటర్ బోర్) పెద్దపల్లి జిల్లా గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ ఇంచార్జి బి.ఉమాదేవి హాజరయి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ 'తెలంగాణ రాష్ట్రంలోని భూగర్భ జలశాఖ నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం సంతోషించంగా ఉందన్నారు.భూగర్భ జలవనరులు అంతరించి పోకుండా బోర్ వెల్స్ విశ్లేషణ,పరీక్ష దాని పూర్తి డేటా ఇంటర్‌ప్రెటేషన్‌పై పంపింగ్ పరీక్షలు, వివిధ భూగర్భ నీటి సాంద్రత పరీక్షలను నిర్వహించడం,అక్విఫెర్ పారామీటర్ నిర్ధారణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అసిస్టెంట్ హైడ్రలజిస్ట్ సి.హెచ్.వేణు, ఆంజనేయప్రసాద్, పైడి రాజు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధిని నియంత్రించాలి

సీజన్ వ్యాధులను నివారణకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి: రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్

నిజామాబాద్, బ్యూరో జూలై 06 (జనంసాక్షి): వర్షాకాలంలో ప్రబలే సీజన్ వ్యాధులను నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శనివారం వైద్య ఆరోగ్యశాఖతో పాటు పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి వైద్యారోగ్య శాఖ కమిషనర్ కర్ణన్ సమీక్ష జరిపారు. జిల్లాలో మలేరియా, డెంగ్యూ, విషజ్వరాల పరిస్థితి గురించి ఆరా తీశారు. గడిచిన మూడేళ్ళుగా జిల్లాలో ఎలాంటి మలేరియా కేసులు నమోదు కాలేదని, అయితే పట్టణ ప్రాంతాలలో ఒకింత వేగంగా విస్తరిస్తున్న డెంగ్యూ వ్యాధిని నియంత్రించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృత చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్యారోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖలు కూడా పరస్పర సమన్వయంతో పని చేస్తూ, సీజనల్ వ్యాధుల నివారణకు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తూ, అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే ఆయిల్ బాల్స్ వేయాలని, గంబూషియా చేప పిల్లలను వదలాలని, పిచికారీ మందు వేయించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. డెంగ్యూ కేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, అన్ని ఇండ్లు, సంస్థలలో చేపట్టి, నిలువ నీటినంతటిని బయట పారబోసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి లోపల, పరిసరాలలో నిలువ నీరు, చెత్త చెదారం లేకుండా చూసుకో వాలని ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాల న్నారు. మున్సిపాలిటీలలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామాలలో పంచాయ

ధోనీ తరహాలోనే రోహిత్-కోహ్లిని

బీసీసీఐ గౌరవించాలి

టీ20 ఫార్మాట్‌లో రోహిత్ శర్మ-విరాట్ కోహ్లి శకం ముగిసింది. టీ20 వరల్డ్ కప్ అనంతరం ఈ స్టార్లు ఇద్దరూ పొట్టి ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై విజయం సాధించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. రోహిత్, కోహ్లి బాటలోనే స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా పయనించాడు. ఫైనల్ ముగిసిన ఒక రోజు తర్వాత టీ20లకు వీడ్కోలు పలికాడు.అంతర్జాతీయ టీ20ల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఆల్‌టైమ్ రికార్డులు సాధించారు. పొట్టి ఫార్మాట్‌లో అత్యధిక పరుగుల వీరుల జాబితాలో ఈ ఇద్దరూ తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. 151 ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ 32 సగటు, 140 స్ట్రైక్‌రేటుతో 4231 పరుగులు చేశాడు. అయిదు సెంచరీలు, 32 హాఫ్ సెంచరీలు బాదాడు. ఇక విరాట్ కోహ్లి 117 ఇన్నింగ్స్‌ల్లో 48 సగటు, 137 స్ట్రైక్‌రేటుతో 4188 పరుగులు చేశాడు. కోహ్లి ఓ శతకం, 38 అర్ధశతకాలు సాధించాడు. టీ20ల్లోనే కాకుండా మిగిలిన ఫార్మాట్లలోనూ వీరిద్దరు భారత్ విజయాల్లో కీలకపాత్ర పోషించారు. అయితే ఈ నేపథ్యంలో రోహిత్, కోహ్లిని దిగ్గజ క్రికెటర్లు సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోనీ తరహాలోనే బీసీసీఐ గౌరవించాలని సురేశ్ రైనా అన్నాడు. ధోనీ, సచిన్ జెర్సీ నంబర్లను బీసీసీఐ రిటైర్మెంట్ చేసిన విషయం తెలిసిందే. భవిష్యత్‌లో సచిన్ 10, ధోనీ 7 జెర్సీ నంబర్లను మరో క్రికెటర్ ఉపయోగించుకోకుండా చేసింది. అదే తరహాలో రోహిత్ శర్మ 45, విరాట్ కోహ్లి 18 జెర్సీ నంబర్లను రిటైర్మెంట్ చేయాలని బీసీసీఐని రైనా కోరాడు. టీ20 వరల్డ్ కప్ అందించిన రోహిత్, కోహ్లికి ప్రత్యేక గౌరవం దక్కాలని కోరుకుంటున్నాని తెలిపాడు. వారిద్దరి జెర్సీ నంబర్లను రిటైర్ చేసి బీసీసీఐ కార్యాలయంతో గౌరవం ఉంచాలని అన్నాడు. ధోనీ, సచిన్ తరహాలోనే వీరిద్దరి జెర్సీలను ప్రత్యేకంగా ఉంచాలని కోరాడు. ఇలా చేయడం వల్ల భారత జట్టులోకి వచ్చే యువ క్రికెటర్లు మరింత స్ఫూర్తి పొందుతారని సురేశ్ రైనా పేర్కొన్నాడు.

అందరూ స్వరపరచడం ఆనందంగా ఉంది

ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్

జూన్ 29వ తేదీన చరిత్ర పుటల్లో భారత్ చోటును సంపాదించుకుంది. టీమిండియా క్రికెట్ జట్టు 7 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి టి20 ప్రపంచ కప్ 2024 ట్రోఫీని గెలుచుకుంది. 17 ఏళ్ల తర్వాత మరోసారి టి20 ప్రపంచ కప్ ముద్దాడింది. ఇక కప్ గెలిచాక జూలై 4న ఢిల్లీ నుంచి ముంబయికి వచ్చిన టీమిండియా కు విశేష అభిమానుల సంద్రోహంతో ఘన స్వాగతం లభించింది. టీమ్ మొత్తం ఓపెన్ టాప్ బస్సు మీద ముంబై రోడ్ల వెంబడి వాంఖడే మైదానానికి చేరుకున్నారు. అక్కడ లక్షలాది మంది అభిమానులు వారి కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అక్కడ కూడా అభిమానులు కూడా టీమ్ మొత్తానికి ముక్తకంఠంతో స్వాగతం పలికి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భాన్ని పునస్కరించుకొని తాజాగా ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఓ ఎమోషనల్ పోస్ట్ చేశాడు. తాను భావోద్వేగానికి లోనైనట్లుగా తాను చేసిన పోస్టు ద్వారా వివరించాడు. ముంబైలోని వాంఖడే మైదానానికి టీం ఇండియా చేరినప్పుడు.. అక్కడ వందేమాతరం పాటను ప్లే చేయగా విరాట్ కోహ్లీ తోపాటు టీం సభ్యులు, అలాగే స్టేడియంలోని మొత్తం ప్రజలందరూ వందేమాతరం పాటను ఒక్కసారిగా పెద్దగా పాడడంతో విజయాన్ని సెలబ్రేట్ చేసుకున్నారని తెలిపారు. అయితే తాను పాడిన పాటను ఇలా అందరూ స్వరపరచడం తనకు ఎంతో భావోద్వేగాన్ని గురిచేసిందని తెలిపారు. తను ఈ పాటను 1997లో స్వరపరిచినట్లు తెలుపుతూ.. ఈ పాటను తాను ఎప్పుడూ విన్నా కానీ భావోద్వేగానికి గురవుతున్నానని చెప్పుకొచ్చాడు. ఈ పాట కంపోజ్ చేసి 27 సంవత్సరాలు గడుస్తున్నా కానీ జాతీయ గీతం సంబంధించిన పాట కాబట్టి.. ఇప్పటికీ ఈ పాట ట్రెండింగ్ లోనే ఉంటుంది. ప్రస్తుతం ఏఆర్ రెహమాన్ షేర్ చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

- హరారేలో నేడు తొలి టీ20 మ్యాచ్
- 116 పరుగుల లక్ష్యఛేదనలో చేతులెత్తేసిన టీమిండియా
- కలసికట్టుగా కదంతొక్కిన జింబాబ్వే బౌలర్లు
- చెరో మూడు వికెట్లు తీసిన తెందాయ్ చతారా, కెప్టెన్ సికిందర్ రజా

కురాళ్ళు మిగిల్చింది నిరాశే

టీమిండియా 102 ఆలౌట్

జింబాబ్వే సంచలన విజయం

జింబాబ్వే పర్యటనను భారత జట్టు ఓటమితో మొదలెట్టింది. హారారే స్పోర్ట్స్ క్లబ్‌లో జరిగిన తొలి టీ20లో టీమిండియా చెత్త ఆటతో చిత్తుగా ఓడింది. స్వల్ప స్కోర్లు నమోదైన మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు 13 పరుగుల తేడాతో గెలుపొందింది. సొంతగడ్డపై తెందాయ్ చతర(3/16), కెప్టెన్ సికిందర్ రజా(3/25), లు విజృంభించడంతో భారత టాపార్డర్, మిడిలార్డర్ చేతులెత్తేయగా.. చివర్లో వాషింగ్టన్ సుందర్(27) ఒంటరి పోరాటం చేశాడు. చివరి ఓవర్ వరకూ నిలబడిన సుందర్ ఓటమిని మాత్రం తప్పించలేకపోయాడు. ఈ విజయంతో ఆతిథ్య జట్టు ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

ఎన్నో అంచనాలు పెట్టుకున్న యువ ఆటగాళ్లు పెద్ద హ్యాండ్ ఇచ్చేశారు. జింబాబ్వేతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో వాళ్లు ఘోరంగా విఫలమయ్యారు. అవును.. మీరు చదువుతోంది అక్షరాల నిజం. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా.. జింబాబ్వేతో ఆడిన తొలి మ్యాచ్‌లో భారత్ ఘోర పరాజయం చవిచూసింది. ప్రత్యర్థి జట్టు నిర్దేశించిన 116 లక్ష్యాన్ని కూడా ఛేదించలేకపోయింది. 102 పరుగులకే జెండా ఎత్తేసింది. దీంతో.. 13 పరుగుల తేడాతో జింబాబ్వే గెలుపొందింది.

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన జింబాబ్వే జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 115 పరుగులు మాత్రమే చేసింది. భారత బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్ వేయడం వల్లే.. అంత తక్కువ స్కోరుకే ఆతిథ్య జట్టు దుకాణం ఎత్తేసింది. ముఖ్యంగా.. రవి బిష్ణోయ్ (4 వికెట్లు) అద్భుతంగా బౌలింగ్ వేసి, జింబాబ్వే బ్యాటింగ్ పతనాన్ని శాసించాడు. అనంతరం లక్ష్య ఛేధనలో భాగంగా.. భారత జట్టు పేకమేడలా కుప్పకూలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (31), వాషింగ్టన్ సుందర్ (27 నాటౌట్) మాత్రమే పోరాటపటిమ కనబరిచారు.

మిగతా ఆటగాళ్లందరూ విఫలమయ్యారు. విధ్వంస కర ఆటగాళు ్లగా పేరొందిన అభిషేక్ శర్మ, రింకూ సింగ్ డకౌట్లుగా వెనుదిరిగారు. ఇక రుతురాజ్ (7), రియాన్ పరాగ్ (2), ధృవ్ జురేల్ (6) లాంటి సమర్థవంతమైన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. చివర్లో పేసర్ అవేశ్ ఖాన్ కాస్త ఝులక్ ఇచ్చాడు. 12 బంతుల్లో మూడు ఫోర్ల సహకారంతో 16 పరుగులు చేసి.. జట్టుని ట్రాక్‌లోకి తీసుకురావాలని ప్రయత్నించాడు. అవేశ్, సుందర్ కలిసి.. జట్టుని విజయతీరాలకి చేర్చాలని తమవంతు కృషి చేశారు కానీ.. వారి ప్రయత్నం విఫలమైంది. ఐపీఎల్‌లో సత్తా చాటిన వాళ్లందరూ ఈ మ్యాచ్‌లో ఫెయిల్ అవ్వడంతో.. భారత్ 19.5 ఓవర్లలో భారత్ 102 పరుగులకు కుప్పకూలింది. దీంతో.. 13 పరుగులతో జింబాబ్వే విజయధంకా మోగించింది.

క్లైవ్ మడందే(29 నాటౌట్)

ఇక వాషింగ్టన్ సుందర్ సైతం ఓ చేయి వేయడంతో ప్రధాన ఆటగాళ్లంతా చేతులెత్తేశారు. ఒకదశలో 90 పరుగులకే ఆలౌట్ అంచున నిలిచిన జట్టును క్లైవ్ మడందే(29 నాటౌట్) ఆదుకు న్నాడు. ఆఖరి ఓవర్లలో మెరుపు బ్యాటింగ్‌తో జింబాబ్వేకు గౌరవప్రదమైన స్కోర్ అందించాడు.

కేకేఆర్‌కు గుడ్‌బై చెప్పనున్న గౌతమ్ గంభీర్!

టీమిండియా తదుపరి హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టేందుకు మాజీ ఓపెనర్, కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) మెంటార్ గౌతమ్ గంభీర్ సిద్ధమయ్యాడు. ఇప్పటికే గంభీర్ నియామకం పూర్తవ్వగా.. భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ నెల చివర్లో టీమిండియా మూడేసి వన్డేలు, టీ20ల కోసం శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఆ సమయంలోనే కొత్త కోచ్ పేరును ప్రకటిస్తామని బీసీసీఐ సెక్రటరీ జైషా తెలిపిన విషయం తెలిసిందే. రాహుల్ ద్రవిడ్ వారసుడిగా టీమిండియా హెడ్ కోచ్ బాధ్యతలను గౌతమ్ గంభీర్ శ్రీలంక పర్యటనతో స్వీకరించనున్నాడు. ఈ క్రమంలోనే కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) మెంటార్ బాధ్యతలకు గంభీర్ గుడ్‌బై చెప్పనున్నాడు. ఈ నేపథ్యంలోనే తమకు టైటిల్ అందించిన గంభీర్‌కు ఘనంగా వీడ్కోలు పలికేందుకు కేకేఆర్ మేనేజ్‌మెంట్ ఏర్పాట్లు చేసింది. ఐకానిక్ ఈడెన్ గార్డెన్స్ వేదికగా కేకేఆర్ ఫ్రాంచైజీ.. గంభీర్ వీడ్కోలుకు సంబంధించి భారీ ఏర్పాట్లు చేసింది. ప్రత్యేక వీడియో షూట్‌ను కూడా ప్లాన్ చేసింది. ఈ వీడ్కోలు వీడియో షూట్‌లో పాల్గొనేందుకు గౌతమ్ గంభీర్ శుక్రవారం కోల్‌కతాకు వచ్చినట్లు తెలుస్తోంది. ఐపీఎల్‌లో సుదీర్ఘ కాలం కేకేఆర్‌కు ఆడిన గంభీర్ కెప్టెన్‌గా 2012, 2014 సీజన్ల టైటిళ్లను అందించాడు. సుదీర్ఘ విరామం తర్వాత టీమ్ మెంటార్‌గా మళ్లీ కేకేఆర్ జట్టులోకి వచ్చిన గంభీర్..ఇటీవల ముగిసిన సీజన్‌లో జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టాడు. 10 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరదించాడు. టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం రావడంతో గంభీర్.. తప్పని పరిస్థితుల్లో కేకేఆర్‌కు వీడ్కోలు పలుకుతున్నాడు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం ఏక కాలంలో రెండు జట్లకు కోచ్‌గా వ్యవహరించే అవకాశం లేదు. దాంతోనే కేకేఆర్‌ను వీడాల్సిన పరిస్థితి గంభీర్‌కు వచ్చింది. గంభీర్ ఫేర్‌వెల్ వీడియో షూట్‌కు సంబంధించిన వివరాలను బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధికారులు మీడియాతో పంచుకున్నారు. 'శుక్రవారం కేకేఆర్ ఫ్రాంచైజీ తీసిన ఫేర్‌వెల్ వీడియో షూట్‌కు గంభీర్ హాజరయ్యాడు. కేకేఆర్ అభిమానులకు అతను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ ఫ్రాంచైజీకి గుడ్‌బై చెప్పాడు.'అని సదరు అధికారి తెలిపాడు. ఇక టీమిండియా హెడ్ కోచ్‌గా బీసీసీఐ ప్రకటించిన వెంటనే కేకేఆర్ గంభీర్‌కు సంబంధించిన ఫేర్‌వెల్ వీడియోను అభిమానులతో పంచుకోనుంది. అయితే కేకేఆర్ ఫ్రాంచైజీ అధికారులు మాత్రం గంభీర్ పర్సనల్ టీమ్ ఫేర్‌వెల్ వీడియో షూట్ చేసిందని, ఫ్రాంచైజీకి సంబంధం లేదని పేర్కొన్నారు.

భారత క్రికెట్ జట్టుకు రూ.11 కోట్ల రివార్డు

టీ20 ప్రపంచకప్ 2024 టైటిల్‌ను గెలుచుకున్న భారత జట్టు గురువారం స్వదేశానికి తిరిగి వచ్చింది. బార్బడోస్ నుంచి ఢిల్లీ చేరుకున్న భారత బృందం ప్రధాని నివాసంలో ప్రధాని నరేంద్ర మోడీని కలిసింది. అనంతరం విజేత జట్టు ముంబై లో జరిగిన విజయోత్సవ పరేడ్‌లో పాల్గొంది. మెరైన్ డ్రైవ్‌లో రోహిత్ శర్మ అండ్ కంపెనీకి లక్షలాది మంది అభిమానులు చారిత్రాత్మక స్వాగతం పలికారు. అనంతరం మహారాష్ట్ర విధాన్ భవన్‌లో కెప్టెన్ రోహిత్ శర్మను సన్మానించారు. రోహిత్‌తో పాటు సూర్య కుమార్ యాదవ్, శివమ్ దూబే, యశస్వి జైస్వాల్‌లను కూడా మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సన్మానించారు.

డా.బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనకు కృషి చేయాలి

- టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త

ఎల్బీనగర్, జులై 6(జనం సాక్షి) :

భారత దేశ మాజి ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సరూర్‌నగర్‌లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గంగం కిషోర్ కుమార్ అధ్వర్యంలో సరూర్‌నగర్ డివిజన్, అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన బాబు జగ్ జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమానికి హాజరై టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరే షన్ మాజీ చైర్మెన్ అంతర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పూల వేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు గా సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేషా సేవలందించిన మహాను భావుడు భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరిం చాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక

పాత్ర పోషించాడు.1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు.ఇలాంటి మహానుభావులను స్మరించుకుంటూ వారి ఆశయసాధన కోసం మనఅందరం పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిలివేరు వెంకట్ కుమార్, నర్సింగ్ రావు, మహిళ నాయకులు అరుణ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

- జిల్లా ఇంఛార్జి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ కాప్రా,జులై 06 (జనంసాక్షి)

గ్రేటర్ హైదరాబాద్ ఎమ్మెల్యేలతో కలిసి ఉప్పల్ నియోజవర్గ అభివృద్ధికి సహకరించి, నిధులను కేటాయించాలని జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబు ను శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం లో మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతపత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన మంత్రి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరిక మేరకు ఉప్పల్ నియోజకవర్గానికి నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, గోపీనాథ్, కృష్ణారావు, వివేకానంద గౌడ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, అరిక పూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ వ్యవస్థలకు మౌలిక

సదుపాయాలు కల్పిస్తాం

నల్సార్ కార్యక్రమానికి హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, జూలై 6: తెలంగాణ రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ మరియు దాని సంస్థలకు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.

శనివారం నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లాలో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ వార్షిక అవార్డులు, ఉప న్యాస కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా ఆర్.వెంకట రమణి, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే, నల్సార్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో నల్సార్ యూనివర్సిటీలో స్థానిక విద్యార్థులకు 20% రిజర్వేషన్‌ను ప్రవేశపెట్టిన విషయాన్ని ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. స్థానిక విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండేలా చూడాలని వైస్ ఛాన్సలర్‌ను కోరారు.

నల్సార్‌ను స్థాపించినప్పటి నుండి తన సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఉత్తమ్ కుమార్ రెడ్డి విశ్వవిద్యాలయం దేశంలోనే అగ్రశ్రేణి న్యాయ పాఠశాలగా ఎదుగుతోందని పేర్కొన్నారు. యూనివర్శిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

న్యాయ వ్యవస్థ పట్ల తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న అత్యున్నత గౌరవాన్ని తెలిపిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, న్యాయశాఖ సూచనలను ప్రభుత్వం సానుకూ లంగా పరిశీలిస్తుందని హామీ ఇచ్చారు. హైదరాబాద్ లోని రాజేంద్రనగర్‌లో 100 ఎకరాల స్థలంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన హైకోర్టు సముదాయం రాబోతోందని చెప్పారు. ఇప్పటికే శంకుస్థాపన చేయగా, కొత్త హైకోర్టు సముదాయానికి త్వరలో శ్రీకారం చుఫుతామన్నారు. అంతే కాకుండా, ప్రజాస్వామ్యంలో కీలకమైన న్యాయ వ్యవస్థకు మద్దతుగా తెలంగాణ అంతటా అన్ని స్థాయిలలో అద్భుతమైన కోర్టు సౌకర్యాలను నిర్మి స్తామని ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధేకు హామీ ఇచ్చారు. న్యాయ వ్యవస్థను అత్యంత గౌరవంగా చూడాలని, దాని సూచనలను, తీర్పులను స్వాగతిస్తున్నామని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటిం చారు. రాష్ట్రంలోని అన్ని ప్రజాస్వామిక సంస్థలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో ఉందని మరియు కార్యక్రమంలో వచ్చిన సూచనలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి తెలియజేస్తానని ఆయన అన్నారు. ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ కె. పురుషోత్తం క్యాపిటల్ ఫౌండేషన్‌ను ప్రవేశపెట్టగా, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎ.కె. పట్నాయక్ స్వాగతోపన్యాసం చేశారు. "టెక్నాలజీ, లా, అండ్ హ్యూమానిటీ" అనే అంశంపై వార్షిక ఉపన్యాసాన్ని అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఆర్. వెంకటరమణి అందించారు.

ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలుగులో "భారత రాజ్యాంగం"పై ప్రాథమిక కోర్సును కూడా ప్రారంభించారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు నల్సార్ యూనివర్శిటీ ఆఫ్ లా ఛాన్సలర్ జస్టిస్ అలోక్ ఆరాధే జస్టిస్ లీలా సేథ్ రచించిన "వి, ది చిల్డ్రన్ ఆఫ్ ఇండియా, ది ప్రియాంబుల్ ఆఫ్ అవర్ కాంస్టిట్యూషన్" పుస్తకాన్ని తెలుగులో విడుదల చేశారు, దీనిని శ్రీమతి అనువాదం చేశారు. శ్రీదేవి మురళీధర్, హైదరాబాద్ ద్వారా ప్రచురించబడింది.

బిజెఎంసి లో రూ.2.33 కోట్లతో అభివృద్ధి పనులు

ప్రారంభించిన ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ జూలై 6 (జనం సాక్షి) :

బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ వార్డు నెంబర్ 1, 5,13 లో 21 లలో రూ.2.33 కోట్లతో నిర్మించిన నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్డు పనులను బిజెఎంసి మేయర్ లతా ప్రేమ్ గౌడ్ లతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఈ కార్యక్రమంలో కమీషనర్ బి.శరత్ చంద్ర, డిఇఇ యాదయ్య, డిప్యూటి మేయర్ పి.రాజేందర్ రెడ్డి, మాజీ మేయర్ పి. మహేందర్ గౌడ్, కార్పొరేటర్లు తలారి చంద్రశేఖర్, అస్లాంబిన్ అబ్దుల్లా, సాగర్ గౌడ్, రవీందర్ రెడ్డి, పిఎసిసి చైర్మన్ బి. రాందాస్, నాయకులు పాపయ్య యాదవ్, సయ్యద్ కాజా, తలారి ప్రేమ్ కుమార్, శ్రీనివాస్ గణేష్, ధనుంజయ, కృష్ణ గజానంద్ నాగిరెడ్డి, లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

గోరింటాకులో రోగ నిరోధకశక్తి పుష్కలం

దిశ స్కూల్ కరస్పాండెంట్ రంజిత్ కుమార్

కీసర, జులై 06 (జనంసాక్షి) : గోరింటాకులో రోగనిరోధకశక్తి పుష్కలంగా ఉంటుందని, ఆషాడమాసంలో ప్రతి ఒక్కరూ గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితిగా మారిందని దిశ స్కూల్ కరస్పాండెంట్ రంజిత్ కుమార్ అన్నారు. శనివారం నాగారం మున్సిపాలిటీలోని దిశ స్కూల్ కరస్పాండెంట్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గోరింటాకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రంజితకుమార్ మాట్లాడు తూ.. మన వాతావరణం ప్రకారం ఆషాడంలో వర్షాలు పడుతుంటాయి. దీంతో వతావరణం అంతా చల్లగా మారుతుంది. సూక్ష్మక్రిములు పెరిగి అంటురోగా లు వ్యాపిస్తావి, అయితే వర్షాలు ఎక్కువగా పడడం వల్ల వాతావరణం చల్లబడుతుంది కానీ, ఒంట్లో వేడి అలానే ఉంటుంది. బయట వాతావరణానికి సమానంగా మన శరీరం మారదు. దీంతో సమస్యలు వచ్చే అవకాశం వస్తుంది. గోరింటాకులో వేడిని తగ్గించే గుణం ఉంటుంది. అంతేకాకుండా రోగ నిరోధక శక్తిని పెంచి, రక్త ప్రసరణ సక్రమంగా జరిగేలా చేస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవాలని చెబుతారు. అందుకే అంటారు ప్రతి ఒక్క ఆచారం వెనుక, ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతారు. అందుకే అమ్మాయిలంతా ఈ సమయంలో గోరింటాకు పెట్టుకుంటారు. ఇప్పుడంటే గోరింటాకు పెట్టుకోవడం ఆడవారు మాత్రమే చేస్తారని చెబుతున్నారు కానీ, ఇదివరకైతే మగవారు కూడా పెట్టుకునేవారట అని ఆయన అన్నారు.గోరింటాకు ఒంట్లో ఉండే వేడిని తక్కువ చేస్తుందని, అంటు రోగాలు ధరిచేరకుండా చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యామిని, కవిత, రజిని, కల్పన, సీమా, అమ్రీనా, శ్రావ్య, స్వాతి, రాధికా, అక్షయ, విజయ, వల్లి, విద్యార్థులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
07 జూలై 2024

నేడు గోల్కొండ బోనాలు

హైదరాబాద్, జూలై 6 (జనంసాక్షి) : తెలంగాణలో ఆషాఢ బోనాల పండుగను ఎంతో భక్తితో చేసుకుంటారు. ఆదివారం గోల్కొండ బోనాలతో పండగలు ప్రారంభం అవుతాయి. తరవాత సికిందరాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనమెత్తుతారు. తరవాత పాతబస్తీ లాల్‌దర్వాజ అమ్మవారి బోనాలు వరుస ఆదివారాల్లో జరుగుతాయి. గోల్కొండ బోనాల జాతర ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. కోటలోని అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో ప్రారంభమయ్యే ఈ వేడుక సిటీలో దాదాపు నెల రోజుల పాటు జరగనుంది. కోటలోని అమ్మవారికి తొట్టెల, ఫలహార బండ్ల ఊరేగింపులు, రంగం, బలిగంప ఊరేగింపు వంటి వాటితో నగర వీధులు కోలాహలంగా మారనున్నాయి.

బోనాల నేపథ్యం..

ఆషాడమాసంలో గ్రామదేవతలను పూజించే సంప్రదాయం విస్తృతంగా కనపిస్తుంది. ముఖ్యంగా గ్రామాల్లో ఈ సంప్రదాయాలు ఎక్కువగా కనిపిస్తాయి. బోనాల విషయానికొస్తే సికింద్రాబాద్, హైదరాబాద్ తో పాటూ తెలంగాణ వ్యాప్తంగా,రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో ఉండే హిందువులు జరుపుకుంటారు. భాగ్యనగరంలో బోనాలంటే ఆ కళే వేరు. దీన్నే ఆషాడం జాతర అనికూడా పిలుస్తారు. 1869లో జంట నగరాలలో ప్లేగువ్యాధి వ్యాపించినప్పుడు అమ్మవారి ఆగ్రహానికి గురయ్యామని భావించిన ప్రజలంతా అమ్మను శాంతింపజేసేందుకు ఈ పండుగ చేయడం ప్రారంభించారు. ఈ ఉత్సవం ముందుగా గోల్కొండలో కొలువై ఉన్న మహంకాళీ ఆలయం నుంచి ప్రారంభమై సికింద్రాబాద్, పాతబస్తీ ఆలయాల్లో వరుసగా జరుగుతుంది. ఈఉత్సవాల వేడుకల్లో ప్రధానమైనవి 8 అంగాలు.. ఘటోత్సవం, బోనాలు సమర్పించడం మొదలు.. రంగం, నిమజ్జనం వరకు ఉంటాయి. ప్రత్యేకమైన ఘటంలో అమ్మవారిని ఆవాహనచేసి ఊరేగింపుగా తీసుకెళతారు.

భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం

- భారీగా పోలీసు బందోబస్తు
- బోనాల ఏర్పాట్లకు మంత్రుల నిధులు విడుదల
- ఆలయాలకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రులు

ఈ నెల 14న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి, 21న లాల్ దర్వాజ శ్రీ సింహవాహిని అమ్మవారికి యాత్రికులు బోనాలు సమర్పిస్తారు. తిరిగి గోల్కొండ కోటలో బోనాల సమర్పణతో వేడుక ముగియనుంది. జాతర ప్రారంభ సూచికగా జగదాంబిక అమ్మవారి ఆలయ మార్గంలోని మెట్లకు స్థానికులు శుక్రవారం పూజలు చేశారు. సిటీలో అత్యంత వేడుకగా జరిగే బోనాల జాతర కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు చెప్పారు. సిటీలోని అమ్మవారి ఆలయాలను అందంగా ముస్తాబు చేసినట్లు వెల్లడించారు. సంబరాలు ప్రశాంతంగా జరిగేలా పలు సెన్సిటివ్ ఏరియాలలో బలగాలను మోహరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆషాడ మాసంలో బోనాల శోభతో రాష్ట్రమంతట కూడా అమ్మవారి ఆలయాల్లో ఆదివారం, గురువారం బోనాలను సమర్పిస్తారు. ఈ నేపథ్యంలో ఈసారి కూడా బోనాల పండుగ ఆదివారం జులై 7 నుంచి ప్రారంభంకానుంది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను రాష్ట్ర, దేశ వ్యాప్తంగా నిలిచేలా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం బేగంపేట హోటల్ హరితా టూరిజం ప్లాజాలో ఆషాఢ మాసం బోనాల దశాబ్ద ఉత్సవాలు 2024కి సంబంధించిన దేవాలయాల కమిటీలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. దశాబ్ది ఉత్సవాల వేళ బోనాలను పటిష్టంగా నిర్వహిస్తామని మంత్రి సురేఖ తెలిపారు. తమకు ఇప్పుడు కలిసి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అందరికీ ఆషాఢ మాస బోనాల ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రమంతా సమృద్ధిగా వర్షాలు పడి, మంచి పంటలు పండాలని ప్రజలంతా సంతోషాలతో ఉండలని అమ్మవారిని కోరుకుంటున్నామన్నారు. జూలై 7వ తేదీ నుండి గోల్కొండ బోనాలతో ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. తెలంగాణ ఆషాఢ మాస దశాబ్ది బోనాల ఉత్సవాలను ఘనంగా జరపడానికి ప్రభుత్వం తరుపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అధికారులను, స్థానిక దేవాలయాల కమిటీలను సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలు విజయవంతం అయ్యేలా చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు చేసినా ఉత్సవాల విజయవంతానికి హైదరాబాద్ ప్రజల సహకారం కావాలని అన్నారు. ఏ విధమైన సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తరుపున అధికారులను ఆదేశించామన్నారు. శాంతి భద్రతలను కాపాడుతూ ఉత్సవాలను విజయవంతం చేయడానికి అందరూ భాగస్వామ్యం కావాలని చెప్పారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి అదనపు నిధులు తీసుకొచ్చారన్నారు. నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు.

బోనాలు ప్రారంభమైన మొదటి రోజు(జులై 7నుంచి) నుంచి పద్నాలుగో రోజు వరకూ ప్రతి రోజూ రెండు పూటలా అమ్మవారు కలశం రూపంలో నగరాల్లో, ఊర్లలో తిరుగుతూ భక్తుల నుంచి పూజలందుకుంటుంది. ఘటం అంటే కళశం నగరవీధులగుండా ఉరేగింపుగా తీసుకెళతారు. ఈ ఘటంపై అమ్మవారి రూపాన్ని చిత్రీకరిస్తారు. బోనాలు పండుగలో పోతురాజులే ప్రత్యేక ఆకర్షణ. ప్రతి బస్తీనుంచి పోతురాజు అమ్మవారి ఆలయం వరకూ విన్యాసాలు చేసుకుంటూ వెళతారు.

ఆర్టీసీ బస్సులు ఆపడం లేదు!

- మోరంచపల్లిలో మహిళల ధర్నా, రాస్తారోకో..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): తమ గ్రామంలో ఆర్టీసీ బస్సులు ఎందుకు ఆపడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ మోరంచపల్లిలో శనివారం మహిళలు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. భూపాలపల్లి మండలం మోరంచపల్లి క్రాస్ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపడం లేదు. సుమారు పది గ్రామాల ప్రయాణీకులు నిత్యం క్రాస్ వద్దకు వచ్చి వేచి చూస్తుంటారు. అయితే బస్సుల కోసం గంటల తరబడి వేచి చూసి, చివరికి ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి అనేక ఇబ్బందుల మధ్య ప్రయాణీకులు గమ్యస్థానాలకు వెళ్తున్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించినప్పటి నుండి ప్రయాణీకుల సంఖ్య పెరిగింది. ఏ బస్సులో చూసినా మహిళల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ప్రయాణీకుల సంఖ్య ఎక్కువగా ఉన్నపుడు ఆర్టీసీ బస్సులు కొన్ని స్టేజీల వద్ద ఆపడం లేదు. దీంతో ప్రయాణీకులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మోరంచపల్లి క్రాస్ వద్ద బస్సులు ఆపకపోవడంతో ఆగ్రహించిన మహిళలు రోడ్డెక్కారు. పరకాల-భూపాలపల్లి ప్రధాన రహదారి పై ధర్నా, రాస్తారోకో చేశారు. మోరంచపల్లి క్రాస్ వద్ద బస్సులు ఆపాలని, మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

కొనుగోళ్లు జరక్క కంది రైతుల అవస్థలు

రంగారెడ్డి, ఫిబ్రవరి6 (జనంసాక్షి) : అష్టకష్టాలు పడి పండించిన పంటను సైతం రైతన్న అమ్ముకోలేక దిగాలు పడుతున్నాడు. రేయింబవళ్లు కష్టపడి, ఎకరాకు 10వేల నుంచి రూ.20వేలు పెట్టుబడి పెట్టి పండించిన పంటకు ధర అందక రైతన్న కుదేలవుతున్నాడు. మద్దతు ధరకైనా అమ్ముకుందామంటే కొనేవారు లేక దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోతున్నారు. నిన్నటి దాక పత్తి అమ్ముకోవడానికి అష్టకష్టాలు పడిన రైతులు నేడు కందులు విక్రయించడానికి అవస్థలు పడుతున్నారు. మార్కెట్లలో రాశులు పోసి కొనేవారికోసం ఎదురు చూస్తున్నారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం, ప్రారంభించిన చోట కొనుగోలు లేక రైతులు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు.

భానుప్రసాద్ రావు దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ గెలవాలి

- మాజీ సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్

కరీంనగర్ బ్యూరో, జులై 06 (జనం సాక్షి) : భాను ప్రసాద్ రావు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ , స్థానిక సంస్థల అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీ ఆయనను రెండు సార్లు ఎమ్మెల్సీ చేసిందని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఓ ప్రయివేట్ హోటల్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ జిల్లాలో భాను ప్రసాద్ రావు కు ఓటు హక్కు కూడ లేదు అయినా మళ్ళీ కేసిఆర్ మరొక సారి అవకాశం ఇచ్చారు. స్థానిక సంస్థల నాయకుల పదవి కాలం అయిన తరువాత కాంగ్రెస్ లోకి వెళ్లడం దారుణమన్నారు. నువ్వు దమ్ముంటే రాజీనామా చేసి గెలువుమని పోయిన వాళ్ళు అందరు రాజీనామా చేయాలని నిన్ను పార్టీ విప్ చేసింది బిఆర్ఎస్ పార్టీ కాని నువ్వు నీ జాతికే అన్యాయం చేసినావు ఎవ్వరికీ చెప్పకుండా పార్టీ మారడం, దారుణం స్థానిక సంస్థల నాయకులను ఒక్కరిని కూడ నీ పదవి కాలంలో సన్మానం చేసినవా? నువ్వు కాంగ్రెస్ లోకి ఎందుకు పోయినవో సమాధానం చెప్పాలన్నారు. పదవికాలం అయిన స్థానిక సంస్థల నాయకులు అందరు మళ్ళీ గెలువాలని ఈ లాంటి మూర్కునుకి ఓటు వేయవద్దన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎవ్వరిని పార్టీ లో చేర్చుకోమని అన్నా రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకొని తిరుగుతున్నా వారికీ ఇది కనబడటం లేదా మీ పార్టీ మ్యాని ఫేస్టో లో ఉన్న ప్రకారం నడుచుకోండి అని హితాబోధ చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో గుంజపడుగు హరిప్రసాద్, కేంసారపు తిరుపతి, తుల భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులపై నల్ల చట్టాల ప్రయోగం తగదు!

- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నేత మిట్టపల్లి కుమారస్వామి

(మంచిర్యాల / జనం సాక్షి)

సింగరేణి లో నల్ల చట్టాల అమలు తగదని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి పేర్కొన్నారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘంగా గెలిచిన ఏఐటీయూసీ కార్మికులపై కార్మిక హక్కుల పై అనేక రకాలుగా మైండ్ గేమ్ దాడులు చేస్తూ ఉన్న గుర్తింపు కార్మిక సంఘం కార్మికుల పక్షాన నిలబడుతం అంటూనే కార్మికులపై కక్ష సాధింపు చర్యలు ఒకవైపున జరుగుతా ఉంటే మరొకవైపున సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణ లో భాగంగా ఓపెన్ టెండర్లను కేంద్ర ప్రభుత్వం ఆహ్వానిస్తా ఉంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారని, గుర్తింపు కార్మిక సంఘం మాదే అంటూ ఏ పిలుపునిచ్చిన కార్మికు లు తమ వెంటే ఉన్నారని ఆలోచనతో పోరాటాల పిలుపు చెపుతూ ఈరోజు రాష్ట్ర బంద్ పిలుపునిచ్చారని రాష్ట్ర బందును ఏ రూపకంగా కూడా సక్సెస్ చేసే విధానం జరగలేదని, సింగరేణి యాజమాన్యం సింగరేణి సెక్టర్‌ను బంద్ చేయాల్సిన ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు హైదరాబాదులో ఉండి ప్రకటించిన సింగరేణిలో బందు ప్రభావం కనబడలేదన్నారు. ఐక్య ఉద్యమాలను చేయాల్సిన గుర్తింపు సంఘం ఏఐటియుసి ఎర్రజెండా అని చెప్పుకుంటున్న నాయకత్వం ఐక్య ఉద్యమాలకు తిలోదాకాలిచ్చిందని కార్మిక వర్గం గ్రహించాలని కోరారు. సింగరేణి పరిరక్షణ కార్మిక హక్కులు దక్కాలంటే కేంద్రంలో రాష్ట్రంలో ఐక్య పోరాటాలలో కార్మిక వర్గంతో కార్మిక సంఘాలు కదంతో కలిసిన అవసరం ఎంతైనా ఉందని దానికి ఐక్య పోరాటాలు ఒకటే పరిష్కారమని, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం భావిస్తూ ఉంది గెలిచిన ఏఐటిసి కార్మిక సంఘం ఒంటెద్దు పోకట పోయినా సింగరేణిలో ఐఎన్టీయూసీ సిఐటియు టీబీజీకేఎస్ కార్మిక సంఘాలు ఐక్య పోరాటంలో భిన్నాభిప్రాయాలు లేకుండా కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. విడిపోతే ఓడిపోతామని, ఐక్యతతో గెలుస్తామనే ఒక నినాదంతో కార్మిక సమస్యలు పరిష్కరించేందుకు సింగరేణి పరిరక్షిం చేందుకు ఐక్య ఉద్యమాలలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ ప్రైవేట్ టెండర్లతో కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుబేరులైన కార్పొరేట్ శక్తులు ఆదానీ, అంబానీ జిందాల్ కంపెనీలకు ప్రభుత్వ సెక్టార్‌ను ధారాదత్తం చేసేం దుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాన్ని తిప్పి కొట్టేందుకు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ప్రజలు బుద్ధి జీవులు ప్రవేట్ ఓపెన్ టెండర్లను రద్దు చేసే అంతవరకు కార్మిక సంఘాలతో కార్మికులతో ఉత్తర తెలంగాణ ప్రజలు రాజకీయ నాయకులు విన్ను దన్నుగా ఉండి సింగరేణి సంస్థను కార్పొరేట్ శక్తుల నుంచి కాపాడేందుకు అందరు కంకణబద్ధలు కావలసిన అవసరం ఉందన్నారు. దానికోసం అందరూ ఒకటే గొంతుకై కాపాడుకో వాలని కోరారు. సింగరేణిలో పచ్చ కార్డు, ఎర్రకార్డు సర్కులర్‌ను వెంటనే వెనక్కి తీసుకునేందుకు సింగరేణి యాజమాన్యం తీసుకోవాలని కార్మికుల పక్షాన సింగరేణి యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం బొగ్గు గనులలో ప్రమాదాలు జరుగుతున్నవి అంటే అవి అడ్మినిస్ట్రేషన్ లోపంగా ఎందుకు యాజమాన్యం గ్రహిస్తే లేదో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుని కష్టకాలంలో కార్మికునికి నష్టం జరిగిన సందర్భంలో కార్మికులు ఆవేశంలో మాట్లాడిన కార్మికులను కోడ్ ఆఫ్ డిస్‌ప్లే పేర్లతో కార్మికులపై కక్ష సాధింపు చర్యలు యాజమాన్యం చేస్తోం దని, దాన్ని వ్యతిరేకించాల్సిన గుర్తింపు కార్మిక సంఘం ఏమి పట్టనట్లు వ్యవహ రించడం మానుకోవాలని సూచించారు.

కిటకిటలాడిన రామప్ప

వెంకటాపూర్(రామప్ప)జులై06(జనంసాక్షి): రామప్ప దేవాలయం ను భక్తులు అధిక సంఖ్యలో రామప్ప రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు వారికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ శిల్పకళా ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు.అనంతరం రామప్ప చెరువు సందర్శించారు.

ఉనికి కోసమే కాంగ్రెస్, బిజెపిల విమర్శలు : వంటేరు

సిద్దిపేట, జూలై6 (జనంసాక్షి) : ఉమ్మడి ఎపిలో తెలంగాణలో అన్నివర్గాలకు అన్యాయమే జరిగిందని, ఎరువులు, విత్తనాలు, కరెంటు కోసం రోడ్లెక్కిన విషయం తెలిసిందేనని అటవీ అభివృద్ధిశాఖ మాజీ చైర్మన్ గజ్వెల్ బిఆర్ఎస్ నేత వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి ఎన్నో కొత్త పథకాలను తెచ్చిన కేసీఆర్ ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉన్నారన్నారు. ఉద్యమ సమయంలో ఆంధ్ర ప్రాంత నాయకులకు వంత పాడుతూ తెలంగాణకు ద్రోహం చేసిన విషయం ప్రజలు ఇంకా మరచిపోలేదని తెలిపారు. రాష్ట్రంలో కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేని వారు విమర్శలు చేస్తున్నాయని వంటేరు విమర్శించారు.

నిధులు పక్కదారి పట్టాయి

హైదరాబాద్, జూలై 6 (జనంసాక్షి) : రెండున్నర దశాబ్దాల కాలంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు సుమారు రూ.70 వేల కోట్లు పక్క దారి పట్టాయని ఎమ్మార్పీఎస్ నేతలు అన్నారు. దళిత, గిరిజనుల సంక్షేమంపై గత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పోయిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చాలాకాలం తరవాత దళితుల సంక్షేమం గుర్తుకు వచ్చిందా? అని ప్రశ్నించారు. ఇదిలావుంటే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్ష కమిటీని దిల్లీకి తీసుకెళ్లాలని ఎమ్మార్పీఎస్ నేతలు డిమాండ్ చేశారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా రాజకీయ విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు.

రాజేందర్‌రావుకు రాజకీయ పరిపక్వత లేదు

- కరీంనగర్ పేరును మార్చాలనడం మూర్ఖత్వానికి నిదర్శనం
- ముస్లింలంతా ఒక్కటై కాంగ్రెస్ కు ఓట్లేసినందుకు పేరు మార్చమంటావా...?
- చారిత్రక నగరాల పేర్లను మార్చే బిజెపి, సంఘ్ పరివార్ ల సిద్ధాంతాన్ని అనుకరిస్తున్నావా..?
- వెలిచాలా.. నీవ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలి
- ఎంఐఎం పార్టీ నగర కార్యదర్శి సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్

కరీంనగర్, జూలై 6 (జనంసాక్షి) : పారాచూట్ లీడర్ గా వచ్చి కాంగ్రెస్ పార్టీ తరఫున కరీంనగర్ ఎంపీ టికెట్ పొందిన వెలిచాలా రాజేందర్ రావుకు రాజకీయ పరిపక్వత లేదని అందుకే ఏ వేదికపై ఏ విధంగా మాట్లాడాలో తెలియకుండా ఓడిపోయిన బాధను జీర్ణించుకోలేని వెలిచాలా రాజేందర్ రావు కరీంనగర్ పేరును మార్చాలని ఒక ప్రెస్ మీట్ లో చెప్పడం ఆయన మూర?త్వానికి నిదర్శనమని ఎంఐఎం పార్టీ నగర కార్యదర్శి హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ముస్లింలంతా ఒక్క తాటిపై నిలబడి మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అండగా నిలబడితే రాజేందర్ రావు ఓటమి అసహనంతో ఏది పడితే అది మాట్లాడుతున్నారని అందులో భాగంగా కరీంనగర్ పేరును మార్చాలని అనడం సిగ్గుచేటు అన్నారు. దేశంలోని దశాబ్దాల చరిత్ర కలిగిన చారిత్రక నగరాల జాబితాలో కరీంనగర్ ఒకటని అలాంటి చారిత్రక నేపథ్యం ఉన్న కరీంనగర్ పేరును మార్చాలని ఆయన తన నోటితో ఏ విధంగా అన్నారు అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. నగరాల పేర్లను మార్చడం బిజెపి సంఘ్ పరివార్ ల సిద్ధాంతమని, అలాంటి సిద్ధాంతాన్ని రాజేందర్ రావు అనుకరిస్తున్నారా లేదా ఒంట పట్టుకున్నారా అని ప్రశ్నించారు. సెక్యులర్ పార్టీ అని చెప్పుకొనే కాంగ్రెస్ లో ఉంటూ రాజేందర్ రావు ఎలాంటి వ్యాఖ్యలను చేయడం ఎంతవరకు సమంజసంమన్నారు. కరీంనగర్ నియోజకవర్గం నుండి మీ తండ్రి దివంగత మాజీ ఎమ్మెల్యే జగపతిరావు ఎన్నోసార్లు విజయం సాధించారని ఇది మరచిపోయిన రాజేంద్ర రావు, నోయి తప్పి మాట్లాడితే, మీతండ్రి ఆత్మ ఘోషిస్తుందన్నారు. తక్షణమే రాజేందర్రావు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాము ప్రతిస్పందించాల్సి వస్తుందని హెచ్చరించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370